


# నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...




APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం

'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

visit us @ http://epaper.suryaa.com

సంపుటి 18 | సంచిక 299

మంగళవారం | 19 ఆగస్టు 2025 | హైదరాబాద్

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం : దక్షిణాయణం - వర్ష ఋతువు, శుక్ల పక్షం శ్రావణ మాసం ఏకాదశి సా.4.10 వరకు, ఆరుద్ర రా.2.40 వరకు వర్జ్యం ఉ.11.49 నుంచి 1.20 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు దుర్ముహూర్తం ఉ.8.16 నుంచి 9.07 వరకు తిరిగి రా.10.58 నుంచి 11.43 వరకు

## తెలంగాణ సమాజానికి
# సర్వాయి పాపన్న ఆదర్శం

● మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు ● రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడమే మా లక్ష్యం ● బీసీ రిజర్వేషన్లు.. గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి ● సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంతడ్డి అన్నారు. రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు.




2 లో

## లాభాలతో స్టాక్
# మార్కెట్‌లు




5 లో

● జీఎస్టీ సంస్కరణల వార్తలతో సానుకూల సెంటిమెంట్ ● 676 పాయింట్ల లాభంతో సెన్సెక్స్ ● 245 పాయింట్లు పెరిగిన నిఫ్టీ ● ఆటో, బ్యాంకింగ్ రంగ షేర్లలో భారీ కొనుగోళ్లు

## ప్రధాని మోడీకి
# పుతిన్ ఫోన్



6 లో

● ట్రంప్‌తో సమావేశం సహా పలు విషయాలపై మాటా మంతీ ● ఉక్రెయిన్ వివాదం నేపథ్యంలో ఫోన్ సంభాషణపై సర్వత్రా ఆసక్తి ● శాంతియుతం కోసం భారత్ మద్దతు ఉంటుందని మోడీ పునరుద్ఘాటన

# ఏకగ్రీవం చేద్దాం

● సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వండి ● ఖర్గేకు రాజ్‌నాథ్ ఫోన్ ● ఇండియా కూటమి అభ్యర్థిని నిలిపే అవకాశం ● ఇప్పటికే ఇండియా నేతలు వరుస భేటీలు

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈ సంభాషణలో, శుక్రవారం అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌తో జరిగిన సమావేశంలో చర్చించిన విషయాలను పుతిన్ నరేంద్ర మోడీకి తెలియజేశారు. ఈ రాత్ర యూరోపియన్ నాయకులు జెలెన్స్కీతో కలిసి వాషింగ్టన్‌లో ట్రంప్‌ను కలవబోతున్న నేపథ్యంలో పుతిన్ ఇప్పుడు మోడీకి చేసిన ఫోన్ కాల్ చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.



6 లో

## టోల్ ఎందుకు కట్టాలి?

● గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో వాహనాలు ● ఇరుక్కుపోతున్నవారి నుంచి టోల్ రూ.150 వసూళ్లా ● ఎన్‌హెచ్ ఏఐని ప్రశ్నించిన సుప్రీం కోర్టు



6 లో

## మరో మూడు రోజులు
# అత్యంత భారీ వర్షాలు

● భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ● హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



3 లో

## యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

● రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం ● రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి ● వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

## సామాజిక విప్లవానికి
# తెలంగాణ ఆదర్శం

● సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది ● సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2 లో

సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు. దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్‌కు పంపామని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది.

## చేనేత రంగాన్ని
# ఆదుకోండి



● చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి ● ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ

చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోడీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్‌కు కూడా లేఖ పంపారు.

## దేశానికి ఆదర్శంగా
# తెలంగాణ అంగన్వాడీలు

● అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ● జీరో ఎన్‌రోల్‌మెంట్ పాఠశాలలను వినియోగించుకోవాలి ● అంగన్వాడీల కోసం పైలట్‌గా 34 పాఠశాలలు గుర్తింపు ● ప్రాథమిక విద్యకు బలమైన పునాది వేస్తున్నాం ● మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ప్రస్తుతం అనేక అంగన్వాడీ కేంద్రాలు ఒకే గదిలో నడుస్తున్నందున ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా, జీరో ఎన్‌రోల్‌మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.



2 లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




నల్ల ధనం ఎప్పుడు పంచుతారోనని ఎదురుచూస్తున్నారు సార్ !

## కోటి మందికి ఏఐ ఆధారిత
# పౌర సేవలు

● 2027 నాటికి అందించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం ● 20 శాఖలకు చెందిన 250 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ ● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




2 లో

2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు.

## ఇంకెంత కాలం
# ఈ అన్యాయం

● బీసీల హక్కులు కాపాడాలి ● రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి ● పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి ● 70 కోట్ల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలి ● మోడీ నాయకత్వంతోనే చట్ట సభలలో రిజర్వేషన్లు సాధిస్తాం ● మద్దతు తెలిపిన వివిధ పార్టీల పార్లమెంట్ సభ్యులు ● వందలాది మందితో దద్దరిల్లిన జంతర్ మంతర్ ● బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ ప్రదర్శనలో బీసీ నేత, ఎంపీ ఆర్. కృష్ణయ్య

పార్లమెంట్‌లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో డిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు.



3 లో

## సర్దార్ పాపన్న 375వ
# జయంతి ఉత్సవాలు

● విగ్రహానికి పూలమాల వేసిన వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా



3 లో

వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన .సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహా ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.



ప్రపంచాన్ని మార్చడం ముఖ్యం కాదు. ముందు నువ్వు మారడం ముఖ్యం.
- రామకృష్ణ పరమహంస



ఒక మనిషి గొప్పతనం అతని మెదడులో కాదు. హృదయంలో ఉంటుంది.
- స్వామి వివేకానంద



నిన్న నుంచి నేర్చుకో, నేటి కోసం జీవించు, రేపటి గురించి ఆశించు.
- గురజాడ అప్పారావు

# తెలంగాణ సమాజానికి సర్వాయి పాపన్న ఆదర్శం

● మత ప్రాతిపదికన ఏ రిజర్వేషన్లు ఉండవు ● రాహుల్ గాంధీ సూచనలను అమలు చేయడమే మా లక్ష్యం ● బీసీ రిజర్వేషన్లు.. గత ప్రభుత్వం చేసిన చట్టమే మనకు అడ్డంకి ● సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





తెలంగాణ బ్యూరోప్రతినిధిః సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ విగ్రహం తెలంగాణ సమాజానికి ఆదర్శంగా నిలబడాలని సీఎం రేవంతడ్డి అన్నారు. రవీంద్రభారతిలో సర్దార్ సర్వాయి పాపన్న జయంతి ఉత్సవాలు జరిగాయి. ఈ కార్యక్రమానికి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ చైర్మన్లు హాజరయ్యారు. అంతకు ముందు సీఎం రేవంత్ రెడ్డి ట్యాంక్‌బండ్ సమీపంలో పాపన్నగౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేశారు. అనంతరం రవీంద్రభారతిలో జరిగిన జయంతి వేడుకలో సీఎం మాట్లాడారు. బహుజనుల సామ్రాజ్యాన్ని అందరికీ ఎలా అందించవచ్చో పాపన్నగౌడ్ నిరూపించారన్నారు. పాపన్నగౌడ్ కోటను గత ప్రభుత్వాలు మైనింగ్ లీజుకు ఇచ్చాయని విమర్శించారు. గతంలో ఖిలాషాపూర్ కోటను కాలగర్భంలో కలపాలని చూశారని దుయ్యబట్టారు. చరిత్ర స్ఫూర్తి కోటను చారిత్రక కట్టడాలుగా తీర్చిదిద్దాలని నిర్ణయించామన్నారు. భవిష్యత్తు తరాలు స్ఫూర్తి పొందేలా ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయాలని నిర్ణయించామన్నారు. గాంధీ కుటుంబం దేశానికి గొప్ప వరం. శాంతితో యుద్ధాన్ని గెలవవచ్చు అని గాంధీ నిరూపించారు. దేశం కోసం ఇందిరా గాంధీ, రాజీవ్గాంధీ ప్రాణాలర్పించారు. దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించాలని సోనియాగాంధీ పదవులు త్యాగం చేశారు. మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించేందుకు ఆ కుటుంబం గొప్ప నాయకత్వాన్ని అందించింది. ప్రపంచ వ్యాప్తంగా భారత్ను గుర్తించినట్లే.. గాంధీ కుటుంబాన్ని గుర్తిస్తున్నారు. ఆ వారసత్వాన్ని పుణికిపుచ్చుకున్న మన ప్రభుత్వం ప్రపంచానికి ఆదర్శం. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని గతంలో రాహుల్ గాంధీ మాట ఇచ్చారు. గాంధీ కుటుంబం మాట ఇస్తే అది శిలాశాసనమే. దేశంలో ఏ రాష్ట్రం చేయని విధంగా తెలంగాణలో కులగణన సర్వే చేశాం. అందులో తప్పులుంటే చూపాలని దేశంలోని అన్ని రాజకీయ పార్టీలకు శాసనసభ వేదికగా సవాల్ విసిరాం. తప్పులు చూపితే క్షమాపణ చెబుతామని చెప్పాం. రాజకీయ ప్రయోజనాల కోసం కులగణను తప్పుపట్టవద్దు. దీన్ని తప్పుపడితే వందేళ్ల వరకు బహుజనులకు న్యాయం జరగదు. బీసీ రిజర్వేన్ల బిల్లును ఐదు నెలలుగా కేంద్రం పెండింగ్లో పెట్టింది. బీసీతో పాటు ఎస్సీ, ఎస్టీ కలిపితే 70 శాతం వరకు చేరుతాయి. తెలంగాణలో 50 శాతానికి మించి రిజర్వేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం చట్టం చేసింది. గత ప్రభుత్వం చేసిన చట్టం మనకు అడ్డంకిగా మారింది. అని రేవంతడ్డి అన్నారు

**టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్**

సాహసానికి ధైర్యానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న అని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. సామాన్య కుటుంబంలో జన్మించిన పాపన్న అప్పటి భువనగిరి ఖిల్లా తో పాటు ఔరంగాజేబు ఆధీనంలో ఉన్నటువంటి గోల్కొండ కిల్లాను కైవసం చేసుకున్నారు. పాపన్న ధైర్య సాహసాలను గుర్తుకు తెచ్చుకున్న ప్రతిసారి రోమాలు నిక్కబడుస్తాయి. సీఎం రేవంత్ రెడ్డి దూరదృష్టి గల నాయకులు. హిస్టోరియన్ సర్వాయి పాపన్న విగ్రహ ఏర్పాటు చేసి సత్కరించుకోవలసిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి పొన్నం సమక్షంలో నాతో అన్నారు. హైదరాబాదు నడిబొడ్డు అయినటువంటి సెక్రటేరియట్ దగ్గర పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలన్నది సీఎం నిర్ణయం. ఆరు నెలల్లో పాపన్న విగ్రహం ఏర్పాటు చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజాసేవకు అంకితమైన నేతలు సర్దార్ సర్వాయి పాపన్న ఒకరు. ఆర్థిక నిర్బంధం ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ వస్తున్నాం. రాహుల్ గాంధీ 'ఎవరు ఎంత నిష్పత్తిలో ఉన్నారో వారి కంత( జిస్సి జిత్నే అదాబి.. ఉత్నే హిస్సే దారి) ఆశయాన్ని నెరవేర్చిన ఘనుడు సీఎం రేవంత్ రెడ్డి. కుల సర్వే చారిత్రాత్మక నిర్ణయం. కుల సర్వే దేశానికి రోల్ మోడల్ గా దిక్సూచిగా మారింది. బిసిలకు 42 శాతం రిజర్వేషన్లకు ప్రతిపక్షాలు అడ్డుపడుతున్న రెండు చట్టాలను సీఎం తీసుకొచ్చారు. సర్వాయి పాపన్న జ్యోతిబాపూలేలను ఆదర్శంగా తీసు కొని నాయకులు ప్రజా సేవ దిశగా ముందుకెళ్లాలి అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్**

సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375 వ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ట్యాంక్ బండ్ వద్ద పాపన్న గౌడ్ విగ్రహానికి భూమి పూజ చేసుకున్నాం. బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారు. వారి చరిత్ర భవిష్యత్ తరాలకు తెలిసేలా అందరూ సామాజికంగా రాజకీయంగా ఎదగాలని ఆలోచనతో విగ్రహం ఏర్పాటు చేయడానికి నేను ,మహేష్ గౌడ్ చొరవతో ముఖ్యమంత్రి విగ్రహానికి భూమి పూజ చేశారు. రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశానికి మార్గదర్శకత్వం ఉండేలా కుల గణన జరిగింది. చట్టపరంగా ,న్యాయపరంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా లక్ష మంది ప్రభుత్వ ఉద్యోగులతో ఇంటింటా సర్వే నిర్వహించి ఎంపైరికల్ డేటా సేకరించడం జరిగింది. సబ్ కమిటీ వేసుకుని చట్టరీత్య ప్రజాస్వామ్య రీత్యా కేబినెట్ లో చర్చ చేసుకొని శాసన సభలో ఆమోదించుకోవడం జరిగింది

సామాజిక న్యాయం కోసం అనాడు సర్వాయి పాపన్న ఉద్యమించినట్టు ఈనాడు బహుజనులు కలువుకొని రాజ్యాంగానికి లోబడి రిజర్వేషన్లు సాధించుకోవడానికి అందరూ ఐక్యంగా ఉన్నాం. 42 శాతం రిజర్వేషన్లు రాజకీయాలకు మాత్రమే కాదు విద్య ఉద్యోగాల్లో ను రిజర్వేషన్లు ఉంటాయి..విద్యార్థులు వారికి మంచి అవకాశాలు వస్తాయి. విద్యను మనం అందిస్తే భవిష్యత్ తరాలను నిర్మించినట్టే. భవిష్యత్ తరానికి మంచి విద్యను అందించి మన పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దాలి..ఉన్నత శిఖరాల వైపు వారిని ప్రోత్సహించాలి. ముఖ్యమంత్రి పీసీసీ అధ్యక్షుడు గా సర్వాయి పేట కోటను సందర్శించారు.సర్వాయి పేట కోటను 4.5 కోట్లతో పర్యాటకంగా అభివృద్ధి చేస్తూ, కోటలు ,పాపన్న ఆనవాళ్లతో అక్కడ విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నాం. విదేశాలకు పోయే స్కాలర్షిప్ లు ,మెస్ చార్జీలు ప్రతి అంశం విద్యతో కూడిన ప్రతి దానికి ప్రభుత్వం మద్దతు తెలుపుతుంది. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ఒంటరిగా పోరాటం చేయలేదు.. బహుజనులు అందరితో కలిసి ఉద్యమించారు రాజ్యాధికారం వైపు పోయారు. మనమంతా సామాజికంగా అందరం కలిసి విద్యతో పాటు రాజకీయంగా ఉన్నత శిఖరాలకు పోవాలి అని మంత్రి పొన్నం ప్రభాకర్ పిలుపునిచ్చారు. రాష్ట్ర వ్యాప్తంగా అందరూ సంతోషపడుతున్నారుముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో నేను, పీసీసీ చీఫ్ ఆధ్వర్యంలో సామాజిక స్ఫూర్తికి నిదర్శనం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహానికి శంకుస్థాపన చేసుకున్నాం.. చాలా సంతోషంగా ఉంది..42 శాతం రిజర్వేషన్లు సాధించడానికి అందరం సామాజిక స్ఫూర్తితో పని చేయాలి

# సామాజిక విప్లవానికి తెలంగాణ ఆదర్శం



హైదరాబాద్, ఆగస్ట్ 18 : సామాజిక విప్లవానికి దేశంలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదర్శమని, సామాజిక న్యాయానికి కట్టుబడి సీఎం రేవంత్ రెడ్డి

● సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది
● సర్దార్ సర్వాయి పాపన్న జయంతి వేడుకల్లో డిప్యూటీ సీఎం భట్టి

నాయకత్వంలోనీ యావత్ క్యాబినెట్ నిర్ణయాత్మక మార్పులు తీసుకువచ్చిందని తెలిపారు.

దేశంలో ఎక్కడా జరగని కుల గణన రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా చేపట్టి బీసీలకు స్థానిక సంస్థలు, విద్య, ఉద్యోగాల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఏకగ్రీవంగా ఆమోదించి గవర్నర్ కు పంపామని తెలిపారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఈ చర్య దేశంలోనే చర్చకు దారితీసింది, కేంద్రం అనివార్యంగా కులగనన చేపట్టాల్సిన పరిస్థితిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని వివరించారు. అనేక అడ్డంకులు ఉన్నప్పటికీ వాటన్నిటినీ అధిగమించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేసిన నిర్ణయాన్ని ప్రతి బహుజనుడు ప్రతి గ్రామంలో విస్తృతంగా ప్రచారం చేయాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు.బహుజన బిడ్డలు భవిష్యత్తులో ఫలాలు పొందేందుకు అందరూ సిద్ధంగా ఉండాలి ప్రజా ప్రభుత్వాన్ని గుండెల్లో పెట్టుకొని కాపాడాలని డిప్యూటీ సీఎం కోరారు. సర్దార్ సర్వాయి పాపన్న పోరాట మార్గం, పోరాట స్ఫూర్తి అందరికీ గుర్తుకు వచ్చే విధంగా సెక్రటేరియట్ ముందు భాగాన విగ్రహం ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. సెక్రటేరియట్ ఎదురుగా పాపన్న విగ్రహ ఏర్పాటుకు స్థలం కేటాయించడం స్ఫూర్తిదాయకం అన్నారు. సామాజిక న్యాయానికి, ధర్మానికి పాపన్న విగ్రహం పునాది అన్నారు.

ఏమీ లేని రోజుల్లోనే పాపన్న అన్ని కులాలను కలుపుకొని అనుకున్నది సాధించారు వారి మార్గంలో మనందరం అడుగులు వేయాలి అన్నారు. విగ్రహ ఏర్పాటు, సెక్రటేరియట్ ఎదురుగా స్థలాన్ని ఇచ్చినందుకు సీఎం రేవంత్ రెడ్డికి రాష్ట్ర ప్రజలు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలపాలి అన్నారు. బీసీలకు రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి పని చేసింది కొన్ని రాజకీయ పార్టీలు రకరకాలుగా ప్రచారం చేస్తున్నాయి,

వారికి స్పష్టంగా సందేశం ఇవ్వడం కోసం నిలబడిన ప్రజా ప్రభుత్వాన్ని రాష్ట్ర ప్రజలు గుండెల్లో పెట్టుకొని కాపాడాలి అన్నారు.

# కోటి మందికి ఏఐ ఆధారిత పౌర సేవలు

● 2027 నాటికి అందించాలన్నదే మా ప్రభుత్వ సంకల్పం
● 20 శాఖలకు చెందిన 250 మంది అధికారులకు ప్రత్యేక శిక్షణ
● రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



హైదరాబాద్ : 2027 నాటికి ఏఐ ఆధారిత పౌర సేవలను కోటి మంది ప్రజలకు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ఏఐ – లెడ్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ – ఛాంపియన్స్ కాటలిస్ట్ ప్రోగ్రామ్ పేరిట ఎమర్జింగ్ టెక్నాలజీస్ వింగ్(ఐటీ శాఖ) ఆధ్వర్యంలో ప్రభుత్వాధికారులకు జూబ్లీహిల్స్ లోని డా.ఎంసీఆర్ హెచ్ఆర్డీ ఇన్స్టిట్యూట్ లో మూడ్రోజుల పాటు నిర్వహించనున్న శిక్షణా కార్యక్రమాన్ని సోమవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... తమది సమస్య వచ్చిన తర్వాత స్పందించే ప్రభుత్వం కాదన్నారు. ముందుగానే ఊహించి పరిష్కరించే చురుకైన, పారదర్శకమైన, ముందుచూపున్న ప్రభుత్వమన్నారు. ఏఐ సహకారంతో ప్రజలు అడగకుండానే వారి ముంగిటకు పౌర సేవలను చేర్చే సరికొత్త తెలంగాణను నిర్మించాలన్నదే తమ సంకల్పమన్నారు. ఈ కొత్త తెలంగాణ 5 బిలియన్ డాలర్ల ఏఐ ఆర్థిక వ్యవస్థకు కేంద్రంగా మారుతుందని, వేలాది ఉద్యోగాలను సృష్టిస్తుందని వివరించారు. ఏఐ క్యాపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు అంతర్జాతీయ ప్రమాణాలతో ఏఐ సిటీ, ఏఐ యూనివర్సిటీ, తెలంగాణ ఏఐ ఇన్నోవేషన్ హబ్ ను అందుబాటులోకి తేబోతున్నామని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ ఛేంజ్ ను ప్రారంభించి ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ గా నిలిచామన్నారు. ఇదే స్ఫూర్తితో 20 ప్రభుత్వ శాఖలకు చెందిన 300 రకాల పౌర సేవలను ఏఐ ఆధారిత ప్లాట్ ఫాంపై అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఇందుకోసం ఆయా శాఖల నుంచి 250 మంది అధికారులను ఎంపిక చేసి... ఏఐ వినియోగంపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని తెలిపారు. వీరికి మూడు నెలల పాటు ఏఐ నిపుణులు మెంటార్లుగా వ్యవహరించి మార్గదర్శకత్వం చేస్తారని వివరించారు. కార్యక్రమంలో ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు, స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, డిప్యూటీ సెక్రెటరీ భవేష్ మిశ్రా తదితరులు పాల్గొన్నారు.

# చేనేత రంగాన్ని ఆదుకోండి

● చేనేత ఉత్పత్తులపై జీఎస్టీ తొలగించండి
● ప్రధానికి మంత్రి తుమ్మల లేఖ



తెలంగాణ బ్యూరోప్రతినిధిః చేనేత ఉత్పత్తులపై వెంటనే జీఎస్టీ తొలగించాలని కోరుతూ ప్రధాని మోదీకి తెలంగాణ చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లేఖ రాశారు. కేంద్ర హస్త కళలు, చేనేత మంత్రిత్వ శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్కు కూడా లేఖ పంపారు. రాష్ట్ర హస్తకళల పరిశ్రమకు ఊపిరిలాంటి చేనేత రంగం, చేనేత ఉత్పత్తులపై కేంద్ర ప్రభుత్వం విధించిన 5 శాతం జీఎస్టీతో ప్రస్తుతం ఆ రంగం తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటోందని ప్రధాని, కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. వ్యవసాయం తర్వాత ఎక్కువ మందికి ఉపాధి కల్పించే ఈ రంగం.. ప్రత్యేకించి గ్రామీణ ప్రాంతాల్లో వేలాది మంది కార్మికులకు జీవనాధారమైందని పేర్కొన్నారు. అందం, నాణ్యత, సృజనాత్మకతకు అద్దం పట్టే పోచంపల్లి ఇక్కత్, గద్వాల్ చీరలు, నారాయణపేట చీరలు, సిద్ధిపేట గొల్లభామ చీరలు, వరంగల్ దర్రీస్, కరీంనగర్ డబుల్ క్లాత్ చెద్దర్లు, ఇతర చేనేత వస్త్రాలు దేశవ్యాప్తంగా మంచి గుర్తింపు పొందాయి. వీటిలో ఆరు రకాల ఉత్పత్తులు జియోగ్రాఫికల్ ఇండికేషన్ కింద నమోదయ్యాయి. రాష్ట్రంలో ప్రస్తుతం 23,046 మంది చేనేత కార్మికులు, 34,569 మంది అనుబంధ కార్మికులు ఈ రంగంలో పని చేస్తూ ఉపాధి పొందుతున్నారు. ముడి సరకుల ధరలు పెరగడం, పవర్లూమ్, మిల్ రంగాలు తక్కువ ఉత్పత్తి వ్యయంతో వస్త్రాలు తయారు చేయడంతో మార్కెట్లో చేనేత వస్త్రాలు తయారు చేసే నేత కార్మికులకు గిరాకీ లేక ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీనికి తోడు 5 శాతం జీఎస్టీ విధించడం వల్ల చేనేత ఉత్పత్తుల ధరలు పెరిగి వినియోగం తగ్గిపోతుంది. కార్మికుల జీవనాధారం సంక్షోభంలో పడుతోంది. జీఎస్టీ వల్ల నష్టపోతున్న నేతన్నలు తమ సంప్రదాయ వృత్తిని వదిలి వలస వెళ్లాల్సిన పరిస్థితి వస్తోంది. సాధారణంగా ఖాదీ రంగం, చేనేత రంగం రెండూ సహజ సిద్ధమైన గ్రామీణ పరిశ్రమలుగా ఒకే విధంగా ఉన్నప్పటికీ.. ఖాదీ ఉత్పత్తులపై జీఎస్టీ మినహాయింపు ఉండగా, చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ కొనసాగించడం అన్యాయం. రాష్ట్రంలో చేనేత సహకార సంఘాలు, ఉత్పత్తిదారుల సంఘాలు, కార్మికులు ఈ పన్నును వ్యతిరేకిస్తూ నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో చేనేత కార్మికుల ప్రయోజనాలు కాపాడటంతోపాటు నిరంతరం ఉపాధి కల్పించేందుకు భారతీయ చేనేత కళా వారసత్వం భావితరాలకు అందించడానికి చేనేత ఉత్పత్తులపై 5 శాతం జీఎస్టీ మినహాయించే విధంగా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలిఅని మంత్రి తుమ్మల విజ్ఞప్తి చేశారు.

# దేశానికి ఆదర్శంగా తెలంగాణ అంగన్వాడీలు

● అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్య ● జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించుకోవాలి
● అంగన్వాడీల కోసం పైలట్‌గా 34 పాఠశాలలు గుర్తింపు ● ప్రాథమిక విద్యకు బలమైన పునాది వేస్తున్నాం
● మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా.ధనసరి అనసూయ సీతక్క

తెలంగాణ బ్యూరోప్రతినిధిః రాష్ట్రంలోని అంగన్వాడీ కేంద్రాల్లో పూర్వ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఆదేశాలతో అధికారులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ప్రస్తుతం అనేక అంగన్వాడీ కేంద్రాలు ఒకే గదిలో నడుస్తున్నందున ప్రీ-ప్రైమరీ తరగతులు నిర్వహించడంలో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. దీనికి ప్రత్యామ్నాయంగా, జీరో ఎన్రోల్మెంట్ ఉన్న ప్రభుత్వ పాఠశాల భవనాలను వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఈ క్రమంలో 21 జిల్లాల్లో 61 ప్రభుత్వ పాఠశాలలను గుర్తించారు. అందులో 34 పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలకు సమీపంలో ఉన్నందున అక్కడికి అంగన్వాడీ కేంద్రాలను మార్చి, పూర్వ ప్రాథమిక విద్యా తరగతులను ప్రారంభించాలని మంత్రి సీతక్క ఆదేశించారు. అనుగుణంగా మహిళా శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ జీ. సృజన జిల్లా అధికారులకు మార్గదర్శకాలు జారీ చేశారు. పాఠశాలల ప్రస్తుత పరిస్థితులను తక్షణమే పరిశీలించి, అనువుగా ఉంటే జిల్లా విద్యా అధికారులతో (గ్రా) సమన్వయం చేసి భవనాలను అంగన్వాడీ కేంద్రాల కోసం కేటాయించాలని ఆదేశాలు జారీ చేశారు. సెప్టెంబర్ 1 లోపు ఈ ప్రక్రియ పూర్తి చేసి పూర్వ ప్రాథమిక విద్యా బోధనను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అంగన్వాడీ కేంద్రాల్లోనే పూర్వ ప్రాథమిక విద్యను అందిస్తున్నామని తెలిపారు. ప్రైవేటు ప్లే స్కూల్లకు ఏమాత్రం తీసిపోకుండా అంగన్వాడీలు ఇప్పటికే పిల్లలకు నాణ్యమైన విద్య, సంరక్షణ అందిస్తున్నాయని గుర్తుచేశారు.

ఇప్పుడు మరో అడుగు ముందుకు వేసి, అంగన్వాడీల్లో ప్రీ-ప్రైమరీ సామర్థ్యాన్ని పెంపొందించి పిల్లలను ప్రాథమిక విద్యకు సిద్ధం చేస్తున్నాం. చిన్నారి జీవితంలో ప్రారంభ దశలో ఇచ్చే సరైన సంరక్షణ, విద్య వారికి జీవితాంతం సానుకూల ఫలితాలు ఇస్తాయని అనేక అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే పూర్వ ప్రాథమిక విద్యను అంగన్వాడీల ద్వారా అందిస్తూ వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తున్నాం అని మంత్రి స్పష్టం చేశారు. అంతేకాక, జీరో ఎన్రోల్మెంట్ పాఠశాలలను వినియోగించడం ద్వారా ఈ పథకాన్ని మరింత విస్తృతం చేసి, రాష్ట్రంలోని ప్రతి చిన్నారికి నాణ్యమైన ప్రారంభ విద్య అందించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని మంత్రి తెలిపారు.

**తన స్వగ్రామం జగ్గన్నపేట అంగన్వాడీ, పాలన కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి సీతక్క**

ములుగు జిల్లా, ములుగు మండలంలోని తన స్వగ్రామమైన జగ్గన్నపేటలో అంగన్వాడీ, పాలన కేంద్రాన్ని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి అనసూయ సీతక్క ఘనంగా ప్రారంభించారు. అదే గ్రామంలో అంగన్వాడీ కొత్త భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, చిన్నారుల భవిష్యత్తుకు బలమైన పునాది వేశారు.నూతనంగా ఏర్పాటు చేసిన పాలన కేంద్రంలో చిన్నారుల కోసం అవసరమైన అన్ని రకాల సదుపాయాలు, ఆట వస్తువులు అందుబాటులో కి తెచ్చారు. ప్రత్యేకంగా మూడేళ్ల లోపు పిల్లల సంరక్షణ కోసం ఈ పాలన సెంటర్లు పనిచేస్తాయి.

పట్టణాల్లోని ప్లే స్కూల్ల తరహాలోనే, పల్లెల్లోని చిన్నారులకు మంచి సంరక్షణ అందించడం, వారి తల్లులకు ఆసరగా నిలవడం ఈ పాలన కేంద్రాల ప్రధాన ఉద్దేశ్యం.



తల్లులు తమ చిన్నారులను సురక్షితంగా పాలన కేంద్రంలోని సిబ్బందికి అప్పగించి, ఆందోళన లేకుండా తమ పని ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకోవచ్చు. పని ప్రాంతాలకు చిన్నారులను తీసుకెల్లలేక చాల మంది తల్లులు తమ ఉపాధిని కోల్పోతున్నారు. దీన్ని గుర్తించిన ప్రభుత్వం..ఆ చంటి పిల్లల సంరక్షణ కోసం పాలన కేంద్రాలను ప్రారంభిస్తోంది. చిన్నారుల సంరక్షణతో పాటు తల్లుల ఉపాధికి భరోసా కల్పించే విధంగా ఈ పాలన కేంద్రాలు కీలక పాత్ర పోషిస్తాయని మంత్రి సీతక్క తెలిపారు.

**అతిభారీ వర్ష సూచనతో అప్రమత్తంగా ఉండాలి**

అతిభారీ వర్షాల నేపథ్యంలో అధికారులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి సీతక్క ఆదేశించారు. ములుగు మహబూబాబాద్ , జిల్లాలో అతి భారీ వర్షాలు పడతాయని సూచించిన వాతావరణ కేంద్రం . మంగపేట , ఏటూరు నాగారం తాడ్వాయి లో భారీ వర్షాలు వర్షాలు కురిసాయి.భారీ వర్షాలు పడుతున్న సందర్భంలో ప్రజలు స్వీయ నియంత్రణ పాటించాలి. సహాయక చర్యల కోసం ఫ్లడ్ మేనేజ్మెంట్ కమిటీ ఏర్పాటు చేశాం. వాగులు , వంకల ప్రవాహం ఎక్కువగా ఉంటే బయటకు రాకండి. భారీ వర్షాలు బీభత్సాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయి. ప్రజలు స్వీయ రక్షణలో ఉండాలి అని మంత్రి సీతక్క తెలిపారు.

## జీహెచ్ఎంసీ వ్యాప్తంగా
# ప్రజావాణికి 152 విన్నపాలు



హైదరాబాద్, ఆగస్ట్ 18, 2025: సోమవారం జీహెచ్ఎంసీ వ్యాప్తంగా నిర్వహించిన ప్రజావాణి కి మొత్తం 152 ఫిర్యాదులు, వినతులు వచ్చాయి. జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంకు మొత్తం 55 విన్నపాలు రాగా,జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో కలిపి మొత్తం 97 అర్జీలు వచ్చాయి. అందులో కూకట్ పల్లి జోన్ లో 44, సికింద్రాబాద్ జోన్ 18 , శేరిలింగంపల్లి జోన్ లో 18, ఎల్బీనగర్ జోన్ 8, చార్మినార్ జోన్ లలో 7 , ఖైరతాబాద్ జోన్ లో 2 ఫిర్యాదులు అందాయి. ప్రజావాణిలో ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులు, వినతులను స్వీకరించిన జిహెచ్ఎంసి అధికారులు సత్వర పరిష్కారానికి సంబంధిత విభాగాల అధికారులకు అందజేశారు.జిహెచ్ఎంసి హెడ్ ఆఫీస్ లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో సి ఈ సహదేవ్ రత్నాకర్, అడిషనల్ కమీషనర్ లు వేణుగోపాల్ సత్యనారాయణ, పంకజ,మంగతాయారు, సుభద్ర, అదనపు సి సి పి లు గంగాధర్, వెంకన్న, ప్రదీప్ , రంజిత్ , డిప్యూటీ సి ఈ ఓ లు సంపద ,పనస రెడ్డి, పి వి రావు, ఈ ఈ లు పి వి రవీందర్ రాజేశ్వర్ రావు మమత, సి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ పద్మజ, జాయింట్ కమీషనర్ లు మోహన్ రెడ్డి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి నివేదిక సిద్ధం



హైదరాబాద్, ఆగస్ట్ 18 : తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అధ్యక్షతన నేడు సచివాలయంలో శాఖపరమైన సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం తరవున సామాజిక సంక్షేమ శాఖకు అందాల్సిన నిధుల విషయమై సమీక్షా సమావేశం జరిగింది.ఈ సమావేశంలో రాష్ట్ర ముఖ్య కార్యదర్శి సామాజిక సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీలతో కలిసి నిధులపై విస్తృత చర్చ జరిపి, అన్ని అంశాలను సమగ్రంగా సమీకరించి కేంద్ర ప్రభుత్వానికి సమర్పించడానికి నివేదిక సిద్ధం చేసినట్టు మంత్రి

**మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**

పేర్కొన్నారు.మంత్రి మాట్లాడుతూ, గత ప్రభుత్వంలో దీనిపై సమీక్ష చేయకుండా గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో, కేంద్ర ప్రభుత్వం నుండి రావాల్సిన నిధులు రాక పేద ప్రజలకు అందాల్సిన అనేక సంక్షేమ కార్యక్రమాలు నష్టపోయాయి అని తెలిపారు.అలాగే, మంత్రిగా బాధ్యత చేపట్టిన తర్వాత ఒక దాని తర్వాత ఒకటి సమీక్షిస్తూ, సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విధంగా అందుబాటులోకి తేవాలి అనే అంశంపై ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహించి నిర్ణయాలు తీసుకుంటున్నాను అని తెలిపారు.మంత్రి ప్రత్యేకంగా, గురుకుల పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలనే దిశగా చర్యలు చేపడతామని, విద్యా విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.అలాగే, గురుకులాల్లో డైటింగ్ విషయంలో నాణ్యత ఉండాలని, దానికి కావాల్సిన నిధులు ప్రభుత్వం అందిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు.త్వరలోనే ఢిల్లీ వెళ్లి కేంద్ర ప్రభుత్వానికి నివేదికను ప్రత్యక్షంగా సమర్పించి, రాష్ట్రానికి రావాల్సిన నిధులు త్వరితగతిన పొందేలా కృషి చేస్తామని మంత్రి అన్నారు.



జీవితం అనే యుద్ధంలో
గెలవడానికి ధైర్యాన్ని
మించిన ఆయుధం లేదు
డా.కత్తి పద్మారావు



చీమను చూసి క్రమశిక్షణ
నేర్చుకో. భూమిని చూసి
ఓర్పును నేర్చుకో
యండమూరి వీరేంద్రనాథ్



ఆహారం రుచిగా లేదని
ఫిర్యాదు చేసే ముందు
తినడానికి ఏమీలేని పేదల
గురించి ఆలోచించు
కాశీపట్నం రామారావు

# ఇంకెంత కాలం ఈ అన్యాయం

- బీసీల హక్కులు కాపాడాలి ● రాజ్యాంగబద్ధమైన హక్కులు కల్పించాలి ● పార్లమెంట్‌లో బీసీ బిల్లు పెట్టాలి
- 70 కోట్ల బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ కావాలి ● మోడీ నాయకత్వంతోనే చట్ట సభలలో రిజర్వేషన్లు సాధిస్తాం
- మద్దతు తెలిపిన వివిధ పార్టీల పార్లమెంట్ సభ్యులు ● వందలాది మందితో దద్దరిల్లిన జంతర్ మంతర్
- బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జరిగిన భారీ ప్రదర్శనలో బీసీ నేత, ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః పార్లమెంట్ లో బి.సి బిల్లు పెట్టి చట్టసభలలో బి.సిలకు 50 శాతం రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖ పెట్టాలని, బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లలో రిజర్వేషన్లు కల్పించాలని, ప్రైవేటు రంగంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రిజర్వేషన్లు పెట్టాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం అధ్వర్యంలో డిల్లీలోని పార్లమెంట్ వద్ద భారీ ప్రదర్శన జరిపారు. ఈ మహాప్రదర్శనకు ఆర్ కృష్ణయ్య, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నాగేశ్వరరావు, ఇంచార్జ్ నుకనమ్మ, దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం, తెలంగాణ వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు జిల్లపల్లి అంజి పాల్గొన్నారు. వందలాది మంది సర్పంచులు, జడ్పీటీసీలు, ఎంపీటీసీలు, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పార్లమెంట్ కు రావడంతో జంతర్ మంతర్ దద్దరిల్లిపోయింది. జనాభా ప్రకారం వాటా పంచాలి అంటూనినాదాలు చేశారు. రాజ్యాధికారంలో వాటా పంచకుండా బీసీలకు ఎన్ని రోజులు అన్యాయం చేస్తారని బి.సి.లు ప్రశ్నించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తొలిసారిగా జనగణనలో కులగణన చేపడుతుంది. ఇది దేశచరిత్రలో రికార్డు, 76 సంవత్సరాల చరిత్రలో ఈ పార్టీ కూడా కులగణన చేయలేదు. కులగణన తర్వాత బి.సి.లకు అన్ని రంగాలలో ముఖ్యంగా ఆర్థిక, రాజకీయ, సామజిక, విద్యా, ఉద్యోగ రంగాలలో జనాభా ప్రకారం వాటా లభిస్తుంది. అన్ని కోణాలలో కులగణన తర్వాత సమాజంలో విప్లవాత్మక మైన మార్పు వస్తుందన్నారు. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల కులగణన డిమాండ్ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు. ఈ నేపథ్యంపై ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీకి ధన్యవాదాలు తెలిపారు. 1931లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తరువాత నరేంద్ర మోడి ప్రభుత్వం సాహసిపోతా నిర్ణయం తీసుకుందని ప్రశంసించారు. ఇది చరిత్ర మన్నారు. కుల గణన తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు, కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ, జనాభా ప్రకారం విద్య, ఉద్యోగ రిజర్వేషన్లు పెంపు వంటి నిర్ణయాలు కూడా తీసుకుంటారని ఆశాభావం వ్యక్తం చేశారు. బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర్ణయాలు తీసుకోవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. బి.సి.లు అన్ని రంగాలలో అభివృ్ఎద్ధి మోడీ ద్వారానే జరుగుతుందన్నారు. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి జస్టిస్ రోహిణి అధ్యక్షతన కమిటీ నియమించారు ఆ రిపోర్ట్ ప్రకారం గ్రూపులు చేస్తున్నారు అలాగే ప్రత్యేక సంక్షేమ పథకాల రూపకల్పన, అవసరమైన బడ్జెటు కేటాయింపు, కార్యాచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటివాటికి మార్గం సుస్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. స్థానిక సంస్థల లో బి.సి రిజర్వేషన్ల స్థానాలను పెంచి కేటాయించడానికి ఉపయోగపడుతుంది. బీజేపీ పార్టీ బి.సి వర్గానికి చెందిన నరేంద్ర మోడీనే ప్రధాన మంత్రిగా చేసారు. అంతే కాదు 27 మంది మంత్రులను, నలుగురు గవర్నర్లను చేసారు. అలాగే ఒక గిరిజన మహిళ ను రాష్ట్రపతి చేసారు. సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ గా ఒక దళితున్ని చేశారు. మొత్తం దేశంలో యున్న ఉన్నత పదవులన్నీ బీసీ, ఎస్సీ, ఎస్టీ, లకి ఇచ్చారు. గతం ఆ పార్టీ అయిన ఇలా ఇచ్చారా! అని ప్రశ్నించారు. ఇది సామాజిక న్యాయ చరిత్రలో ముందడుగుయని వ్యాఖ్యానించారు. దీనితో బి.సి.ల లెక్కలు పక్కగా ఖచ్చితమైన సంఖ్య తెలువుతారు. పార్లమెంటులో బి.సి. బిల్లు ప్రవేశపెట్టి, చట్ట సభల్లో బీసీ లకు 50 శాతం రాజకీయ రిజర్వేషన్లు కల్పించాలని. బి.సి ఉద్యోగులకు ప్రమోషన్లను రిజర్వేషన్లు కల్పించాలి. ఇందుకు రాజ్యాంగ సవరణ చేయాలని, కేంద్ర విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు బి.సి.ల జనాభా ప్రసాదం 27శాతం నుండి 56 శాతంకు పెంచాలని కోరారు. పంచాయతీరాజ్ సంస్థలో బి.సి. రిజర్వేషన్లను 22 శాతం నుంచి 50 శాతంకు పెంచాలి. ఈ రిజర్వేషన్లకు రాజ్యాంగ భద్రత కల్పించాలని కోరారు.బి.సి.ల విద్యా, ఉద్యోగ, రిజర్వేషన్ల పై ఉన్న క్రిమి లేయర్ను తొలగించాలని, బి.సి.లకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలి. బీసీల అభివృ్ఎద్ధికి ప్రత్యేక స్కీములను రూపొందించాలని, ఎస్సీ /ఎస్టీ అట్రా సిటీ యాక్ట్ మాదిరిగా బి.సి.లకు సామాజిక రక్షణ, భద్రత కల్పించడానికి బి.సి. యాక్ట్ను తీసుకురావాలని, ప్రపంచీకరణ సరళీకృ్ఎత, ఆర్థిక విధానాలు రావడం పారిశ్రామికీకరణ వేగవంతంగా జరగడం ప్రైవేటు రంగంలో పెద్ద ఎత్తున పరిశ్రమలు వచ్చాయి. అందుకే ఎస్సీ/ఎస్టీ /బి.సి.లకు ప్రైవేటు రంగంలో రిజర్వేషన్లు పెట్టాలని కోరారు. సుప్రీం కోర్టు– హై కోర్టు జడ్జీల నియామకాలలో ఎస్సీ/ఎస్టీ బి.సి.లకు రిజర్వేషన్లు పెట్టాలని, కేంద్రంలో బి.సి.లకు పోస్ట్ మెట్రిక్స్ స్కాలర్ షిప్ మరియు ఫీజు రియంబర్స్మెంట్ స్కీము విధానం సాచురేషన్ పద్ధతిలో ప్రవేశపెట్టాలి. రాష్ట్రాలకు 80 మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వాలని, కేంద్ర ప్రభుత్వ శాఖలలో, ప్రభుత్వ రంగ సంస్థలలో ఖాళీగా ఉన్న 16 లక్షల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.కేంద్ర స్థాయిలో 2 లక్షల కోట్ల బడ్జెట్ బి.సి సబ్ ప్లాన్ ఏర్పాటు చేయాలని, జనాభా లెక్కల లో బి.సి. కులాల వాది లెక్కలు సేకరించాలని కోరారు. ఈ మహా ప్రదర్శన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీలా వెంకటేష్, తెలంగాణ రాష్ట్ర బీసీ యువజన సంఘం అధ్యక్షులు జిల్లపల్లి అంజి, తెలంగాణ రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం కన్వీనర్ పగిళ్ల సతీష్, మణికంత, రాజు నేత మోడీ రాందేవ్ పృథ్వి గౌడ్ లింగం ముదిరాజ్ శివకుమార్ యాదవ్ నరేష్ గౌడ్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## కేంద్రం నుంచి యూరియా రావాలి

### కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: రాష్ట్రానికి ఇవ్వాల్సిన 3 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా ఇవ్వాలంటూ పార్లమెంట్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలందరు ఆందోళన వ్యక్తం చేశారు. కేంద్రం వెంటనే యూరియా సరఫరా చేయాలని మేము డిమాండ్ చేశారు. ఎన్నిసార్లు కోరినప్పటికీ కేంద్రం జాప్యం చేస్తోందని కాంగ్రెస్ ఎంపీ మల్లు రవి అన్నారు. రైతులు ఇప్పటికే పెద్ద ఎత్తున్న ఆందోళన చేస్తున్నారని.. రాష్ట్ర సమస్యను లేవనెత్తాలనుకున్నప్పుడల్లా పార్లమెంట్ వరుసగా వాయిదా వేస్తూ వచ్చారని తెలిపారు. 8 మంది బీజేపీ ఎంపీలు ఉండి రాష్ట్రం కోసం ఏం చేస్తున్నారని నిలదీశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బద్నాం చేసేందుకు బీజేపీ ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ప్రస్తుతం కేంద్ర ఎరువుల రసాయనాల శాఖ మంత్రి జేపీ నడ్డా అపాయింట్మెంట్ కోరినట్లు వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం 3 గంటలకు ఫెర్టిలైజర్స్ స్టాండింగ్ కమిటీలో యూరియా విడుదల చేయాలని కోరుతామని ఎంపీ మల్లు రవి అన్నారు. అపాయింట్మెంట్ ఇవ్వకపోతే నడ్డా కార్యాలయం ముందు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. తెలంగాణ బీజేపీ ఎంపీలకు సైతం కేంద్రమంత్రి నడ్డాకు ఇచ్చే లేఖను అందజేస్తామని పేర్కొన్నారు. రామగుండంలో ఫెర్టిలైజర్ కంపెనీ ఉంటే ఢిల్లీ నోయిడాలో కూర్చొని అధికారులు విధులు నిర్వహిస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ తెలిపారు.

## ఓఎంసీ కేసు..సబితా ఇంద్రారెడ్డి, కృపానందానికి

# హైకోర్టు నోటీసులు

### విచారణ వచ్చే నెలకు వాయిదా వేసిన ధర్మాసనం



తెలంగాణ బ్యూరోప్రతినిధి: మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, మాజీ ఐఏఎస్ కృ్ఎపానందానికి తెలంగాణ హైకోర్టు నోటీసులు జారీ చేసింది. ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో వీరిద్దరిని నిర్దోషులుగా తేల్చుతూ నాంపల్లి సీబీఐ కోర్టు గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ హైకోర్టులో సీబీఐ పిటిషన్ దాఖలు చేసింది. ఈక్రమంలో ఉన్నత న్యాయస్థానం కౌంటర్ దాఖలు చేయాలని ఉన్నత న్యాయస్థానం సబితా ఇంద్రారెడ్డి, కృ్ఎపానందాన్ని ఆదేశించింది. విచారణను వచ్చే నెలకు వాయిదా వేసింది. ఓబుళాపురం మైనింగ్ కేసులో నాంపల్లి సీబీఐ కోర్టు మే నెలలో తుది తీర్పు వెలువరించింది. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ విచారణ అనంతరం ఈ కేసులో మొత్తం ఐదుగురిని దోషులుగా, ఇద్దరిని నిర్దోషులుగా ప్రకటించింది. ఈ కేసులో ప్రధాన నిందితులైన గాలి జనార్దన్ రెడ్డి, బీవీ శ్రీనివాసరెడ్డి, మెఫజ్ అలీఖాన్, గనుల శాఖ అప్పటి డైరెక్టర్ వీడీ రాజగోపాల్ను దోషులుగా నిర్ధారిస్తూ శిక్షలు ఖరారు చేసింది. గాలి జనార్ధన్రెడ్డి సహా నలుగురికి ఏడేళ్ల పాటు జైలు శిక్ష ఖరారు చేసింది. అలాగే, దోషులకు రూ.10వేలు చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఓబుళాపురం మైనింగ్ కంపెనీకు రూ.2 లక్షలు జరిమానా విధించింది. ఈ కేసులో అప్పటి గనుల శాఖ మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డికి ఉపశమనం లభించింది. ఆమెతో పాటు అప్పటి పరిశ్రమల శాఖ కార్యదర్శి కృ్ఎపానందంను సీబీఐ కోర్టు నిర్దోషులుగా ప్రకటించింది. మరోవైపు ఓబుళాపురం అక్రమ మైనింగ్ కేసులో నలుగురు దోషులకు తెలంగాణ హైకోర్టు ఇటీవల బెయిల్ మంజూరు చేసింది. గాలి జనార్ధనరెడ్డితో పాటు , ఆయన పీఏ అలీఖాన్, బీవీ శ్రీనివాస్రెడ్డి, రాజగోపాల్కు బెయిల్ ఇచ్చింది.

## ఇది చెత్త సర్కారు

### ఎక్స్ వేదికగా కేటీఆర్ ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో కాంగ్రెస్ సర్కారు పనితీరుపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎక్స్ వేదికగా ఆయన రాష్ట్ర ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. రాష్ట్రంలో శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలే దర్శనమిస్తున్నాయని మండిపడ్డారు. వ్యాధులతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఇదొక చెత్త సర్కారు..!. రాష్ట్ర మున్సిపల్ శాఖ, ఆరోగ్య శాఖల సమన్వయ లోపంతో ఎక్కడ చూసినా మురుగు నీరు, చెత్త కుప్పలతో హైదరాబాద్ నగరం, రాష్ట్రంలోని ఇతర పట్టణాలు కంపుకొడుతున్నాయి. ఈ వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు దవాఖానలు రోగులతో కిటకిటలాడుతున్నాయి. అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో వర్షాకాలానికి 2 నెలల ముందు నుంచే సీజనల్ వ్యాధులు, ఇతర ఆరోగ్య సమస్యలపై మున్సిపల్ శాఖ, జీహెచ్ఎంసీ, వైద్య ఆరోగ్యశాఖలు సమీక్షా, సమన్వయ సమావేశాలు నిర్వహించి, ముందస్తు చర్యలు చేపట్టేవి. కానీ ఇప్పుడా పరిస్థితులు కనిపించడం లేదు. ప్రజలు ఈసురోమని అలమటిస్తుంటే పాలకులు మాత్రం ఆర్ఆర్ ట్యాక్స్ వసూళ్లలో బిజీగా ఉన్నారు..! అంటూ కాంగ్రెస్ సర్కార్పై ఆగ్రహం వ్యక్తంచేశారు.

## మరో మూడురోజులు తెలంగాణలో అత్యంత భారీ వర్షాలు

- భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ● హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః అల్పపీడనం ప్రభావంతో రాబోయే మూడురోజులు రాష్ట్రంలో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం కొనసాగుతుందని.. మంగళవారం వరకు వాయుగుండంగా మారి మధ్యాహ్నం వరకు దక్షిణ ఒడిశా, ఆంధ్రప్రదేశ్ మధ్య తీరాలను దాటే అవకాశం ఉందని పేర్కొంది. ఈ క్రమంలో సోమవారం రాష్ట్రంలో జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబ్నగర్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ క్రమంలో వాతావరణశాఖ రెడ్ అలెర్ట్ జారీ చేసింది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి, వికారాబాద్, సంగారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణశాఖ పేర్కొంది. నల్గొండ, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్గిరి, మహబూబ్నగర్, నాగర్ కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. మంగళవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు పడుతాయని.. నిర్మల్, నిజామాబాద్, భూపాలపల్లి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే సూచనలున్నాయని.. పలుచోట్ల ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు పడుతాయని పేర్కొంది. గడిచిన 24గంటల్లో జగిత్యాల, మంచిర్యాల, నిజామాబాద్, కామారెడ్డి, మెదక్, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, ములుగు జిల్లాల్లో భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా సిద్దిపేట జిల్లా గౌరారంలో 23.6, మెదక్ జిల్లా అల్లాదుర్గ్లో 22 సెంటీమీటర్ల వర్షపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

## బహుజన వీరుడు సర్వాయి పాపన్న

### బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః బహుజన వీరుడు సర్దార్ సర్వాయి పాపన్న అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దూసరి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. సర్వాయి పాపన్న జయంతి సందర్భంగా అంబర్పేట్ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దూసరి మాట్లాడారు. బహుజనుల ఆకాంక్షకు అందరినీ కలుపుకొని సర్దార్ సర్వాయి పాపన్న పోరాటం చేశారు. సామాజిక న్యాయం కోసం అనాడు సర్వాయి పాపన్న ఉద్యమించినట్టు నేడు బహుజనులు కలువుకొని ఉద్యమించాలి. సర్వాయి పాపన్న స్ఫూర్తితో బహుజనులంతా ఏకం కావాలని, తమ హక్కుల సాధనకై ప్రభుత్వాలపై తీవ్ర వొత్తిడి తేవాలని దూసరి శ్రీనివాస్ గౌడ్ పిలువునిచ్చారు.

### పదేళ్ల బాలిక

# దారుణ హత్య

- ఇంట్లోనే కత్తిపోట్లకు గురై మృతి చెందిన బాలిక
- కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్న పోలీసులు



తెలంగాణ బ్యూరోప్రతినిధిః నగరంలో పదేళ్ల బాలిక దారుణహత్యకు గురైంది. కూకట్పల్లి సంగీత్నగర్లో ఈ ఘటన చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంగీత్నగర్లో కుమారుడు, కుమార్తెతో కలిసి దంపతులు నివాసముంటున్నారు. తండ్రి బైక్ మెకానిక్.. తల్లి ల్యాబ్ టెక్నీషియన్. బాలిక కేంద్రీయ విద్యాలయంలో ఆరో తరగతి చదువుతోంది. సోమవారం ఉదయం తల్లిదండ్రులు తమ కుమారుడిని స్కూల్కు పంపి విధులకు వెళ్లారు.

కుమార్తెకు స్కూల్ సెలవు కావడంతో ఇంట్లోనే ఒంటరిగా ఉంది. మధ్యాహ్నం 12.30 గంటల సమయంలో కుమారుడి లంచ్ బాక్స్ తీసుకెళ్లేందుకు తండ్రి ఇంటికి వచ్చాడు. బెడ్రూమ్లో పొట్టపై కత్తి పోట్లతో బాలిక విగతజీవిగా పడి ఉండటాన్ని ఆయన గుర్తించాడు. తన కుమార్తెను దుండగుడు హతమార్చినట్లు అనుమానిస్తూ కూకట్పల్లి పోలీసులకు సమాచారం ఇచ్చాడు. కూకట్పల్లి పోలీసులతో పాటు బాలానగర్ డీసీపీ సురేశ్కుమార్ ఘటనాస్థలికి చేరుకుని పరిశీలించారు. డాగ్ స్క్వాడ్, క్లూస్టీమ్తో ఆధారాలను సేకరించారు. బాలిక మృ్ఎతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆస్పత్రికి తరలించారు. కూకట్పల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

### సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవాలు.

## విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి



సంగారెడ్డి మేజర్ న్యూస్ ప్రతినిధి....వెనకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన .సర్దార్ సర్వయీ పాపన్న గౌడ్ 375వ జయంతి ఉత్సవం పురస్కరించుకొని, సంగారెడ్డి కలెక్టరేట్ ఎదుట ఏర్పాటు చేసిన నూతన విగ్రహాన్ని సోమవారం తెలంగాణ రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు సైన్స్ టెక్నాలజీ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆవిష్కరించారు.అనంతరం విగ్రహానికి పూలమాల వేసి జయంతోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..సర్దార్ పాపన్న పోరాటాలు, త్యాగాలు వెనకబడిన వర్గాల గౌరవాన్ని కాపాడటమే కాకుండా సామాజిక సమానత్వానికి మార్గదర్శకమయ్యాయని అన్నారు. ఆయన జయంతిని రాష్ట్ర స్థాయి వేడుకలుగా జరపడం గర్వకారణమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో టి జి ఐ ఐ సి చైర్మెన్ నిర్మలా జగ్గారెడ్డి, సంగారెడ్డి నియోజకవర్గం శాసన సభ్యులు చింతా ప్రభాకర్ ,జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య, జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ ,సంఘాల ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

**గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్** GHMC

ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వారి కార్యాలయం, సికింద్రాబాద్ జోన్:GHMC

టెండరు ప్రకటన

నిట్ నెం.21/EOI/EE-29/SBZ/GHMC/2025-26, తేది: 18-08-2025

పని పేరు: "GHMC లోని వివిధ సర్కిళ్లలో FOB ల (ఎలివేటర్లు & ఎస్కలేటర్లు) నిర్వహణ" కోసం ప్రతిపాదన కోసం అభ్యర్థన. **బిడ్స్ స్వీకరణకు ఇబ్ సైట్ నుండి ఇఓఐ డౌన్‌లోడ్ చేసుకొనుటకు ప్రారంభ తేది మరియు సమయం** : 19-08-2025 మ॥ 4.30 గం॥లకు. **బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయం:** 25-08-2025 మ॥ 4.30 గం॥ల వరకు. **అధికారి పేరు మరియు చిరునామా:** ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, సర్కిల్ - 29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC, సెల్: 7995468066. మరిన్ని వివరాలను ఈ కార్యాలయం యొక్క టెండర్ నోటిఫికేషన్ నోటీసు బోర్డులో అనగా http://www.ghmc.gov.in వద్ద చూడవచ్చు.

సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్-29, సికింద్రాబాద్, సికింద్రాబాద్ జోన్, GHMC

DIPR.RO.No.6628-PP/CL/Advt/1/2025-26 , Dt: 18-08-2025

**Standard Glass™**
Customer Inspired Excellence

**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్**

CIN: L29220TG2012PLC082904

**నమోదిత కార్యాలయం:** D-12, ఫేజ్ I, ఐడిఏ, జీడిమెట్ల, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500055
**కార్పొరేట్ కార్యాలయం:** 10వ అంతస్తు, పిఎస్ఆర్ హై నెస్ట్, హైదర్‌నగర్, కెపిహెచ్‌బి కాలనీ, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500085 **ఫోన్:** +040 35182204
**ఇమెయిల్:** corporate@standardglr.com **వెబ్‌సైట్:** www.standardglr.com

**13వ వార్షిక సర్వసభ్య సమావేశానికి నోటీసు**

**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్** ("కంపెనీ") **యొక్క 13వ వార్షిక సర్వసభ్య సమావేశం ("ఏజిఎం") 2025 సెప్టెంబర్ 12వ తేదీ, శుక్రవారం మధ్యాహ్నం 03:00 గంటలకు (ఐఎస్టీ) వీడియో కాన్ఫరెన్స్ (వీసి) / ఇతర ఆడియో విజువల్ మార్గాలు** (ఓఏవీఎమ్) ద్వారా, నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ (ఎన్ఎస్ డిఎల్) అందిస్తున్న సౌకర్యంతో, కంపెనీస్ యాక్ట్, 2013 మరియు దాని కింద జారీ చేసిన నిబంధనలు, అలాగే కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ), సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (సెబీ) జారీ చేసిన సర్క్యులర్ల ప్రకారం జరుగనుంది.

ఈ సమావేశంలో పరిగణించబడబోయే సాధారణ మరియు ప్రత్యేక అంశాల వివరాలతో కూడిన నోటీసు, అలాగే 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక నివేదికను, 2025 ఆగస్టు 15వ తేదీ వ్యాపార ముగింపు నాటికి రిజిస్టర్ ఆఫ్ మెంబర్స్ / డిపాజిటరీలలో పేర్లు ఉన్న షేర్‌హోల్డర్లకు పంపించబడింది. తమ ఈ-మెయిల్ చిరునామాలు డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద నమోదు చేసుకున్న సభ్యులకు, నోటీసు మరియు వార్షిక నివేదిక ఈ-మెయిల్ ద్వారా పంపబడింది.

ఇప్పటికీ ఈ-మెయిల్ చిరునామా నమోదు చేయని షేర్‌హోల్డర్లు తమ డిపాజిటరీ పార్టిసిపెంట్స్‌ను సంప్రదించి ఈ-మెయిల్ నమోదు చేసుకోవచ్చు. అదేవిధంగా corporate@standardglr.com కి మెయిల్ పంపి నోటీసు మరియు వార్షిక నివేదికను ఈ-మెయిల్ ద్వారా అందుకోవాలని అభ్యర్థించవచ్చు.

ఈ నోటీసు మరియు వార్షిక నివేదిక మా వెబ్‌సైట్ www.standardglr.com నుండి కూడా డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. సమావేశానికి సంబంధించిన పత్రాలను పరిశీలించడానికి షేర్‌హోల్డర్లు corporate@standardglr.com కి మెయిల్ పంపవచ్చు.

కంపెనీ, ఎన్ఎస్ డిఎల్ సేవలను రిమోట్ ఈ-వోటింగ్, వీడియో కాన్ఫరెన్స్ (వీసి), అలాగే సమావేశ సమయంలో ఈ-వోటింగ్ సౌకర్యం కోసం ఉపయోగిస్తోంది.

**కంపెనీస్ యాక్ట్, 2013 సెక్షన్ 108, కంపెనీస్ (మ్యానేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 యొక్క రూల్ 20, అలాగే సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 44** ప్రకారం, సభ్యులకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ సదుపాయం అందించబడుతోంది.

**రిమోట్ ఈ-వోటింగ్ షెడ్యూల్:**

| | |
|---|---|
| **ప్రారంభం:** | 2025 సెప్టెంబర్ 9వ తేదీ ఉదయం 09:00 గంటలకు |
| **ముగింపు** | 2025 సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 05:00 గంటలకు |
| **కట్-ఆఫ్ తేదీ** | 2025 సెప్టెంబర్ 5వ తేదీ, శుక్రవారం |

**గమనికలు:**

- నోటీసు పంపిన తర్వాత షేర్‌హోల్డరుగా చేరిన వారు, కట్-ఆఫ్ తేదీన షేర్లు కలిగి ఉంటే, తమ డిపాజిటరీలను సంప్రదించి ఈ-వోటింగ్ సదుపాయం పొందవచ్చు.
- రిమోట్ ఈ-వోటింగ్ 2025 సెప్టెంబర్ 11వ తేదీ సాయంత్రం 05:00 గంటల తర్వాత అందుబాటులో ఉండదు.
- సమావేశం సమయంలో కూడా ఈ-వోటింగ్ సదుపాయం ఉంటుంది. రిమోట్ ఈ-వోటింగ్ చేయని వారు సమావేశంలో ఓటు వేయవచ్చు.
- రిమోట్ ఈ-వోటింగ్ చేసిన సభ్యులు సమావేశానికి హాజరుకావచ్చు కానీ మళ్లీ ఓటు వేయలేరు.
- కట్-ఆఫ్ తేదీన సభ్యుల రిజిస్టర్ / లబ్ధిదారుల జాబితాలో పేరు ఉన్నవారే రిమోట్ ఈ-వోటింగ్ / సమావేశ ఈ-వోటింగ్ చేయవచ్చు.
- నోటీసు మా వెబ్‌సైట్ https://www.standardglr.com/SGLTL_13th_AGM_Notice మరియు ఎన్ఎస్ డిఎల్ వెబ్‌సైట్‌లో www.evoting.nsdl.com కూడా అందుబాటులో ఉంది.

**సాంకేతిక సహాయం**

| | |
|---|---|
| **ఎన్ఎస్ డిఎల్ డిమాట్ హోల్డర్లు** | evoting@nsdl.com కు మెయిల్ పంపండి లేదా 022-4886 7000 నంబర్‌కు కాల్ చేయండి. |
| **సీడీఎస్ఎల్ డిమాట్ హోల్డర్లు** | helpdesk.evoting@cdslindia.com కు మెయిల్ పంపండి లేదా టోల్ ఫ్రీ నంబర్ 1800-21-09911 ను సంప్రదించండి. |

**స్టాండర్డ్ గ్లాస్ లైనింగ్ టెక్నాలజీ లిమిటెడ్ తరపున**
Sd/-
కల్లం హిమ ప్రియా
కంపెనీ సెక్రటరీ మరియు కంప్లయన్స్ ఆఫీసర్

తేదీ: 18 ఆగస్టు 2025
స్థలం: హైదరాబాద్

**NOVA AGRITECH LIMITED — Nova Agritech Limited**

In Pursuance to the order No 2900(E) dated 24th October 2015. Issued by Department of Agriculture, Co-operation and Farmers Welfare, Ministry of Agriculture, Govt. of India. **Nova Agritech Limited** hereby notifies that it intends to introduce and sell commercially its new 100 percent Water soluble mixtures of fertilizers as per the specifications given below :

**LIST OF THE PRODUCTS**

| S.No. | NAME OF THE FERTILIZERS | BRAND NAME |
|---|---|---|
| 1 | N:P:K 00:40:20+2 Mg | Kin- Nova |
| 2 | N:P:K 00:00:50 | Nova Fert 00:00:50 |
| 3 | N:P:K 00:52:34 | Nova Fert 00:52:34 |
| 4 | N:P:K 12:61:00 | Nova Fert 12:61:00 |
| 5 | N:P:K 13:00:45 | Nova Fert 13:00:45 |
| 6 | N:P:K 17:44:00 | Nova Fert 17:44:00 |
| 7 | N:P:K 19:19:19 | Nova Fert 19:19:19 |
| 8 | N:P:K 24:24:00 | Nova Fert 2424 |
| 9 | N:P:K 28:28:00 | Nova Fert 2828 |
| 10 | N:P:K 15:05:10+2 Mg | Nova Googley |
| 11 | N:P:K 05:55:17 | Nova Nutri 555 + K |
| 12 | N:P:K 13:40:13 | Nova Nutri Bond, Nova Nutri Flow NPK 13-40-13 |
| 13 | N:P:K 10:00:40+2 Mg | Nova Nutri Cal Bore |
| 14 | N:P:K 18:46:00+2 Mg | Nova Nutri DAP |
| 15 | N:P:K 10:15:10+2 Mg | Nova Nutri Fulfill |
| 16 | N:P:K 03:00:40+2 Mg | Nova Nutri K-41 |
| 17 | N:P:K 12:11:18+2 Mg | Nova Nutri Mela N |
| 18 | N:P:K 10:54:10+2 Mg | Nova Nutri PHOS54 |
| 19 | N:P:K 21:21:21+2 Mg | Nova Nutri Super Sol |
| 20 | N:P:K 00:24:15+2 Mg | Nova Nutri Supreme, Clean & Green |
| 21 | N:P:K 00:37:37 | Nova Nutri Sus10 |
| 22 | N:P:K 17:14:09 | Nova Nutrimato-1, Nova Tomaton-1 |
| 23 | N:P:K 13.12.19 | Nova Nutrimato-2, Nova Tomaton-2 |
| 24 | N:P:K 09:08:28+2 Mg | Nova Nutrimato-3, Nova Tomaton-3 |
| 25 | N:P:K 00:43:30+2 Mg | Nova Sanjeevani, Yodha |
| 26 | N:P:K 00:44:44 | Nova 4 Star, Nova 4 Square |
| 27 | N:P:K 00:40:40 | Nova Fert 00:40:40 |
| 28 | N:P:K 09:19:19 | Nova Fert 09:19:19 |
| 29 | N:P:K 09:27:18+7.5 S+2 Mg | Nova Floron |
| 30 | N:P:K 01:00:30+2 Mg | Nova K Mag, Nova Poly-K |
| 31 | N:P:K 10:08:34 | Nova Nuton |
| 32 | N:P:K 11:44:11+2 Mg | Nova Nutri 1144 |
| 33 | N:P:K 14:00:48 | Nova Nutri 14:00:48 |
| 34 | N:P:K 24:24:18 | Nova Nutri Balance |
| 35 | N:P:K 20:16:17 | Nova Nutri Banana 1 |
| 36 | N:P:K 11:18:23 | Nova Nutri Banana 2 |
| 37 | N:P:K 12:00:38 | Nova Nutri Banana 3 |
| 38 | N:P:K 08:24:24+4MgO+6S | Nova Nutri Bloom |
| 39 | N:P:K 15:25:10+2 Mg | Nova Nutri Cane 1 |
| 40 | N:P:K 15:25:10+0.1B+8S | Nova Nutri Cane 2 |
| 41 | N:P:K 27:14:08 | Nova Nutri Chilli 1 |
| 42 | N:P:K 20:17:17 | Nova Nutri Chilli 2 |
| 43 | N:P:K 15:15:13 | Nova Nutri Chilli 3 |
| 44 | N:P:K 10:05:31 | Nova Nutri Chilli 4 |
| 45 | N:P:K 17:00:32 | Nova Nutri Chilli 5 |
| 46 | N:P:K 08:20:16 | Nova Nutri Citrus 1 |
| 47 | N:P:K 22:05:18 | Nova Nutri Citrus 2 |
| 48 | N:P:K 05:05:30 | Nova Nutri Citrus 3 |
| 49 | N:P:K 09:27:18 + 3 MgO+3 S | Nova Nutri Complete |
| 50 | N:P:K 03:20:40+2 Mg | Nova Nutri F2 |
| 51 | N:P:K 10:20:40+2 Mg | Nova Nutri Fruit More |
| 52 | N:P:K 15:15:30 | Nova Nutri Fruit Set |
| 53 | N:P:K 16:11:32 | Nova Nutri Horti-1 |
| 54 | N:P:K 13:05:37+3CaO | Nova Nutri Horti-2 |
| 55 | N:P:K 12:06:22+12 CaO | Nova Nutri Horti-3 |
| 56 | N:P:K 00:20:40+2 Mg | Nova Nutri K- Phos |
| 57 | N:P:K 00:00:22+18 MgO+20 S | Nova Nutri KaliMag |
| 58 | N:P:K 05:15:45+2 Mg | Nova Nutri K-Amino |
| 59 | N:P:K 00:00:50+17.5 S | Nova Nutri KaS |
| 60 | N:P:K 16:08:32 | Nova Nutri Lakshya |
| 61 | N:P:K 30:10:10 | Nova Nutri N Force |
| 62 | N:P:K 00:60:20 | Nova Nutri Phos |
| 63 | N:P:K 15:45:10+2 Mg | Nova Nutri Phos Gem |
| 64 | N:P:K 08:21:21 | Nova Nutri Pomegranate 1 |
| 65 | N:P:K 06:45:06 | Nova Nutri Pomegranate 2 |
| 66 | N:P:K 08:06:38 | Nova Nutri Pomegranate 3 |
| 67 | N:P:K 12:12:36+2 Mg | Nova Nutri Power Sol |
| 68 | N:P:K 10:05:36 | Nova Nutri Pulse |
| 69 | N:P:K 15:05:30+3MgO | Nova Nutri Rich Mag |
| 70 | N:P:K 10:40:20+2Mg | Nova Nutri Root Rich |
| 71 | N:P:K 18:00:07+2 Mg | Nova Nutri Smile |
| 72 | N:P:K 21:12:16+2 S | Nova Nutri Sol -1 (SOLANACEAE) |
| 73 | N:P:K 14:05:32+2 S | Nova Nutri Sol -2 (SOLANACEAE) |
| 74 | N:P:K 10:06:35 | Nova Nutri Star Potash |
| 75 | N:P:K 11:36:24 | Nova Nutri Startup, Nova Nutri Start |
| 76 | N:P:K 15:25:10 | Nova Nutri Vegetable Star |
| 77 | N:P:K 00:09:46 | Nova Potash Pro |
| 78 | N:P:K 08:44:08+03 Mg:4.8 S | Nova Booster |
| 79 | N:P:K 12:45:12+0.03 B | Nova Fertiflow |
| 80 | N:P:K 16:16:16 | Nova Garden care |
| 81 | N:P:K 00:00:60 | Nova K-60 |
| 82 | N:P:K 05:10:35 | Nova NPK 50 |
| 83 | N:P:K 00:28:28 | Nova Nutri 00.28.28 |
| 84 | N:P:K 09:27:27 | Nova Nutri 133 |
| 85 | N:P:K 05:35:35+0.03 B | Nova Nutri 535 |
| 86 | N:P:K 15:15:15 | Nova Nutri All Green |
| 87 | N:P:K 15:35:15 | Nova Nutri Besto |
| 88 | N:P:K 00:12:45 | Nova Nutri Fruit Grow |
| 89 | N:P:K 00:44:29+2 S+0.3 B | Nova Nutri Fruit Well |
| 90 | N:P:K 00:16:16 | Nova Nutri Lawn Star |
| 91 | N:P:K 14:14:14 | Nova Nutri Master Mix |
| 92 | N:P:K 25:25:25+5 MgO | Nova Nutri Pento Green |
| 93 | N:P:K 20:20:20 | Nova Nutri Size |
| 94 | N:P:K 10:26:26 | Nova Nutri Start |
| 95 | N:P:K 08:16:40 | Nova Nutri Strong Fruit |
| 96 | N:P:K 08:16:24+10CaO | Nova Nutri Vegetable Rich |
| 97 | N:P:K 17:17:17+3 MgO+0.03 B | Nova Nutri Yielder |
| 98 | N:P:K 09:40:09 | Nova Phos Pro |
| 99 | N:P:K 14:35:14 | Nova Poshak |
| 100 | N:P:K 28:28:28 | Nova Triple Jodi |

In all the grades mentioned above. (a) Moisture is Maximum 0.5 per cent (by weight); (b) Total Chloride is less than 0.5 per cent (by weight); (c) Matter insoluble in water is less than 0.5 per cent (by weight); (d) Lead is less than 0.003 per cent (by weight); (e) Cadmium is less than 0.0025 per cent (by weight); (f) Arsenic is less than 0.01 per cent (by weight).

Regd. & Corporate Office
**Nova Agritech Limited**
Sy.No. 251/A/1, Singannaguda (V), Mulug (M), Siddipet (Dist.)-502279, Telangana.
Ph : +91-8454-253446, E- mail : info@novaagri.in, Visit us at : **www.novaagri.in**

సూర్య
హైదరాబాద్
మంగళవారం
19 ఆగస్టు 2025



# సంపాదకీయం

suryaeditpage@gmail.com

## వెనుకబడిన వర్గాలకు మద్దతుగా ఎన్‌డిఏ!

భారతదేశ ప్రజాస్వామ్యం ప్రపంచంలోనే అతిపెద్దది. ఇక్కడ ప్రతి పదవీ, ప్రతి నిర్ణయం ఒక ప్రత్యేకమైన సందేశాన్ని ఇస్తుంది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులు కేవలం రాజ్యాంగపరమైన పదవులు మాత్రమే కాదు, సమాజంలోని అన్ని వర్గాలకు ప్రతినిధిత్వం కలిగించే ప్రతీకలు కూడా. ఈ నేపథ్యంలోనే ఎన్డీఏ తీసుకున్న ఉపరాష్ట్రపతి అభ్యర్థి ఎంపిక చారిత్రక ప్రాధాన్యతను సంతరించుకుంది.

జగ్దీప్ ధన ‌ డ్ రాజీనామా చేయడంతో ఉప రాష్ట్రపతి ఎన్నిక అనివార్యమైంది. ఉప రాష్ట్ర పతి ఎన్నిక సెప్టెంబర్ 9న జరగాల్సి ఉండగా, ఆగస్టు 22వ తేదీతో నామినేషన్ల ఉపసం హరణ గడువు ముగుస్తుంది.సీపీ రాధాకృష్ణన్ ప్రస్తుతం మహారాష్ట్ర గవర్నర్గా ఉన్నారు. గతంలో కోయంబత్తూరు ఎంపీగా పనిచేశారు. జార ‌ ండ్, తెలంగాణ గవర్నర్గా కూడా సేవలం దించారు. 1957 మే 4న రాధాకృష్ణన్ జన్మించారు. తమిళనాడులోని కోయం బత్తూరు లోక్సభ స్థానం నుంచి రెండుసార్లు బీజేపీ ఎంపీగా ఎన్నికయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా పనిచేశారు. తమిళనాడులో బీజేపీ బలోపేతానికి విశేష కృషి చేశారు.

భారతదేశం స్వాతంత్ర్యం సాధించినప్పటి నుండి ఎన్నో మార్పులు, ఎన్నో దశాబ్దాల కష్ట సాధ్యమైన పయనం చూసింది. ఈ దేశం యొక్క అత్యంత గొప్ప బలం వైవిధ్యం. భాషలు వేరైనా, మతాలు వేరైనా, కులాలు, సంప్రదాయాలు వేరైనా, అందరినీ కలిపి ఉంచిన శక్తి ప్రజాస్వామ్యం. ప్రజాస్వామ్యం అంటే కేవలం ఓటు హక్కు మాత్రమే కాదు, అది ప్రతి వర్గానికి సమాన అవకాశాలు కలగడం, వెనుకబడిన వారు ముందుకు రావడం, అణగారిన వారు గౌరవం పొందడం అనే అర్థం కూడా కలిగి ఉంది. భారత రాజ్యాంగం కూడా ప్రతి పౌరుడికి సమానత్వం హామీ ఇస్తూ ఈ మార్గాన్ని చూపించింది. రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి వంటి అత్యున్నత పదవులు కేవలం రాజ్యాంగపరమైన బాధ్యతలు నిర్వహించే స్థానాలు మాత్రమే కావు. ఇవి ప్రజాస్వామ్యానికి ప్రతీకలు. ఎవరు ఆ స్థానాల్లో కూర్చుంటారు, వారు ఏ వర్గానికి చెందినవారు అన్నది సమాజానికి ఒక బలమైన సందేశాన్ని ఇస్తుంది. ద్రౌపది ముర్ము రాష్ట్రపతిగా ఎన్నిక కావడం అందుకు ఒక ఉదాహరణ. గిరిజన వర్గానికి చెందిన ఆమె అత్యున్నత పదవిలో కూర్చోవడం ద్వారా ఈ దేశంలో ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు ఉన్నాయని నిరూపితమైంది. ఇప్పుడేమో ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా రాధా కృష్ణన్ ఎంపిక కావడం మరోసారి అదే సందేశాన్ని బలంగా వినిపిస్తోంది.ఎన్డీఏ గత కొన్నేళ్లుగా తీసుకుంటున్న నిర్ణయాలు ఒక విషయాన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. అది ఏమిటంటే సమాజంలోని అణగారిన వర్గాలను ముందుకు తేవడం. ద్రౌపది ముర్ము ఎంపికలో గిరిజన వర్గానికి ప్రాధాన్యం కల్పించారు. ఇప్పుడు రాధాకృష్ణన్ ఎంపిక ద్వారా వెనుకబడిన వర్గాలకు గౌరవం దక్కుతోంది. ఇది కేవలం రాజకీయ వ్యూహం మాత్రమే కాదు, సమాజాన్ని సమతుల్యంగా, సమానత్వంతో ముందుకు నడిపే ఒక గొప్ప ప్రజాస్వామ్య పయనం.

ఇలాంటి నిర్ణయాలు ప్రజల్లో నమ్మకాన్ని పెంచుతాయి. ఒక గ్రామంలో చదువుకుంటున్న విద్యార్థి కూడా "నేను ఒక రోజు దేశానికి ఉపరాష్ట్రపతి కావొచ్చు" అని కలలు కనగలడు. ఒక వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి "మన వర్గానికి కూడా ప్రాధాన్యం ఉంది" అని నమ్మగలడు. ఒక సాధారణ కుటుంబం చెందిన యువకుడు, "మన దేశ ప్రజాస్వామ్యం మన కోసమే ఉంది" అని గర్వంగా చెప్పగలడు. ప్రజాస్వామ్యం అందించే ఆశలు ఈ తరహా నిర్ణయాల ద్వారా మరింత బలంగా కనిపిస్తాయి.

ఇది చారిత్రకమని చెప్పడానికి కారణం ఏమిటంటే, భారతదేశ చరిత్రలో ఎన్నో దశాబ్దాల పాటు అత్యున్నత స్థానాలు కొద్ది వర్గాలకే పరిమితమయ్యాయి. గిరిజన వర్గానికి రాష్ట్రపతి అవకాశం రావడం, వెనుకబడిన వర్గానికి ఉపరాష్ట్రపతి అవకాశం రావడం అనేవి కేవలం మార్పులు కాదు. ఇవి ప్రజాస్వామ్య పరిపక్వతకు సూచనలు. దేశం ఎంత పెద్దదైనా, ఎంత వైవిధ్యభరితమైనదైనా, ప్రతి ఒక్కరికీ చోటు కల్పించడం ద్వారా మాత్రమే అది బలపడు తుంది. రాధాకృష్ణన్ ఎంపిక ఆ దిశగా ఒక శక్తివంతమైన అడుగు. ఎన్డీఏ ఈ తరహా ఎంపికల ద్వారా సమాజంలోని అన్ని వర్గాలను తనతో కలుపుకుంటోంది. ఇది రాజకీయ పరంగా ఒక వ్యూహం అయినప్పటికీ, దానిని మించిపోయే ఒక జాతీయ ప్రాముఖ్యత ఉంది. అణగారినవారు, వెనుకబడినవారు, సాధారణ ప్రజలు అందరూ ఈ నిర్ణయాల్లో తమ ప్రతిబింబాన్ని చూడగలుగుతున్నారు.

ఉపరాష్ట్రపతి కేవలం ఒక ప్రతిష్ఠాత్మక స్థానమే కాదు. రాజ్యసభకు అధిపతి. చట్టనిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తారు. అలాంటి స్థానం ఒక సాధారణ వర్గానికి చెందిన వ్యక్తికి దక్కడం ద్వారా ప్రజాస్వామ్యం మరింత బలపడుతుంది. భారతదేశ ఉపరాష్ట్రపతి పదవి దేశంలో రెండవ అత్యున్నత రాజ్యాంగ స్థానం. ఈ స్థానం ఒక సాధారణ వ్యక్తికి లభించడం అంటే అది ఒక వ్యక్తిగత విజయమే కాదు, సమాజానికి ఒక గొప్ప సందేశం కూడా. ఎన్డీఏ ఈసారి రాధాకృష్ణన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబెట్టడం వెనుక ఉన్న ప్రాముఖ్యత ఇదే.

రాధాకృష్ణన్ జీవితాన్ని పరిశీలిస్తే ఆయన ఒక సాధారణ కుటుంబంలో జన్మించినవారు. విలాసవంతమైన జీవితం ఆయనకు ఎప్పుడూ అందుబాటులో లేదు. విద్యను కూడా ఎన్నో కష్టాలు ఎదుర్కొంటూ సాధించారు. కుటుంబం పేదరికంలో ఉండటం, అవకాశాలు తక్కువగా దొరకడం వంటి సమస్యలు ఆయనకు అడ్డంకులు అయ్యాయి. కానీ ఆయన వెనుకడుగు వేయలేదు. కష్టపడి చదువుకున్నారు, క్రమంగా ప్రజాసేవలోకి వచ్చారు. ఈ ప్రయాణం ఆయన వ్యక్తిత్వాన్ని మరింత బలపరిచింది.రాధాకృష్ణన్ వెనుకబడిన వర్గానికి చెందిన వ్యక్తి. ఈ వర్గం సామాజికంగా, ఆర్థికంగా ఎన్నో దశాబ్దాల పాటు వెనుకబడి ఉంది. ఇలాంటి వర్గానికి చెందిన వ్యక్తి ఉపరాష్ట్రపతి పదవికి చేరుకోవడం అంటే అది ఒక కొత్త అధ్యాయం. ఇప్పటివరకు ఈ వర్గానికి ఇలాంటి అత్యున్నత పదవులు దక్కడం చాలా అరుదు. ఆయన ఎంపిక వెనుకబడిన వర్గాల కలలను కొత్త వెలుగులో చూపుతోంది.

భారత రాజకీయాల్లో సాధారణ కుటుంబాలకు చెందిన వ్యక్తులు పెద్ద స్థానాలకు చేరడం ఇప్పటికీ ఒక పెద్ద సవాలే. రాజకీయాలు చాలా వరకు ప్రభావవంతమైన కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉంటాయి. కానీ రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం ఆ ధోరణిని మార్చే ప్రయత్నంగా కనిపిస్తోంది. ఆయనలాంటి వ్యక్తి ఆ స్థానం దిశగా వెళ్ళడం ద్వారా ప్రజల్లో ప్రజాస్వామ్యంపై నమ్మకం పెరుగుతోంది.

రాధాకృష్ణన్ రాజకీయ ప్రయాణం కూడా విశేషమైనదే. ఆయన ఎప్పుడూ సాదాసీదా జీవన విధానాన్ని అనుసరించారు. పదవులు ఆయనకు లక్ష్యం కాకుండా, సేవ ఆయనకు మార్గం. సామాజికంగా వెనుకబడినవారికి సహాయం చేయడం, పేదరికం నిర్మూలన కోసం కృషి చేయడం, విద్య, ఆరోగ్యం వంటి రంగాల్లో శ్రద్ధ చూపించడం ఆయనను ప్రజలకు మరింత దగ్గర చేశాయి. ఈ లక్షణాలే ఆయనను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా నిలబడే స్థాయికి చేర్చాయి.రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం ఒక వ్యక్తిగత ప్రయాణ విజయమే కాదు, ఒక వర్గం యొక్క గౌరవప్రదమైన పయనం కూడా. ఆయన జీవిత కథను చూసినప్పుడు, ఒక చిన్న గ్రామంలో పుట్టినవాడు, వెనుకబడిన వర్గానికి చెందినవాడు, దేశ రెండవ అత్యున్నత పదవికి ఎలా అభ్యర్థిగా నిలబడే స్థాయికి ఎదిగారో స్పష్టమవుతుంది. రాధాకృష్ణన్ ఎంపిక ఒక ప్రతీక. అది చెబుతున్నది ఏమిటంటే ఈ దేశ ప్రజాస్వామ్యంలో ఎవరు వెనుకబడి ఉండరు. ప్రతి ఒక్కరికీ చోటు ఉంది. ప్రతిఒక్కరూ ఒక రోజు దేశ అత్యున్నత పదవులను అధిరోహిం చవచ్చు. ప్రజాస్వామ్యం ఇచ్చిన ఈ అవకాశాన్ని రాధాకృష్ణన్ వినియోగించు కోవడం ఆయనకే కాకుండా మొత్తం సమాజానికీ గౌరవం తెచ్చిపెట్టింది. ఎన్డీఏ తీసుకున్న ఈ వ్యూహం దేశ రాజకీయాల్లో ఒక కొత్త ధోరణిని సృష్టిస్తోంది. గతంలో ఉన్నత వర్గాలకే ఎక్కువ పదవులు లభించేవి. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. గిరిజనులు, వెనుకబడినవారు, సాధారణ కుటుంబాలకు చెందిన వారుబీవీరందరికీ అధిక స్థాయిలో ప్రాతినిధ్యం ఇవ్వబడుతోంది. ఇది సమాజాన్ని సమానత్వ దిశగా నడిపే ఒక శక్తివంతమైన అడుగు. అంతేకాకుండా, ఈ ఎంపిక ద్వారా ఎన్డీఏ ఒక సమతుల్య రాజకీయ బలాన్ని నిర్మిస్తోంది. గిరిజనుల నుంచి మద్దతు, వెనుకబడిన వర్గాల నుంచి మద్దతు, మధ్యతరగతి నుంచి మద్దతుబీఇవన్నీ కలిసినప్పుడు ఒక శక్తివంతమైన ప్రజా ఆధార వ్యవస్థ ఏర్పడుతుంది. దీన్ని కేవలం రాజకీయ లాభం కోసమే కాదు, సమాజాన్ని కలిపే ఒక పెద్ద ప్రయత్నంగా కూడా చూడవచ్చు. రాధాకృష్ణన్ అభ్యర్థిత్వం ద్వారా ఒక విషయం స్పష్టమవుతోంది. అది ఏమిటంటే, భారత ప్రజాస్వామ్యం ఇకపై ఎటువంటి వర్గాన్నీ పక్కన పెట్టడం లేదు. ప్రతి వర్గానికీ, ప్రతి సామాజిక వర్గానికీ ఒక స్థానం, ఒక గౌరవం లభిస్తోంది. ఇది ప్రజాస్వామ్యపు నిజమైన ఉద్దేశ్యం. సి.పీ. రాధాకృష్ణన్ ఎంపిక ఒక సామాజిక మరియు రాజకీయ విప్లవంగా చూడవచ్చు. ఇది నిరంతర ప్రజాస్వామ్య ప్రయాణంలో మరొక ఘట్టాన్ని సూచిస్తోంది. వెనుకబడిన వర్గాల ప్రతినిధిత్వం పెరిగిన ఈ నిర్ణయం, భారత రాజకీయాల్లో సమానత్వం, సమాజ సేవ, ప్రజల ప్రాతినిధ్యాన్ని బలపరిచే ఒక గొప్ప అడుగు అని చెప్పవచ్చు.

# ఆర్థిక వ్యవస్థకు మంచి రోజులు?

తేజస్వి
హైదరాబాద్

- మారుతున్న దేశాల ఆర్థిక విధానాలు, వాణిజ్య సంబంధాలు, సాంకేతిక మార్పులు
- ట్రంప్ మరియు పుతిన్ మధ్య జరిగిన సమావేశం ప్రపంచ ఆర్థిక వ్యూహాలకు కొత్త దిశ
- ఉక్రెయిన్ కు నాటో తరహా భద్రతా హామీలను అందించేందుకు ట్రంప్ సిద్ధం
- రష్యా-భారత్ మధ్య ఇంధన సరఫరా బలోపేతం కావడం తో వాణిజ్య కార్యకలాపాలు మెరుగు
- అంతర్జాతీయ మార్కెట్ లో స్థిరత్వం, వృద్ధి పై ప్రత్యక్ష ప్రభావం

ప్రపంచ ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం కొన్ని ప్రధాన అంతర్జాతీయ పరిణా మాల వల్ల ప్రభావితమవుతోంది. అమెరికా, రష్యా, యూరోపియన్ యూనియన్ మరియు భారత్ వంటి దేశాల ఆర్థిక విధానాలు, వాణిజ్య సంబంధాలు, సాంకేతిక మార్పులు మరియు అంతర్జాతీయ పరిస్థితులు అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థపై నేరుగా ప్రభావం చూపిస్తున్నాయి. ప్రపం చ ఆర్థిక వ్యవస్థ గత కొన్ని సంవత్సరాలుగా అనిశ్చితి మరియు సమస్యల తో నెరపబడింది. కరోనా తర్వాత పునరుద్ధరణ, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా-చైనా వ్యాపార పోటీ వంటి అంశాలు అంతర్జాతీయ మార్కెట్ను ప్రభావితం చేశా యి. ఇలాంటి సందర్భంలో, అమెరికా మాజీ అధ్యక్షుడు ట్రంప్ మరియు రష్యా అధ్యక్షుడు పుతిన్ మధ్య జరిగిన సమావేశం ప్రపంచ ఆర్థిక వ్యూహా లకు కొత్త దిశ చూపింది. ఉక్రెయిన్-రష్యా యుద్ధం ప్రారంభమైనప్పటి నుండి, అమెరికా మరియు యూరోప్ ఉక్రెయిన్కు మద్దతు అందిస్తూ, రష్యాపై ఆంక్షలు విధించాయి.



అయితే, ఇటీవల ట్రంప్ మరియు పుతిన్ మధ్య జరిగిన శిఖర సమావే శం తరువాత, ట్రంప్ ఉక్రెయిన్కు నాటో తరహా భద్రతా హామీ లను అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు ప్రకటించారు. ఈ ప్రకటన, పెట్టుబడిదారులకు శాంతి మరి యు స్థిరత్వం సంకేతాలు ఇచ్చింది.ట్రంప్ ఈ సమావేశంలో రష్యా నుండి ఇంధనం దిగుమతిం చే భారత్ వంటి దేశాలపై అదనపు పన్నులు పెట్టకపోవచ్చని సూచించాడు. దీని ప్రభావంతో ప్రపంచ మార్కెట్లో స్థిరత్వం ఏర్పడే అవకాశం ఉంది. పెట్టుబడిదారులు ఇంధన రంగంలో పెట్టుబడి పెంచేందుకు ప్రేరణ పొందుతారు. రష్యా-భారత్ మధ్య ఇంధన సరఫరా బలోపేతం కావడం వల్ల ఉత్పత్తి, వాణిజ్య కార్యకలాపాలు మెరుగ్గా సాగుతాయి. భారతదే శానికి ఇది ముఖ్యంగా లాభదాయకం. తక్కువ ఖర్చు ఇంధనం అందడం వల్ల వ్యాపారాల ఉత్పత్తి ఖర్చులు తగ్గుతాయి, పెట్టుబడిదారుల నమ్మకం పెరుగుతుంది, మరియు అంతర్జాతీయ కంపెనీలు భారత మార్కెట్లో వ్యాపారం విస్తరించడానికి ఆసక్తి చూపుతాయి.ఉక్రెయిన్-రష్యా యుద్ధ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని, జెలెన్స్కీ మరియు యూరోపియన్ దేశాల నాయకుల సమావేశాలు అంతర్జాతీయ ఆర్థిక పరిస్థితికి చాలా ముఖ్యం. ఈ సమావేశాలు ముఖ్యంగా యూరోప్లో ఇంధన సరఫరా మరియు వాణిజ్య విధానాలను స్థిరపరిచే దిశగా జరుగవచ్చని విశ్లేషకులు భావిస్తున్నారు. దీని ఫలితంగా, పెట్టుబడిదారు ల నమ్మకం పెరుగుతుంది, పెట్టుబడులు పెరుగుతాయి, మరియు స్టాక్ మార్కెట్లో స్థిరమైన వృద్ధికి అవకాశాలు సృష్టించబడతాయి.అమెరికా ఫెడరల్ రిజర్వ్ సెప్టెంబర్లో ఇంట్రెస్ట్ రేట్లను తగ్గించే అవకాశం ఉందని అంచనా వేస్తోంది. రేట్లు తగ్గితే, వ్యాపారాలు మరియు వ్యక్తులు తక్కువ ఖర్చుతో లోన్లు తీసుకో వచ్చు. కొత్త వ్యాపారాలు ప్రారంభించడం సులభం అవుతుంది, పెట్టుబ డులు పెరుగుతాయి, ఉత్పత్తి, సేవల రంగా లు వేగంగా అభివృద్ధి చెందు తాయి. ఇది అంతర్జాతీయ మార్కెట్లో స్థిరత్వం, వృద్ధి కలిగిస్తుంది.

ఈ అంతర్జాతీయ పరిణామాలు స్టాక్ మార్కెట్పై ప్రత్యక్ష ప్రభావం చూపుతాయి. పెట్టుబడిదారులు మరింత నమ్మకంగా పెట్టుబడులు పెడతారు. కంపెనీలు వ్యాపార విస్తరణ కోసం నిధులు సులభంగా పొందగలవు. ఫలితంగా, ఉత్పత్తి సరఫరా స్థిరంగా కొనసాగుతుంది, మరియు మార్కెట్లలో స్థిరమైన వృద్ధి వస్తుంది.భవిష్యత్తులో, ఈ పరిస్థితులు కొనసాగితే, ఇంధన ధరలు స్థిరంగా ఉంటాయి, కొత్త ఉద్యోగాలు సృష్టించబడతాయి, అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు విస్తరిస్తాయి. భారత్ వంటి దేశాలు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని, ఉత్పత్తి, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో వేగవంతమైన అభివృద్ధిని సాధిం చవచ్చు. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో స్టాక్ మార్కెట్లు ఆర్థిక పరిస్థితులను నేరుగా ప్రతిబింబిస్తాయి. ట్రంప్-పుతిన్ సమావేశం, జెలెన్స్కీ-యూరోప్ నేతల చర్చలు, ఫెడరల్ రిజర్వ్ రేట్ల తగ్గింపు వంటి అంశాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచుతాయి. పెట్టుబడిదారులు కొత్త అవకాశాల్లో పెట్టుబడి పెడితే, కంపెనీల కోసం నిధులు సులభంగా లభిస్తాయి. ఫలితంగా, ఉత్పత్తి, సేవల రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయి.భవిష్యత్తులో, ఈ పరిస్థితులు కొనసాగితే, అంతర్జాతీయ మార్కెట్లో స్థిరమైన వృద్ధి రాకుండా ఉండదు. పెట్టుబడులు పెరుగు తాయి, కొత్త వ్యాపారాలు మరియు పరిశ్రమలు అభివృద్ధి చెందుతాయి, ఇంధన ధరలు స్థిరంగా ఉంటాయి, మరియు అంతర్జాతీయ వాణిజ్య ఒప్పందాలు విస్తరిస్తాయి. ఫలితంగా, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో సమృద్ధి ఎక్కువగా ఉంటుంది.

భారతదేశానికి ఈ పరిణామాలు ప్రత్యేకంగా లాభదాయకంగా ఉంటా యి. తక్కువ ఖర్చు ఇంధనం అందడం, పెట్టుబడులు పెరగడం, కొత్త వ్యాపార అవకాశాలు ఏర్పడడం, కొత్త ఉద్యోగాలు సృష్టించడంబీఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి. అంతర్జాతీయ కంపెనీలు భారత మార్కెట్లో వ్యాపారం విస్తరించడానికి ఆసక్తి చూపుతాయి.

ఈ సందర్భంలో, భారతదేశం ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి. ఉత్పత్తి, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో వేగవంతమైన అభివృద్ధిని సాధించి, ప్రపంచ మార్కెట్లో ప్రధాన స్థానాన్ని సంపాదించవచ్చు. ఇలా చేస్తే, భారత్ స్థిరమైన ఆర్థిక వృద్ధిని, ఎక్కువ ఉద్యోగ అవకా శాలను, మరియు అంతర్జాతీయ వాణిజ్యలో ప్రాధాన్యతను పొందవచ్చు.

భారతదేశం కోసం, ఈ సందర్భం వ్యూహాత్మకంగా ఉపయోగపడాలి

ఉత్పత్తి రంగాల్లో ఆధునిక సాంకేతికతను ప్రవేశపెట్టడం, ఇంధన సరఫరాలో స్థిరతను సృష్టించడం, పెట్టుబడిదారులకు సౌలభ్యమైన వాతావర ణం కల్పించడం ద్వారా, భారత్



తక్కువ సమయంలో ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు. అంతర్జాతీయ కంపెనీలను ఆకర్షించడం, వాణిజ్య ఒప్పందాలను విస్తరించడం, పెట్టుబడులను ప్రోత్సహించడం వంటివి భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తాయి.ఈ వ్యూహాలతో, భారత్ ప్రపంచ ఆర్థిక వేదికపై కీలక స్థానాన్ని పొందగలదు. ఉత్పత్తి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో

పెట్టుబడులు మరియు స్టాక్ మార్కెట్ గమ నాలు భవిష్యత్తు వృద్ధికి కీలక పాత్ర పోషిస్తాయి. ట్రంప్-పుతిన్ సమావే శం, జెలెన్స్కీ-యూరోప్ చర్చలు, ఫెడరల్ రిజర్వ్ రేట్ల తగ్గింపు వంటి పరిణామాలు పెట్టుబడిదారుల నమ్మకాన్ని పెంచుతాయి. పెట్టుబడిదా రులు సురక్షితమైన అవకాశాల్లో పెట్టుబడులు పెడితే, కంపెనీలకు అవసరమైన నిధులు సులభంగా లభిస్తాయి.స్టాక్ మార్కెట్ డేటా చూపినట్లుగా, ఇటీవల అంతర్జాతీయ మార్కెట్లలో పెట్టుబడులు పెరుగు తున్నాయి. యూరోప్, అమెరికా, మరియు ఆసియాలోని ప్రధాన స్టాక్ మార్కెట్లు తిరిగి పునరుద్ధరించబడ్డాయి. పెట్టుబడులు పెరగడం వల్ల కంపెనీలు కొత్త ప్రాజెక్టులు ప్రారంభించగలవు, ఉత్పత్తి మరియు సేవల రంగాల్లో వేగవంతమైన అభివృద్ధి సాధించగలవు. ఈ రాజకీయ పరిణామాలు, అమెరికా స్టాక్ మార్కెట్లపై సానుకూల ప్రభావం చూపాయి. S&P 500, డౌ జోన్స్, మరియు నాస్డాక్ సూచీలు రికార్డు స్థాయిలను తాకాయి. టెక్నాలజీ, ఆరోగ్య సంరక్షణ, మరియు ఫైనాన్స్ రంగాల్లో పెట్టుబడులు పెరిగాయి. ప్రధానంగా, యునైటెడ్ హెల్త్ గ్రూప్ వంటి కంపెనీలు మంచి లాభాలను ప్రకటించాయి. పెట్టు బడిదారులు, శాంతి మరియు స్థిరత్వం సంకేతాలను చూసి, మార్కెట్లలో పెట్టుబడులకు ముందుకొచ్చారు. ఫెడరల్ రిజర్వ్ యొక్క రేటు తగ్గింపు అంచనాలు, మార్కెట్లలో మరింత నమ్మకాన్ని పెంచాయి. ఈ పరిణామా లు, మార్కెట్లలో స్థిరత్వాన్ని మరియు వృద్ధిని సూచిస్తున్నాయి.ఈ పరిణామాలు, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై కూడా ప్రభావం చూపిస్తున్నాయి. యూరోపియన్ డిఫెన్స్ స్టాక్స్, రష్యాపై ఆంక్షలు తగ్గిన నేపథ్యంలో, పెరి గాయి. చైనీస్ బ్లూ చిప్స్ 10 నెలల గరిష్టాలను తాకాయి. ఇది, ప్రపంచ మార్కెట్లలో స్థిరత్వం మరియు వృద్ధిని సూచిస్తుంది.భారత మార్కెట్లు కూడా ఈ పరిణామాల నుండి ప్రభావితమయ్యాయి. నిఫ్టీ 50 సూచీ, 24,600 పాయింట్లను తాకింది. భారతీయ కంపెనీలు, ముఖ్యంగా టెక్నాలజీ మరియు ఫార్మా రంగాల్లో, మంచి ప్రదర్శన చూపిస్తున్నాయి. ఇది, భారత ఆర్థిక వ్యవస్థలో స్థిరత్వం మరియు వృద్ధిని సూచిస్తుంది.

భవిష్యత్తు అంచనాల ప్రకారం, ఈ స్థిరమైన పెట్టుబడులు మరియు మార్కెట్ వృద్ధి కొనసాగితే, గ్లోబల్ ఆర్థిక వ్యవస్థలో సమృద్ధి ఎక్కువగా ఉంటుంది. పెట్టుబడులు, వాణిజ్య ఒప్పందాలు, మరియు స్థిరమైన మార్కెట్ పరిస్థితులు కొత్త పరిశ్రమలు, ఉద్యోగాలు, మరియు సాంకే తికత అభివృద్ధికి దోహదం చేస్తాయి.భారతదేశం కోసం, ఈ పరిస్థితులు పెద్ద అవకాశాలను ఇస్తాయి. అంతర్జాతీయ పెట్టుబడులు, స్టాక్ మార్కెట్ వృద్ధి, మరియు వ్యాపార విస్తరణబీఇవన్నీ భారత ఆర్థిక వ్యవస్థను బలో ేతం చేస్తాయి. ప్రభుత్వం, సరళమైన విధానాలు, మరియు పెట్టు బడి దారులకు సౌకర్యాలు కల్పించడం ద్వారా, భారత్ తక్కువ సమయం లో వేగవంతమైన ఆర్థిక అభివృద్ధిని సాధించవచ్చు. భారతదేశం భవిష్యత్తులో ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయడానికి కొన్ని ముఖ్యమైన వ్యూహాలను రూపొందించాలి. మొదట, ఉత్పత్తి రంగాలలో ఆధునిక సాంకేతి కతను ప్రవేశపెట్టడం, పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచ డం, మరియు స్వయం నియంత్రిత ఉత్పత్తి విధానాలను స్థాపించడం అత్యంత అవసరం. ఈ విధానాలు భారత పరిశ్రమలను అం తర్జాతీయ స్థాయికి చేరువ చేస్తాయి.రెడవది, పెట్టుబడిదారులకు సౌకర్యమైన వాతా వరణా న్ని అందించడం. తక్కువ పన్నులు, సరళమైన విధానాలు, మరియు భద్రతా గ్యారంటీలు పెట్టుబడిదారులను ఆకర్షిస్తాయి. అంతర్జా తీయ కంపెనీలు భారత్లో వ్యాపారం విస్త రించడం ద్వారా కొత్త పరిశ్రమ లు, ఉద్యోగాలు, మరియు పెట్టుబడి అవకాశాలు సృష్టించబడతాయి. మూడవది, వాణిజ్య ఒప్పందాలను విస్తరించడం. ఇతర దేశాలతో కొత్త వాణిజ్య ఒప్పందాలు సృష్టించడం, సరళమైన సరఫరా గొలుసులు, మరియు తక్కువ పన్నులు పెట్టుబడిదారులను ఆకర్షిస్తా యి. దీని ద్వారా భారత్ అంతర్జాతీ యం గా గుర్తింపు పొందగలదు.భారతదేశం ఈ వ్యూహాలను సక్రమంగా అమలు చేస్తే, ఉత్పత్తి, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో వేగవంతమైన అభివృద్ధిని సాధించవచ్చు. ఫలితంగా, దేశం గ్లోబల్ ఆర్థిక వేదికపై కీలక ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అనేక దేశాల వ్యూహాల మీద ఆధారపడి ఉంటుంది. అమెరికా, యూరోప్, మరియు రష్యా తీసుకునే ఆర్థిక, వాణిజ్య నిర్ణయాలు గ్లోబల్ మార్కెట్ను ప్రభావితం చేస్తాయి. ట్రంప్-పుతిన్ సమావేశం, జెలెన్స్కీ-యూరోప్ చర్చలు, మరియు ఫెడరల్ రిజర్వ్ రేట్ల తగ్గింపు వంటిపరిణామాలు,దేశాలవ్యూహాల పరస్పర సంబంధాన్ని చూపిస్తాయి.అమెరికా వృద్ధిని ప్రేరేపించే విధానాలు, వాణిజ్య ఒప్పందాలు, మరియు పెట్టుబడుల మద్దతు గ్లోబల్ ఆర్థిక స్థిరతను పెంచుతాయి. యూరోప్ సరళమైన ఇంధన సరఫరా, వాణిజ్య విధానాల స్థిరత్వం ద్వారా, పెట్టుబడిదారులకు నమ్మకాన్ని ఇస్తుంది. రష్యా, ఇంధన సరఫరా మార్గాలు, మరియు ఇతర వాణిజ్య వ్యూహాల ద్వారా, ప్రపంచ మార్కెట్లో కొత్త అవకాశాలు సృష్టిస్తుంది.భారతదేశం ఈ అంతర్జాతీయ పరిస్థితులను సద్వినియోగం చేసుకోవాలి. రష్యా నుండి తక్కువ ఖర్చు ఇంధనం పొందడం, యూరోప్, అమెరికా తో వ్యాపార ఒప్పందాలను విస్తరించడం, పెట్టుబడిదారులకు సౌకర్యాలు కల్పించడం ద్వారా భారత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయవచ్చు.

ఈ విధంగా, భారత్ ఉత్పత్తి, వాణిజ్యం, పెట్టుబడుల రంగాల్లో వేగవంతమైన అభివృద్ధిని సాధించగలదు. అంతర్జాతీయ వ్యూహాలు మరియు భారత వ్యూహాలను సమీకరిస్తే, దేశం అంతర్జాతీయ ఆర్థిక వేదికపై కీలక స్థానాన్ని పొందగలదు. ఇది భవిష్యత్తులో స్థిరమైన ఆర్థిక వృద్ధి, కొత్త ఉద్యోగ అవకాశాలు, పెట్టుబడుల వృద్ధి, మరియు అంతర్జాతీయ గుర్తింపు కోసం దోహదం చేస్తుంది.

# కొత్త తరం జిఎస్టి సవరణలు - సామాన్యులకు ఊరట




- మధ్యతరగతి మన ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం
- వారి జీవన ఖర్చులు తగ్గేలా జిఎస్టి స్లాబ్ల సవరణ
- హెల్త్ ఇన్సూరెన్స్, విద్య, ప్రాథమిక అవసరాలపైకి కౌన్సిల్లో చర్చలు
- దీపావళికి ముందు ఈ సవరణలు అమలు కావచ్చునని ఆశాభావం
- వ్యవసాయ ఉపకరణాలుపై తగ్గింపుకు పలు అవకాశాలు

అశోక్ గుంటుక
9908144099

// ఆగస్టు 15, 2025న ఎర్రకోట వేదికగా దేశాన్ని ఉద్దేశించి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మాట్లాడుతూ, జిఎస్టి (సరుకులు మరియు సేవల పన్ను) భారం తగ్గించేందుకు స్పష్టమైన హామీ ఇచ్చారు. "మధ్యతరగతి మన ఆర్థిక వ్యవస్థకు మూలస్తంభం. వారి జీవన ఖర్చులు తగ్గేలా జిఎస్టి స్లాబ్లను సరి చేయడానికి కౌన్సిల్లో చర్చలు జరుగుతున్నాయి. హెల్త్ ఇనూ ్సరెన్స్, విద్య, ప్రాథమిక అవసరాలపై పన్ను భారాన్ని తగ్గించే నిర్ణయాలను త్వరలో అమలు చేస్తాము. ఈ సవరణలు పేదలు, మధ్యతరగతి, వ్యాపారవే త్తలు, వ్యాపారులకు ప్రయోజనం చేకూరుస్తాయి " అనే భావం తో ప్రకటన చేశారు. తదనుగుణంగా ర్థిక మంత్రిత్వ శాఖ నుంచి వచ్చిన తాజా సూచన లు మరియు GST% కౌన్సిల్ సమావేశాలపై వచ్చిన అప్డేట్లు సామాన్యులలో మరింత ఆశలు రేకెత్తిస్తున్నాయి. ప్రధానమంత్రి మాటల ప్రకారం, దీపావళి కి ముందు ఈ సవరణలు అమలు కావచ్చునని ఆశాభావం వ్యక్తమవు తోంది.ఆగస్టు 20-21 తేదీల్లో జిఎస్టి రేట్ రేషనలై జేషన్ పై గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశం జరగనుంది. ఆ తర్వాత సెప్టెంబర్ 18-19 తేదీల్లో %+ూ% కౌన్సిల్ రెండు రోజుల సమావేశం నిర్వహించి, ఈ సవరణలను ఖరారు చేయవచ్చునని తెలుస్తుంది. ఈ సమావేశాల్లో స్లాబ్ల సరళీకరణ, వర్గీకరణ వివాదాల పరిష్కారం వంటి అంశాలు చర్చకు రానున్నాయి.

**ప్రస్తుత జిఎస్టి స్లాబ్లు -సామాన్యులు ఎందుకు ఇబ్బంది పడుతున్నారు ::** ప్రస్తుతం భారతదేశంలో జిఎస్టి స్లాబ్లు 0%, 5%, 12%, 18%, 28% గా ఉన్నాయి. ఈ స్లాబ్లు సామాన్యుల కుటుంబాలపై ముఖ్యంగా రోజువారీ అవసరాలు, ఆరోగ్యం, విద్య వంటి రంగాల్లో గణనీయమైన ఆర్థిక భారాన్ని మోపుతున్నాయి. ఉదాహరణకు, 5% జిఎస్టి స్లాబ్లో: తాజా ఆహార పదార్థాలు, ట్రాన్స్పోర్ట్ సేవలు వంటివి ఉన్నాయి. అట్లే 12% జిఎస్టి స్లాబ్లో: ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు (ఉదా: ఫ్రూట్ జ్యూస్లు, నట్స్), విద్యా సామగ్రి (పుస్తకాలు, స్టేషనరీ), కొన్ని ఇన్సూరెన్స్ ఉత్పత్తులు, చిన్న గృహోపక రణాలు (ఉదా: మొబైల్స్, అల్మండ్స్) ఉన్నాయి. అదేవిధంగా, 18% జిఎస్టి స్లాబ్లో: హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియమ్లు, ప్రైవేట్ వైద్య పరీక్షలు, పెద్ద గృహోపకరణాలు (ఉదా: ఏసీలు), రెస్టారెంట్ సేవలు, ట్రాక్టర్లు వంటివి మరియు 28% జిఎస్టి స్లాబ్లో: లగ్జరీ గూడ్స్, సిన్ గూడ్స్ (ఉదా: సిగరెట్లు, టొబాకో) ఉన్నాయి. ఉదాహరణకు, సంవత్సరానికి ₹25,000 హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించే కుటుంబం %+ూ% రూపంలో ₹4,500 అదనంగా చెల్లిస్తోంది. అలాగే, నెలకు ₹5,000 విలువైన FMCG (ఫాస్ట్ మూవింగ్ కన్స్యూమర్ గూడ్స్) ఉత్పత్తులు కొనే కుటుంబం సంవత్సరానికి సుమారు ₹7,200 %+ూ% చెల్లిస్తోంది. ముఖ్యంగా పెరుగుతున్న జీవన ఖర్చుల మధ్య ఈ భారం సామాన్యుల బడ్జెట్పై తీవ్ర ప్రభావం చూపుతోంది.

**ఆగస్టు 15 ప్రకటన తర్వాత పెరిగిన ఆశలు మరియు తాజా పరిణామాలు** ప్రధానమంత్రి హామీతో పాటు, ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించిన సవరణ లు సామాన్యులలో కొత్త నమ్మకాన్ని కలిగించాయి. తాజా వివరాల ప్రకారం, GSTను సరళీకరించేందుకు ప్రభుత్వం రెండు ప్రధాన స్లాబ్లు (5% మరియు 18%) మాత్రమే ఉంచాలని ప్రతిపాదించింది. 12% స్లాబ్లోని 99% ఐటెమ్లను 5%కి, 28% స్లాబ్లోని 90% ఐటెమ్లను 18%కి మార్చాలని సూచనలు ఉన్నాయి. సిన్ గూడ్స్ (టొబాకో, సిగరెట్లు) పై 40% ప్రత్యేక రేటు విధించాలని కూడా ప్రతిపాదనలు ఉన్నాయి. ఇది ముఖ్యంగా ఆరోగ్యం, వ్యవసాయం, విద్యా రంగాలకు ఊరటనిచ్చేలా ఉంది.

**ఇప్పటికే చర్చలో ఉన్న ప్రతిపాదనలు:** - హెల్త్ ఇన్సూరెన్స్పై జిఎస్టి ను 18% నుంచి 5%కి తగ్గింపు, ఇది మధ్యతరగతి కుటుంబాలకు గణనీయ-ంమైన ఆదా చేస్తుంది. - ప్రాసెస్డ్ ఆహార పదార్థాలపైజిఎస్టి 12% నుంచి 5%కి తగ్గింపు, దీనివల్ల ఎఫ్ ఎం సిజి ఉత్పత్తుల ధరలు తగ్గుతాయి.
- విద్యా సామగ్రి (పుస్తకాలు, స్టేషనరీ)పై పూర్తి జిఎస్టి మినహాయింపు లేదా 5%కి తగ్గింపు. ఈ మార్పులు అమలైతే, సామాన్యులకు సంవత్స రానికి వేల రూపాయలు ఆదా చేయగలరు.

**సెప్టెంబర్ 2025లో సాధ్యమైన కీలక జిఎస్టి సవరణలు ::** సెప్టెంబర్ జిఎస్టి కౌన్సిల్ సమావేశంలో (సంభావ్య తేదీలు: 18-19) ఈ క్రింది సవరణలు చర్చకు రానున్నాయి:

1. హెల్త్ ఇన్సూరెన్స్: 18% నుంచి 5%కి తగ్గింపు, లైఫ్ ఇన్సూరెన్స్పై కూడా సమానమైన రాయితీ. 2. దీర్ఘకాలిక వ్యాధులకు సంబంధించిన మందులలి జిఎస్టి %ు% మినహాయింపు లేదా 5%కి తగ్గింపు. 3.ప్రైవేట్ వైద్య పరీక్షలు: 18% నుంచి 5%కి తగ్గింపు. 4. ప్రాసెస్డ్ ఆహార పదార్థాలు: 12% నుంచి 5%కి తగ్గింపు, దీనివల్ల ఆహార ధరలు తగ్గుతాయి. 5.విద్యా సామగ్రి: పుస్తకాలు, స్టేషనరీపై పూర్తి మినహాయింపు లేదా మెరిట్ స్లాబ్లో చేరిక. 6. ఇతరాలు: వ్యవసాయ ఉపకరణాలు (ట్రాక్టర్లు)పై తగ్గింపు,

**లగ్జరీ ఐటెమ్లపై 18%కి మార్పు.** ఈ సవరణలు అమలైతే, హెల్త్ ఇన్సూరెన్స్, విద్య, రోజువారీ అవసరాల ఖర్చులు తగ్గడం వల్ల సామాన్య కుటుంబాలు ఆర్థికంగా ఊపిరి పీల్చుకోగలవు. మిగిలిన ఆదాయాన్ని ఇతర అవసరాల కోసం ఖర్చు చేయడం వల్ల మార్కెట్ డిమాండ్ పెరిగి, ఆర్థిక చైతన్యం ఏర్పడుతుంది.

**నిపుణుల విశ్లేషణ ::** ఆర్థిక నిపుణుడు డా. అనిల్ దేవరాజ్ మాటల్లో: "మధ్యతరగతి వినియోగం ఆర్థిక వృద్ధికి కీలకం. %+ూ% సవరణలు తక్షణ ఊరటతో పాటు దీర్ఘకాలిక డిమాండ్ను పెంచుతాయి." అదేవిధంగా, పాలసీ విశ్లేషకురాలు శ్రేయ గుప్తా అభిప్రాయం: "ప్రధానమంత్రి స్పష్టమైన హామీ పాలసీ నిర్ణయ ప్రక్రియలో వేగాన్ని తెస్తుంది. ఇది పేదరిక నిర్మూలనలో కూడా సహాయపడుతుంది." తాజా విశ్లేషణల ప్రకారం, ఈ సవరణలు వ్యాపారాలకు సరళతను తెచ్చి, రిజిస్ట్రేషన్, రిఫండ్లను వేగవంతం చేస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు.

**సామాజిక-ఆర్థిక ప్రభావం :** GST రేట్ల తగ్గింపు వల్ల పేదలు, మధ్యతరగతి వద్ద మిగిలిన ఆదాయం మార్కెట్లోకి తిరిగి ప్రవేశిస్తుంది. దీనివల్ల %ఖీవీజ+%, రిటైల్, హెల్త్కేర్, విద్యా రంగాల్లో డిమాండ్ పెరుగుతుంది. ఫలితంగా, ఉత్పత్తి, ఉద్యోగ అవకాశాలు, పన్ను వసూళ్లు కూడా పెరిగే అవకాశం ఉంది. ప్రధానమంత్రి మాటల ప్రకారం, ముఖ్యంగా పేదలు మరియు మధ్యతరగతికి ఈ సవరణలు 'డబుల్ దీపావళి బోనస్'లా ఉంటాయి, ఏదేమైనా, ప్రధానమంత్రి హామీ మరియు తాజా ప్రతిపాదనలతో సెప్టెంబర్ %+ూ% కౌన్సిల్ సమావేశంపై అంచనాలు గరిష్ట స్థాయికి చేరాయి. రేట్లు తగ్గితే, ఇది సామాన్యులకు ఆర్థిక ఊరటను అందించడమే కాక, దేశ ఆర్థిక స్థిరత్వానికి శక్తివంతమైన ప్రోత్సాహం అవుతుంది.

# ముతూటు మినీ క్యూ1 లాభం 28% పెరుగుదల నమోదు

**₹4,477.66 కోట్ల ఓయుఎంతో ముతూటు మినీ నికర లాభం 28.15% సంవత్సరం వృద్ధి సాధించింది**

ముతూటు మినీ ఫైనాన్షియర్స్ లిమిటెడ్ (ముతూటు యెలోగా ప్రసిద్ధి పొందిన సంస్థ), 2025-26 ఆర్థిక సంవత్సరపు తొలి త్రైమాసికానికి ₹225.72 కోట్ల ఆదాయం, ₹30.14 కోట్ల నికర లాభాన్ని నమోదు చేసింది. ఇది గత ఏడాది ఇదే త్రైమాసికంతో పోల్చితే ఆదాయంలో 21.64%, లాభంలో 28.15% వృద్ధిని సూచిస్తుంది. సంస్థ యొక్క మొత్తం ఓయుఎం ₹4,477.66 కోట్లకు చేరగా, ఇందులో 92.7% అయిన ₹4,153.70 కోట్లు స్వర్ణ ఋణాలే. వ్యవస్థాపక దృష్టితో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలపై దృష్టి పెట్టిన ముతూటు మినీ, తక్కువ సమయంలో తక్షణ ఋణాలు, మొబైల్ యాప్, డిజిటల్ చెల్లింపులతో వినియోగదారులకు మద్దతు అందిస్తోంది. దేశవ్యాప్తంగా 958 బ్రాంచుల ద్వారా 2.5 మిలియన్ కస్టమర్లకు సేవలు అందిస్తోంది. సామాజిక బాధ్యతలో భాగంగా విద్యార్థులకు స్కూల్ కిట్స్, రైతులకు ఆర్థిక మద్దతు, మహిళల కోసం వృత్తిపరమైన శిక్షణ కార్యక్రమాలు కూడా నిర్వహిస్తోంది.ముతూటు మినీ నూతన టెక్నాలజీ ఆధారిత సేవలతో వినియోగదారుల అనుభవాన్ని మరింత మెరుగుపరుస్తోంది. స్వర్ణ ఋణాల కోసం వేచి ఉండాల్సిన అవసరం లేకుండా, మొబైల్ యాప్ ద్వారా ఇంటి వద్ద నుంచే ఋణాలు పొందే సౌకర్యం కల్పించబడింది. అంతేకాక, వేగవంతమైన డిస్బర్స్‌మెంట్, వ్యక్తిగతీకరించిన సేవలు, మరియు నిత్యావసర అవసరాలకు అనుగుణంగా రూపొందించిన సేవల ద్వారా సంస్థ వినియోగదారుల జీవితాల్లో నమ్మకమైన ఆర్థిక భాగస్వామిగా నిలుస్తోంది.

## స్కూట్ ఎయిర్‌లైన్స్ నుంచి కొత్త మార్గాలు, చౌక ధరలు

**రాయ్, ఒకినావా, టోక్యోకు కొత్త విమాన సేవలు ప్రారంభించనుంది**



తక్కువ ధర టికెట్లతో వినియోగదారులకు మరిన్ని ప్రయాణ అవకాశాలు అందించేందుకు ఈ విస్తరణ చేపట్టింది. సింగపూర్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన లో కాస్ట్ క్యారియర్ అయిన స్కూట్ సంస్థ తాజాగా మూడు కొత్త అంతర్జాతీయ రూట్లను ప్రకటించింది. ఈ కొత్త మార్గాల్లో చియాంగ్ రాయ్ (థాయిలాండ్), ఒకినావా, టోక్యో (హనెడ) (జపాన్) ఉన్నాయి. డిసెంబర్ 2025 నుంచి మార్చి 2026 మధ్య ఈ సర్వీసులు ప్రారంభమవుతాయి. చియాంగ్ రాయ్‌కు వారం ఐదు సార్లు ఎంబ్రాయర్ విమానాలతో జనవరి 1, 2026నుంచి సేవలు ఉంటాయి. ఒకినావాకు డిసెంబర్ 15నుంచి వారం మూడు సార్లు, హనెడాకు మార్చి 1నుంచి రోజువారీ సేవలు ప్రారంభమవుతాయి.ప్రతి టికెట్ తక్కువ ధరకు అందుబాటులో ఉంది. చియాంగ్ రాయ్‌కి ఒకవైపు టికెట్ రూ.10,500 నుంచి ప్రారంభమవుతుండగా, ఒకినావా మరియు టోక్యో (హనెడా)కి టికెట్ ధర రూ.17,500 నుంచి ఉంది. ఈ రూట్లన్నీ సింగపూర్ ద్వారా కనెక్టివిటీతో అందుబాటులో ఉండడం వల్ల భారతీయ ప్రయాణికులకు మరింత ప్రయోజనం కలిగేలా ఉంది.కొత్త మార్గాలతో పాటు, ఇప్పటికే ఉన్న గమ్యస్థానాలకు విమానాల సంఖ్యను కూడా పెంచుతున్నారు. బ్యాంకాక్‌కు వారం 39 సార్లు, చియాంగ్ మైకు వారం 14 సార్లు, ఇపోకు వారం 21 సార్లు, టోక్యో (నరిటా), సప్పోరో, జేజు, తైవాన్ వంటి ఉత్తర ఆసియా ప్రాంతాలకు కూడా విమానాల సంఖ్యను పెంచుతున్నారు. ఈ మార్గాలు విస్తరణతో స్కూట్ ఏషియా-పసిఫిక్, మధ్యప్రాచ్యం, యూరప్‌లలో మొత్తం 76 గమ్యస్థానాలకు సేవలు అందించనుంది.స్కూట్ సీఈఓ లెస్లీ తంగ్ మాట్లాడుతూ, "మేము మా నెట్‌వర్క్‌ను విస్తరించడంతో పాటు, భవిష్యత్ సెలవు కాలాల్లో ప్రయాణాలపై పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చేందుకు ఈ కొత్త మార్గాలు, పెరిగిన ఫ్లైట్ ఫ్రీక్వెన్సీలు ఉపయోగపడతాయి" అన్నారు.

## ఇండిగో-ఐడీఎఫ్‌సీ ఫస్ట్ క్రెడిట్ కార్డ్ విడుదల

**ఇండిగో, ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కలిసి ద్వినెట్‌వర్క్ క్రెడిట్ కార్డును ప్రకటించాయి**




ఇండిగో మరియు ఐడీఎఫ్‌సీ ఫస్ట్ బ్యాంక్ కలిసి కొత్త కో-బ్రాండెడ్ క్రెడిట్ కార్డ్‌ను విడుదల చేశాయి. ఇది మాస్టర్‌కార్డ్ మరియు రూపే నెట్‌వర్క్‌లకు చెందిన రెండు కార్డులతో వస్తుంది. ₹4,999 జాయినింగ్ ఫీజుతో లేదా ₹1 లక్ష స్థిర నిధితో ఈ కార్డుకు దరఖాస్తు చేయవచ్చు. ఇందులో ఫ్లైట్ బుకింగ్‌లపై వేగవంతమైన రివార్డ్స్, తక్కువ విదేశీ మారకం రేటు, ప్రయాణ బీమా, ట్రిప్ క్యాన్సిలేషన్ కవర్ వంటి ప్రయోజనాలున్నాయి. ఈ క్రెడిట్ కార్డ్ ద్వారా వినియోగదారులు వారి దైనందిన ఖర్చులతో పాటు ఇండిగో బ్లూచిప్ పాయింట్లను వేగంగా సంపాదించగలుగుతారు. రూపే నెట్‌వర్క్ యుపిఐ లింకింగ్ సౌలభ్యం కలిగి ఉండటంతో సాధారణ కొనుగోళ్లు మరింత సులభతరమవుతాయి. అన్ని శ్రేణుల ప్రయాణికులకు అందుబాటులో ఉండేలా ఈ క్రెడిట్ కార్డ్‌ను రూపకల్పన చేశారు.

## వికలాంగులకు నూతన ఆశ చూపిన నారాయణ సేవా శిబిరం

**హైదరాబాద్‌లో జరిగిన శిబిరంలో 783 మందికి కృత్రిమ కొత్త జీవన విశ్వాసాన్ని నింపింది**



హైదరాబాద్ చంపాపేట మినర్వా గార్డెన్స్‌లో నారాయణ సేవా సంస్థాన్ నిర్వహించిన శిబిరంలో, తెలంగాణ, ఏపీ, మహారాష్ట్రల నుండి వచ్చిన 783 వికలాంగులకు 851 కృత్రిమ అవయవాలు, కాలిపర్లు ఉచితంగా అందించబడ్డాయి. వీటి ద్వారా లబ్ధిదారులు స్వావలంబన పట్ల నూతన ప్రయాణాన్ని ప్రారంభించారు. ఈ శిబిరాన్ని పూజ్య లలిత్‌ప్రభ్ సాగర్ జీ మహారాజ్ మరియు భక్తిరత్న సురీశ్వర్ జీ మహారాజ్ ఆశీస్సులతో ప్రారంభించారు. వారు మాట్లాడుతూ, శారీరకంగా మాత్రమే కాకుండా మానసికంగా కూడా వికలాంగులకు ఉద్దీపన ఇచ్చే సేవలు చేస్తున్న నారాయణ సేవా సంస్థాన్‌ను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జెసిఐ, పిరమిడ్ ఇన్స్టిట్యూట్, ఖుషి, కాగ్నిజెంట్ వంటి సంస్థల ప్రతినిధులు, పలువురు అతిథులు పాల్గొన్నారు. లబ్ధిదారులు కృత్రిమ అవయవాలతో గర్వంగా పరేడ్ చేశారు. వైద్యుల తరం శిక్షణతో పాటు, క్రీడలలో పాల్గొనడంతో వారికి కొత్త స్ఫూర్తి లభించింది. 1985లో స్థాపించబడిన నారాయణ సేవా సంస్థాన్ ఇప్పటివరకు 40,000 కంటే ఎక్కువ కృత్రిమ అవయవాలను ఉచితంగా అందించి, పద్మశ్రీతో పాటు ఇతర జాతీయ పురస్కారాలు పొందింది.

## హైదరాబాద్‌లో మోన్‌స్ట్రా ఎలక్ట్రిక్ ఈ-ఎస్సీవీ డీలర్షిప్ ప్రారంభం

**ఎలక్ట్రిక్ కమర్షియల్ వాహనాల డీలర్షిప్ ప్రారంభం**



మురుగప్పా గ్రూప్‌కు చెందిన మోన్‌స్ట్రా ఎలక్ట్రిక్, హైదరాబాద్‌లో తన తొలి ఎక్స్‌క్లూజివ్ ఈ-ఎస్సీవీ (ఇలెక్ట్రిక్ చిన్న వాణిజ్య వాహనం) డీలర్షిప్‌ను శ్రీరామ్ హర్షా భాగస్వామ్యంతో ప్రారంభించింది. ఈ డీలర్షిప్‌లో విస్తృతంగా సమర్థవంతమైన లోడ్ మేనేజ్‌మెంట్‌కు అనుకూలంగా రూపొందించిన 'ఈవియేటర్' వాహనం అందుబాటులో ఉంటుంది. ఇది అధిక శక్తి సామర్థ్యం, ఇంటెలిజెంట్ టెలిమాటిక్స్ మరియు తక్కువ నిర్వహణ వ్యయంతో మార్కెట్‌లో ప్రత్యేక స్థానాన్ని పొందుతోంది. ఈ ప్రారంభ కార్యక్రమంలో టీఐ క్లీన్ మొబిలిటీ చైర్మన్ అరుణ్ మురుగప్పన్, ఎండీ జలాజ్ గుప్తా, టీవోల్ట్ ఈవి సీఈఓ సాజు నాయర్, హర్షా గ్రూప్ చైర్మన్ హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ వాణిజ్యంగా వేగంగా ఎదుగుతున్న నగరం కావడంతో, ఈ డీలర్షిప్ స్థానిక లాజిస్టిక్ మరియు ఫ్లీట్ అవసరాలను తీర్చేందుకు కీలకంగా నిలవనుంది. 245 కిలోమీటర్ల సర్టిఫైడ్ రేంజ్, 300Nm టార్క్, 7 ఏళ్ల వారంటీతో ఈవియేటర్ వాణిజ్య ఈవీ విప్లవానికి మార్గం వేస్తోంది.

## నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లాభం రూ.264 కోట్లకు పెరుగుదల

**19% వృద్ధితో రూ.264 కోట్ల నికర లాభం నమోదు చేసింది**

నువామా వెల్త్ మేనేజ్‌మెంట్ లిమిటెడ్, జూన్ 30, 2025తో ముగిసిన తొలి త్రైమాసికానికి రూ.770 కోట్ల ఆదాయాన్ని, రూ.264 కోట్ల పిఏటి (నికర లాభం)ను నమోదు చేసింది. కంపెనీ మొత్తం క్లయింట్ ఆస్తులు రూ.4.6 లక్షల కోట్లకు చేరగా, సంవత్సరాంతర ఆధారంగా 19% వృద్ధిని సాధించాయి. వెల్త్ మేనేజ్‌మెంట్, ఆసెట్ మేనేజ్‌మెంట్, మరియు ఆసెట్ సర్వీసెస్ విభాగాల్లో మద్దతుతో నువామా సంస్థ స్థిరమైన వృద్ధిని కొనసాగించింది. నువామా ప్రైవేట్ విభాగంలో రూ.155 కోట్ల ఆదాయం, రూ.48 కోట్ల లాభంతో 19% సంవత్సరం వృద్ధి నమోదైంది. ఆసెట్ మేనేజ్‌మెంట్ విభాగంలో రూ.11,810 కోట్ల ఓయుఎం తో 54% సంవత్సరం వృద్ధి నమోదు కాగా, పబ్లిక్ మార్కెట్లలో 93% వృద్ధి కనిపించింది. ఆసెట్ సర్వీసెస్ ఆదాయం 46% పెరిగింది, కానీ క్యాపిటల్ మార్కెట్లలో 10% తగ్గింది. సంస్థ గవర్నెన్స్ మరియు మల్టీ-ప్రోడక్ట్ వ్యూహాలతో స్థిరమైన, దీర్ఘకాల వృద్ధిని లక్ష్యంగా పెట్టుకుంది.

# భారీ లాభాల్లో సూచీలు..

**జీఎస్టీ తగ్గింపుపై మోదీ ప్రకటనకు స్టాక్ మార్కెట్లు ఫుల్ జోష్**



దేశీయ మార్కెట్లు ఈ వారాన్ని భారీ లాభాల్లో ప్రారంభించాయి . అంతర్జాతీయంగా మిశ్రమ సంకేతాలు ఉన్నప్పటికీ.. సోమవారం మన సూచీలు దూసుకెళ్తున్నాయి. ఉదయం 9.34 గంటల సమయంలో సెన్సెక్స్ 1107 పాయింట్ల లాభంతో 81,704 వద్ద ఉంది. నిఫ్టీ 361 పాయింట్లు పుంజుకొని 24,999 వద్ద ట్రేడవుతోంది. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 87.47గా ఉంది.

ఏ షేర్లు ఎలా..?

హీరో మోటార్‌కార్ప్, మారుతీ సుజుకీ, బజాజ్ ఫైనాన్స్, బజాజ్ ఆటో, ఎంఅండ్ఎం షేర్లు లాభాల్లో ఉన్నాయి. హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, లార్సెన్, డాక్టర్ రెడ్డీస్ ల్యాబ్స్, ఓఎన్‌జీసీ, టీసీఎస్ స్టాక్స్ నష్టాల్లో కదలాడుతున్నాయి. దీపావళి కల్లా జీఎస్‌టీ భారాన్ని బాగా తగ్గిస్తామంటూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేసిన ప్రకటన స్టాక్‌మార్కెట్లకు కొత్త ఉత్సాహాన్నిచ్చింది. మన దేశ రేటింగ్‌ను 'బీబీబీ-' నుంచి 'బీబీబీ'కి ఎస్ అండ్ పీ గ్లోబల్ రేటింగ్స్ సవరించడం సానుకూలంగా మారింది. ఇక, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్‌ల మధ్య జరిగిన చర్చల సారాంశం వెల్లడికాకున్నా. సానుకూలంగా ముగిశాయని ఇరువర్గాలు ప్రకటించాయి. ఈ చర్చల వల్ల రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తోన్న భారత్‌కు అమెరికా సుంకాల విషయంలో ఊరట లభించవచ్చేమోనన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.

జీఎస్టీపై మోదీ ప్రకటన..

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేసిన ప్రసంగంలో మోదీ మాట్లాడుతూ జీఎస్టీ సంస్కరణల గురించి ఓ ప్రకటన చేశారు. జీఎస్‌టీ సంస్కరణలకు సంబంధించిన ముసాయిదాను రాష్ట్రాలకు కేంద్రం పంపించిందని, దీనికి అన్ని రాష్ట్రాలు సహకరిస్తాయని ఆశిస్తున్నామని చెప్పారు. ఈ ప్రతిపాదిత రెండు శ్లాబుల విధానాన్ని జీఎస్టీ మండలి ఆమోదిస్తే, ప్రస్తుతం ఉన్న నాలుగు శ్లాబుల్లో 12, 28 శాతం శ్లాబులు తొలగిపోనున్నాయి. 5%, 18% శ్లాబులు మాత్రమే ఉండనున్నాయి. ఇది 'గేమ్ ఛేంజర్' సంస్కరణగా మిగిలిపోతుందని నిపుణులు భావిస్తున్నారు. ఇవి ఆమోదం పొందితే.. ఆటో, సిమెంట్ రంగాలకు లాభదాయంగా మారనుంది. ప్రస్తుతం ఈ రంగాలపై 28 శాతం జీఎస్టీ ఉంది.

ఈ సంస్కరణల వల్ల ఇన్సూరెన్స్ కంపెనీలకు కూడా ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. దీపావళికి జీఎస్టీ రేట్లు తగ్గితే, అందుబాటు ధరలో కార్లు వినియోగదార్లను మరింత ఆకర్షిస్తాయని నిపుణులు అంచనా వేస్తున్నారు. పండగ ఉత్సాహానికి ఇది మరింత ఉపకరించనుంది. ప్రస్తుత జీఎస్టీ విధానంలో ఇంజిన్ సామర్థ్యం, వాహన పరిమాణానికి సంబంధించిన వర్గీకరణ వివాదాలను కొత్త పన్ను రేట్ల ప్రతిపాదన పరిష్కరిస్తుందని ఆశిస్తున్నారు. ఈ అంచనాలు నేటి ట్రేడింగ్‌లో మార్కెట్లకు ఫుల్ జోష్ ఇచ్చాయి.

# దుబాయ్ సమ్మర్ సర్ప్రైజెస్: ఆడితే ఆట, షాపింగ్‌కి ఆఫర్లు

**66 రోజుల పాటు వినోదం, షాపింగ్, స్టే డీల్స్, పిల్లల క్యాంపులు, ప్రత్యేక ఆఫర్లు, బహుమతులతో నగరం సందడి.**



పాటు జరగనున్న దుబాయ్ సమ్మర్ సర్ప్రైజెస్ 2025 వేడుకలు షాపింగ్, వినోదం, కుటుంబంతో సరదా సమయం కోసం ఉత్తమ గమ్యంగా మారాయి. గ్రాండ్ సమ్మర్ సేల్‌తో భారీ డిస్కౌంట్లు, క్యాష్‌బ్యాక్‌లు, బహుమతులు ఆకట్టుకుంటున్నాయి. ఈ ఏడాది జూన్ 27 నుంచి ఆగస్టు 31 వరకు జరిగే దుబాయ్ సమ్మర్ సర్ప్రైజెస్ 2025, అన్ని వయస్సులవారికీ ఆకర్షణీయంగా ఉండేలా వినోదంతో పాటు అనేక అనుభవాలను అందిస్తోంది. ఇందులో భాగంగా జూలై 18 నుంచి ఆగస్టు 10 వరకు జరగనున్న గ్రాండ్ దుబాయ్ సమ్మర్ సేల్ ద్వారా నగరవ్యాప్తంగా 3,000కి పైగా స్టోర్లు, 800 బ్రాండ్లపై 90 శాతం వరకు డిస్కౌంట్లు లభిస్తున్నాయి. బాలల కోసం ప్రత్యేక క్యాంపులు, ఎడ్యుటైన్‌మెంట్ ప్రోగ్రాములు, థియేటర్, స్నో అడ్వెంచర్స్, సైన్స్, ప్రకృతి అంశాలపై ఆధారిత శిబిరాలు ఏర్పాటు చేశారు. స్కైపూల్‌లో వాటర్ యోగా, ఐస్ బాత్‌లు, మైండ్‌ఫుల్ ప్యాడిల్, ఫ్లోటింగ్ సౌండ్ హీలింగ్ వంటి విలక్షణ వెల్నెస్ అనుభవాలు సందర్శకులకు కొత్త ఉత్సాహాన్ని ఇస్తున్నాయి. ప్రేమికులు, కుటుంబాలు, యాదృచ్ఛిక ప్రయాణికుల కోసం థీమ్ పార్కులు, హై స్పీడ్ రైడ్స్, సంస్కృతిక ప్రదర్శనలు వంటి అనేక ఆకర్షణలు అందుబాటులో ఉన్నాయి. ఎయా, దుబాయ్ ఫ్రేమ్, ఎక్స్‌పో సిటీ వంటి ప్రదేశాల్లో సెన్సరీ అనుభవాలు అందుబాటులో ఉన్నాయి.

ఫుడ్ లవర్స్ కోసం ప్రత్యేకమైన రెస్టారెంట్లు, హెూటల్ డీల్స్‌తో కూడిన స్టేకేషన్ ఆఫర్లు %ఙూా%ను మరింత ఆకర్షణీయంగా చేస్తున్నాయి. పలు హెూటళ్లలో 25 శాతం డిస్కౌంట్‌తో పాటు స్పా ట్రీట్మెంట్స్, డైనింగ్ ఆఫర్లు, ఫ్యామిలీ ప్యాకేజీలు అందుబాటులో ఉన్నాయి. షాపింగ్‌లో బంపర్ బహుమతులు, కార్లు, లక్షల్లో క్యాష్ ప్రైజుల లక్కీ డ్రాలు ఈ వేడుకకు మరింత రుచిచేసే తేనె చినుకు లాంటివి.

## టాటా, అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్‌తో ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ ఫౌండేషన్ భాగస్వామ్యం

**సంజీవని కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్, అస్సాంలలో కేన్సర్ గుర్తింపు, చికిత్సకు మద్దతు**




తిరుపతి, ఆగస్టు 13, 2025: 'సంజీవని-యునైటెడ్ ఎగైనెస్ట్ కేన్సర్' అనే తమ సీఎస్ఆర్ కార్యక్రమంలో భాగంగా రెండు కేన్సర్ చికిత్స సంస్థలైన టాటా కేన్సర్ కేర్ ఫౌండేషన్ (టీసీసీఎఫ్), అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్ (ఏసీసీఎఫ్)లతో ఫెడరల్ బ్యాంక్ ఎంఓయూ కుదుర్చుకుంది. ఆయా ప్రాంతాల్లో బెనిఫిషియరీ సపోర్ట్ ఫండ్ (బీఎస్ఎఫ్)ను బలోపేతం చేసేందుకు ముందుకొచ్చింది. అస్సాం ప్రభుత్వంతో కలిసి టాటా ట్రస్టులు నెలకొల్పినదే ఏసీసీఎఫ్ కాగా, టీసీసీఎఫ్ అనేది టాటా ట్రస్టుల సొంత సంస్థ. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో కేన్సర్ చికిత్స కార్యక్రమాలను వేగవంతం చేయడానికి దీన్ని నెలకొల్పారు.

ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ మెమోరియల్ ఫౌండేషన్, టీసీసీఎఫ్‌ల మధ్య ఎంఓయూ మార్పిడి కార్యక్రమం ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో గల శ్రీ వేంకటేశ్వర ఇన్స్టిట్యూట్ ఆఫ్ కేన్సర్ కేర్ అండ్ అడ్వాన్స్‌డ్ రీసెర్చ్ (ఎస్వీఐసీసీఏఆర్)లో జరిగింది. అలాగే అస్సాంలోని అస్సామిన్ బార్‌పేట, కచర్, డిబ్రుగఢ్, కర్బీ ఆంగ్‌లాంగ్, కోక్రఝార్, దర్రాంగ్, తేజ్‌పూర్, జోర్హాట్, లఖింపూర్, కామరూప్(ఎం) జిల్లాల్లో కేన్స్ ఆస్పత్రుల కోసం ఏసీసీఎఫ్‌తో ఎంఓయూ కుదుర్చుకున్నారు. త్వరలోనే తీన్‌సుకియా, శివసాగర్, గోల్‌ఘాట్, నలాబ్రి, ధుబ్రి, నాగావ్, గోల్‌పారా ప్రాంతాల్లో కొత్తగా ఏర్పాటుచేసే యూనిట్లలో కూడా ఈ నిధులను ఉపయోగిస్తారు.

ఈ ప్రాజెక్టు ద్వారా.. కేన్సర్ గుర్తింపు పరీక్షలు, చికిత్స సేవలు అవసరమై, ఈ కేంద్రాలకు వచ్చే బాధతులకు ఆర్థిక సాయం అందిస్తారు. మెరుగైన ఫలితాల కోసం త్వరగా కేన్సర్‌ను గుర్తించడం, వెంటనే చికిత్స ప్రారంభించడం, అలాగే చికిత్సను మధ్యలోనే ఆపేయకుండా చూడడం ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యాలు.

ఈ సందర్భంగా ఫెడరల్ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్, సీఎఫ్ఓ వి.వెంకటరామన్ మాట్లాడుతూ, "జీవితాలను కాపాడితే జీవనభృతిని కాపాడినట్లే అవుతుందన్నది ఫెడరల్ బ్యాంక్ నమ్మకం. అందుకే ఫెడరల్ బ్యాంక్ హార్మిస్ మెమోరియల్ ఫౌండేషన్ ద్వారా కేవలం బ్యాంకింగ్ మాత్రమే కాక ఇతర సేవలూ అందిస్తున్నాం. టాటా కేన్సర్ కేర్ ఫౌండేషన్, అస్సాం కేన్సర్ కేర్ ఫౌండేషన్‌లతో చేతులు కలపడం ద్వారా కేన్సర్ అంటే భయపడేవారిని బలోపేతం చేయడానికి సాయం చేయగలమని ఆశిస్తున్నాం. ముఖ్యంగా వారి ఆర్థిక భారాన్ని కొంతవరకు తగ్గించి, రోగులకు.. సమయోచిత చికిత్సకు మధ్య వారధిలా నిలుస్తాం" అని తెలిపారు.

టీసీసీఎఫ్ సీఎఫ్ఓ కుమార్ నందుల మాట్లాడుతూ, "అర్థవంతమైన ఈ భాగస్వామ్యం ద్వారా కేన్సర్ చికిత్సకు సాయం చేసేందుకు ముందుకొచ్చిన ఫెడరల్ బ్యాంకుకు మేం ఎంతో కృతజ్ఞులుగా ఉంటాం. సమయానికి కేన్సర్ గుర్గింపు, చికిత్సలు చేయించుకునే విషయంలో ఆర్థిక కష్టాలు ఎంత పెద్ద అడ్డంకిగా మారుతాయో టీసీసీఎఫ్‌లో మేం స్వయంగా చాలాసార్లు చూశాం. ఎస్వీఐసీసీఏఆర్‌లో కేన్సర్ చికిత్సకు వచ్చేవారికి ఇవ్వగలిగే బెనిఫిషియరీ సపోర్ట్ ఫండ్ వల్ల.. ఇక వారు ఆర్థిక సమస్యల కారణంగా చికిత్సను ఆలస్యం చేయడం లేదా పూర్తిగా మానేయాల్సిన పరిస్థితులు ఉండబోవు. మేమంతా కలిసి కేవలం వైద్యపరమైన మద్దతు ఇవ్వడం మాత్రమే కాదు, కేన్సర్ రోగుల్లోను, వారి కుటుంబాల్లో కూడా దాంతో పోరాడగలిగే ధైర్యం, ఆశ కూడా పునరుద్ధరిస్తున్నాం" అని చెప్పారు.

ఏసీసీఎఫ్ సీఓఓ డాక్టర్ (మేజర్ జనరల్) జై ప్రకాష్ ప్రసాద్ మాట్లాడుతూ, "ఫెడరల్ బ్యాంకుతో అనుబంధం అనేది అస్సాంలోని మారుమూల జిల్లాల్లో కేన్సర్ చికిత్స విషయంలో ఒక గణనీయమైన ముందడుగు అవుతుంది. మా రోగుల్లో చాలామంది గ్రామాల నుంచి చికిత్సా కేంద్రాలకు రావడానికి వందల కిలోమీటర్లు ప్రయాణించాలి. దీంతో ఈ ప్రయాణ ఖర్చులు, నివాస ఖర్చులే భరించలేక ఇబ్బంది పడతారు. ఈ ఫండ్ ద్వారా ఫెడరల్ బ్యాంక్ అందిస్తున్న మద్దతుతో ఈ అడ్డంకులను వాళ్లు అధిగమించగలరు. ఇక ఆర్థికపరంగా గానీ, భౌగోళికంగా గానీ ఉండే సమస్యలు రోగుల ప్రాణాలు కాపాడే కేన్సర్ చికిత్సకు అడ్డం కాబోవని చెప్పగలం. అస్సాం రాష్ట్రవ్యాప్తంగా నాణ్యమైన కేన్సర్ చికిత్స అందరికీ అందుబాటులో ఉండేందుకు మేం కలిసి పనిచేస్తాం" అని ఆశాభావం వ్యక్తంచేశారు.

సరైన సమయానికి గుర్తించి, నిరంతర చికిత్స అందించడం ద్వారా కేన్సర్ బాధితులు కోలుకునే రేటు పెంచడం, చికిత్స డ్రాపౌట్లను తగ్గించడం, రోగుల జీవన నాణ్యతను పెంచడం సాధ్యమవుతుంది. త్వరగా గుర్తించి చికిత్స చేయడం ద్వారా దీర్ఘకాలంలో అయ్యే ఖర్చులను తగ్గించడం లాంటి ప్రయోజనాలు కూడా ఈ కార్యక్రమం వల్ల దక్కుతాయి.

వ్యక్తుల ఆత్మగౌరవం, అలాగే జాతీయాభివృద్ధికి ఆరోగ్యం అనేది అత్యంత కీలకం అని ఫెడరల్ బ్యాంక్ గుర్తించింది. అందుకే తన సీఎస్ఆర్ కార్యక్రమం అయిన సంజీవని-యునైటెడ్ ఎగైనెస్ట్ కేన్సర్ ద్వారా నెట్‌వర్క్ 18 భాగస్వామ్యంతో స్థానిక అవసరాలు తీరుస్తుంది. దాతోపాటు ఎప్పటికప్పుడు తగిన ఫీడ్‌బ్యాక్ తీసుకుని, భాగస్వాములతో నిరంతరం సంప్రదిస్తుంటుంది.

## సితారే గోల్డ్ & డైమండ్స్ షోరూం ఆరంభించిన సంయుక్త మీనన్

**ఆధునిక సొగసులకు సాంప్రదాయ నైపుణ్యం మేళవింపులు**



హైదరాబాద్ : సితారే గోల్డ్ & డైమండ్స్ హైదరాబాద్ - చందనగర్‌లో తన మొదటి షోరూమ్‌ను ఘనంగా ప్రారంభించింది, బంగారం, వజ్రాలు, ప్లాటినం, అన్‌కట్, మరియు విలువైన రత్నాభరణాల విస్తృత శ్రేణి ఇక్కడ లభిస్తుంది. సాంప్రదాయ నైపుణ్యాన్ని ఆధునిక సొగసుతో మేళవించి రూపొందించిన సితారే, నాణ్యత, వైవిధ్యం మరియు ప్రపంచస్థాయి సేవలకు హామీ ఇస్తోంది. సినీ నటి సంయుక్త మీనన్ ముఖ్య అతిథిగా ఈ ప్రారంభోత్సవానికి హాజరుకాగా గౌరవ అతిథులుగా శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ, చందనగర్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మరియు ప్రభాకర్ రావులు హాజరయ్యారు.సితారే గోల్డ్ & డైమండ్స్ తరపున సీఈఓ మోహమ్మద్ అలీ, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు రదీష్ కుమార్ మరియు షిహాబ్ ఈ వేడుకలో పాల్గొన్నారు.ద

## అక్రమ పొగాకు వ్యాపారాన్ని అరికట్టడదాం

**వివిధ రంగాల సహకారం మరియు సాంకేతిక ఆధారిత ట్రాకింగ్ కోసం నిపుణుల పిలుపు-ముప్పును ఎదుర్కోవడానికి సరిహద్దులు, అడ్డంకులను దాటే వ్యూహాలు' -ఉత్పత్తులు పన్ను, నాణ్యత నియంత్రణను తప్పించుకుంటున్న అక్రమ సిగార్**



'ఆగ్నేయాసియాలో అక్రమ వాణిజ్యాన్ని ఎదుర్కోవడం: ముప్పును ఎదుర్కోవడానికి సరిహద్దులు, అడ్డంకులను దాటే వ్యూహాలు' పేరిట మనీలాలో ఇటీవల నిర్వహించిన శిఖరాగ్ర సమావేశంలో, ఆగ్నేయాసియా నిపుణులు అక్రమ పొగాకు వ్యాపారంతో వృద్ధి చెందుతున్న ముప్పును చాటి చెప్పారు- ఇది భారతదేశంతో పాటు ఆగ్నేయాసియాలో ప్రజారోగ్య వ్యవస్థలను బలహీనపరిచే, ప్రభుత్వ ఆదాయాలను హరించే సవాలు. స్థోమత అంతరాలు, పన్ను అసమానతలు, బలహీనమైన జారీ వ్యవస్థకు ఆజ్యం పోసిన అక్రమ పొగాకు మార్కెట్ వేగంగా విస్తరిస్తోంది. ప్రపంచవ్యాప్తంగా, ఏటా 500 బిలియన్ల అక్రమ సిగరెట్లు వినియోగిస్తున్నారని అంచనా. ఇది మొత్తం పొగాకు వినియోగంలో 14-15% ప్రాతినిధ్యం వహిస్తుంది. ఈ ఉత్పత్తులు పన్ను, నాణ్యత నియంత్రణను తప్పించుకుంటాయి. ఫలితంగా గణనీయమైన ఆర్థిక నష్టాలు, అధిక ఆరోగ్య ప్రమాదాలు సంభవిస్తాయి. ఈ సమస్య స్థాయి ఎలా వృద్ధి చెందుతుందో ఫిలిప్పీన్ టొబాకో ఇన్‌స్టిట్యూట్ అధ్యక్షుడు జెరిఖో నోగ్రేల్స్ వివరిస్తూ, "ఫిలిప్పీన్స్‌లో, ఐదు సిగరెట్లలో ఒకటి చట్టవిరుద్ధమైనది. మహమ్మారి అనంతరం ఈ సంఖ్య గణనీయంగా పెరిగింది. అయినప్పటికీ ప్రభుత్వాలు తరచుగా, కొన్నిసార్లు వేర్వేరు ఇబ్బందులతో ఈ సమస్యను చర్చించకుండానే తప్పించుకుంటున్నాయి. చట్టపరమైన ఎగుమతులు ఇతర చోట్ల అక్రమ దిగుమతులకు అవకాశాన్ని కల్పిస్తాయి. కనుక, మనకు నిజమైన పరిష్కారాలు కావాలంటే, అక్రమ వాణిజ్యం ఉనికిపై నిజాయితీగలతో కూడిన విధానపరమైన చర్చను సాధారణీకరించాలి" అని సూచించారు.



ఈ కార్యక్రమంలో భాగంగా, ఫిలిప్ మోరిస్ ఇంటర్నేషనల్ అక్రమ వాణిజ్య నివారణ విభాగాధిపతి రోడ్నీ వాన్ దూరెన్ మాట్లాడుతూ, "అక్రమ పొగాకు ఆర్థిక సమస్య మాత్రమే కాదు, ఆరోగ్యానికీ ప్రమాదకరం. నకిలీ సిగరెట్లలో నియంత్రిత ఉత్పత్తుల కన్నా 160% ఎక్కువ తారు, 133% ఎక్కువ కార్బన్ మోనాక్సైడ్ ఉన్నట్లు గుర్తించారు. భారతదేశంలో, దాదాపు 120 మిలియన్ల మంది సిగరెట్లు తాగుతుండగా, దాదాపు నలుగురిలో ఒకరు అక్రమ దిగుమతితో అందుబాటులోకి వచ్చిన వాటిని వినియోగిస్తున్నారు. దీనితో 12,000%-%13,000 కోట్ల ) వార్షిక ఎక్సైజ్ నష్టాలు వాటిల్లుతున్నాయని పరిశ్రమ అంచనాలు సూచించాయి" అని తెలిపారు. ఈ క్రమబద్ధీకరించని ఉత్పత్తుల స్థోమత, ముఖ్యంగా తక్కువ-ఆదాయ, సరిహద్దు ప్రాంతాలలో, స్థిరమైన డిమాండ్‌ను నడిపిస్తుంది. కొన్ని సందర్భాల్లో, నియంత్రిత, తక్కువ హానికరమైన ప్రత్యామ్నాయాలు లేకపోవడం లేదా నిషేధించడం అనుకోకుండా వినియోగదారులను బ్లాక్ మార్కెట్ ఉత్పత్తుల వైపు ఆకర్షితులను చేసింది. ఇది ప్రాంతీయ డైనమిక్స్ జారీని మరింత క్లిష్టతరం చేస్తాయి. అక్రమ ఉత్పత్తులు తరచూ ఒక అధికార పరిధిలో చట్టబద్ధంగా ఉద్భవించి, ఆపై మరొక అధికార పరిధిలోకి అక్రమంగా రవాణా చేయబడతాయి.

## యామహా నుంచి వినాయక చవితి ప్రత్యేక ఆఫర్లు ప్రారంభం

**వినాయక చవితి సందర్భంగా యామహా ప్రత్యేక డిస్కౌంట్లు**




వినాయక చవితి పండుగను పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణలో యామహా మోటార్స్ వినియోగదారుల కోసం ప్రత్యేక ఆఫర్లను ప్రకటించింది. హైబ్రిడ్ స్కూటర్లపై ధర తగ్గింపుతో పాటు మోటార్‌సైకిళ్లపై తక్కువ డౌన్‌పేమెంట్‌తో పొందుపరిచిన ఫైనాన్స్ స్కీంలు ఈ పండుగ ఆఫర్లలో భాగం.రే జెడ్ఆర్ 125 ఎఫ్ఐ హైబ్రిడ్, రే జెడ్ఆర్ స్ట్రీట్ ర్యాలీ స్కూటర్లపై రూ.10,010 విలువైన ధర తగ్గింపు లభించనుంది. హైబ్రిడ్ స్కూటర్లపై రూ.4,999 డౌన్‌పేమెంట్‌తో మొదలయ్యే ఆఫర్లు, ఎఫ్‌జెడ్ మోటార్‌సైకిళ్లపై రూ.7,999 డౌన్‌పేమెంట్ ప్రారంభ ధరతో అందుబాటులో ఉన్నాయి.ఆర్ఎ15, ఎంటీ-15 మోడళ్లపై కూడా తక్కువ డౌన్‌పేమెంట్‌తో ఆకర్షణీయమైన వడ్డీ రేట్లతో ఆఫర్లు ఉన్నాయి. ఆర్ఎ15 ను రూ.19,999, ఎంటీ-15 ను రూ.14,999 డౌన్‌పేమెంట్‌తో కొనుగోలు చేయొచ్చు. ఈ ఆఫర్లు వినియోగదారులకు శ్రేష్ఠమైన ధరల ప్రయోజనాన్ని అందిస్తాయి.ఇంకా యామహా వారి తయారీట్కన అన్ని మోటార్‌సైకిళ్లు మరియు స్కూటర్లపై 10 సంవత్సరాల టోటల్ వారంటీ అందిస్తోంది. ఇందులో 2 ఏళ్ల స్టాండర్డ్ వారంటీతో పాటు 8 ఏళ్ల ఎక్స్‌టెండెడ్ వారంటీ లభిస్తుంది. హైబ్రిడ్ స్కూటర్లకు 1,00,000 కిలోమీటర్లు, మోటార్‌సైకిళ్లకు 1,25,000 కిలోమీటర్ల వారంటీ కవరేజ్ ఉంటుంది. వినాయక చవితి సందర్భంగా ఈ అవకాశం వినియోగించుకోవాలని కంపెనీ సూచిస్తోంది.

## క్యూఎంఎస్ మెడికల్ ప్రాఫిట్ 31.65% పెరుగుదల నమోదు

క్యూఎంఎస్ మెడికల్ అలైడ్ సర్వీసెస్ కంపెనీ 2025%-%26 ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో తన నికర లాభాన్ని 31.65 శాతం పెంచుకొని రూ.3.15 కోట్లకు చేర్చింది. గత ఏడాది ఇదే కాలంలో ఇది రూ.2.39 కోట్లు మాత్రమే. ఆసుపత్రులకు సరఫరా విభాగంలో కొత్తగా ప్రవేశించడంతో ఈ వృద్ధికి బలమైంది.కంపెనీ ఏకీకృత ఆదాయం 54.61 శాతం పెరిగి రూ.46.81 కోట్లకు చేరింది, గతేడాది ఇదే త్రైమాసికంలో ఇది రూ.30.47 కోట్లు. ఇదే సమయంలో ఈబిట్డా 34.09 శాతం పెరిగి రూ.4.48 కోట్లకు చేరింది. వ్యాపారంలో తాజా వృద్ధికి "సారథి హెల్త్‌కేర్"లో 51 శాతం వాటాను కొనుగోలు చేయడం కూడా ప్రభావితం చేసింది.సారథి హెల్త్‌కేర్‌తో భాగస్వామ్యం ద్వారా రోగి నిర్వహణ సేవల్లో కంపెనీకి మంచి లాభాలు లభించాయి.

# బిర్లా పెయింట్స్ కు విక్కీ కౌశల్ - రష్మిక ప్రచారం

**తాజా క్యాంపెయిన్ - 'బిర్లా ఓపస్ అష్యూరెన్స్' -ప్రస్తుత ఉత్పత్తి వారంటీకి అదనంగా పూర్తి హామీ-మా ఉత్పత్తుల అసాధారణ నాణ్యత, పనితీరుపై నమ్మకం**

అలంకార పెయింట్స్ రంగంలో పొందిన గణనీయమైన గుర్తింపునకు అనుగుణంగా, ఆదిత్య బిర్లా గ్రూప్ గ్రాసిమ్ ఇండస్ట్రీస్‌కు చెందిన బిర్లా ఓపస్ పెయింట్స్, తన తాజా క్యాంపెయిన్- 'బిర్లా ఓపస్ అష్యూరెన్స్' విడుదల చేశామని వెల్లడించింది. భారతీయ పెయింట్ పరిశ్రమలో వినూత్న హామీగా, ఈ ప్రయత్నం ద్వారా, బిర్లా ఓపస్ పెయింట్స్ తన అధునాతన ఉత్పత్తి నాణ్యతపై, అసాధారణమైన వినియోగదారుని సంతృప్తి పట్ల తన నిబద్ధతపై అచంచల విశ్వాసాన్ని చాటి చెబుతుంది.

బ్రాండ్ చిత్రాలు ప్రత్యేకమైన 'బిర్లా ఓపస్ అష్యూరెన్స్' ప్రతిపాదనను ఆకర్షణీయమైన రీతిలో హైలైట్ చేస్తాయి. ఇక్కడ బిర్లా ఓపస్ పెయింట్స్ పెయింటింగ్ సేవను పూర్తిగా ఉచితంగా తిరిగి అందించేందుకు కట్టుబడి ఉంటుంది. ఒక ఏడాది రీ-పెయింటింగ్ వారంటీని అన్ని వాతావరణ పరిస్థితులను కవర్ చేసేలా ఆలోచనాత్మకంగా దీన్ని రూపొందించారు. గోడలు నాలుగు సీజన్లలో పరీక్షలకు తట్టుకుని నిలబడ్డాయని నిర్ధారిస్తుంది. బిర్లా ఓపస్ అస్యూరెన్స్ అనేది ప్రస్తుత ఉత్పత్తి వారంటీకి అదనంగా ఇస్తున్న అదనపు హామీ.ఈ వాణిజ్య ప్రచారంలో ఆకర్షణీయమైన బ్రాండ్ అంబాసిడర్లు విక్కీ కౌశల్, రష్మిక మందన్న ఉన్నారు. వారు బిర్లా ఓపస్ పెయింట్స్‌తో తమ విజయవంతమైన అనుబంధాన్ని కొనసాగిస్తున్నారు. ఈ టెలివిజన్ వాణిజ్య చిత్ర ప్రచారంలో రణవీర్ షోరే, మురళి శర్మ, సీమా పహ్వా మరియు జావేద్ జాఫ్రి వంటి ప్రతిభావంతులైన తారాగణం కూడా ప్రత్యేక చిత్రాలలో కనిపిస్తారు. ఇందులో విక్కీ, రష్మిక వివిధ రూపాలను ధరించి బ్రాండ్ వాగ్దానాన్ని తెలియజేస్తారు. అదే సమయంలో సృజనాత్మక అంతరాయ ప్రకటన శైలిలో బిర్లా ఓపస్ పెయింట్ ఉత్పత్తులను సిఫార్సు చేసినందుకు డిజైన్, నిర్మాణ సంఘాల ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలియజేస్తారు.

ఈ క్యాంపెయిన్ గురించి బిర్లా ఓపస్ పెయింట్స్ సీఈఓ రక్షిత్ హర్గవే మాట్లాడుతూ, "మా 'బిర్లా ఓపస్ అస్యూరెన్స్' హామీ మా ఉత్పత్తుల అసాధారణ నాణ్యత, పనితీరుపై మా లోతైన నమ్మకాన్ని ప్రతిబింబిస్తుంది. ఇళ్లకు రంగులు వేయడం వినియోగదారులకు ఒక ముఖ్యమైన నిర్ణయం అని మేము అర్థం చేసుకున్నాము.'బిర్లా ఓపస్ అస్యూరెన్స్'వారికి పూర్తి మనశ్శాంతిని అందించే మా మార్గం. ఇది నిజంగా వినియోగదారు-కేంద్రీకృత బ్రాండ్‌గా ఉండటానికి మా నిబద్ధతను బలోపేతం చేస్తుంది" అని తెలిపారు.



# ప్రధాని మోడీకి పుతిన్ ఫోన్

- ట్రంప్‌తో సమావేశం సహా పలు విషయాలపై మాటా మంతి
- ఉక్రెయిన్ వివాదం నేపథ్యంలో ఫోన్ సంభాషణపై సర్వత్రా ఆసక్తి
- శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం మద్దతు ఉంటుందని మోడీ పునరుద్ఘాటన

న్యూఢిల్లీః రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ సోమవారం భారత ప్రధాని నరేంద్ర మోడీతో ఫోన్లో మాట్లాడారు. ఈ సంభాషణలో, శుక్రవారం అలాస్కాలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్తో జరిగిన సమావేశంలో చర్చించిన విషయాలను పుతిన్ నరేంద్ర మోడీకి తెలియజేశారు. ఈ రాత్రి యూరోపియన్ నాయకులు జెలెన్స్కీతో కలిసి వాషింగ్టన్లో ట్రంప్ను కలవబోతున్న నేపథ్యంలో పుతిన్ ఇప్పుడు మోడీకి చేసిన ఫోన్ కాల్ చాలా ముఖ్యమైనదిగా పరిగణించబడుతుంది.

తన ఈ-మెయిల్లో ఈ సమాచారాన్ని అందిస్తూ, ప్రధాని మోదీ ఇలా రాశారు, "తన ఫోన్ కాల్ గురించి మరియు ఇటీవల అలాస్కాలో అధ్యక్షుడు ట్రంప్తో జరిగిన సమావేశం గురించి సమాచారాన్ని పంచుకున్నందుకు నా స్నేహితుడు అధ్యక్షుడు పుతిన్కు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం నిరంతరం పిలుపునిచ్చింది మరియు ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుంది. రాబోయే రోజుల్లో మన నిరంతర మార్పిడి కోసం నేను ఎదురు చూస్తున్నాను."అన్నారు.నా స్నేహితుడు అధ్యక్షుడు పుతిన్ ఫోన్ చేసి, అలాస్కాలో ఇటీవల అధ్యక్షుడు ట్రంప్తో జరిగిన సమావేశం గురించి తన అంతర్దృష్టులను పంచుకున్నందుకు ధన్యవాదాలు. ఉక్రెయిన్ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం నిరంతరం పిలుపునిచ్చింది మరియు ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు మద్దతు ఇస్తుంది. మా కోసం నేను ఎదురు చూస్తున్నాను. అని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.భారతదేశం యొక్క వైఖరిని ప్రధాని మోదీ చెప్పారు ఈ వివాదానికి శాంతియుత పరిష్కారం కోసం భారతదేశం దృఢమైన వైఖరిని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు మరియు ఈ విషయంలో అన్ని ప్రయత్నాలకు భారతదేశం మద్దతు ఇస్తుందని పునరుద్ఘాటించారు. ద్వైపాక్షిక సహకారానికి సంబంధించిన అనేక అంశాలపై కూడా ఇద్దరు నాయకులు చర్చించారు. మరింత సన్నిహితంగా ఉండటానికి ఇద్దరు నాయకులు అంగీకరించారు.ప్రధాని మోదీకి సమాచారం ఇవ్వాల్సిన అవసరం ఎందుకు వచ్చింది? యూరోపియన్ నాయకులు ఈ రాత్రి వాషింగ్టన్లో జెలెన్స్కీతో ట్రంప్ను కలుస్తున్నారు. భారతదేశం మరియు రష్యా స్నేహం మరియు వాణిజ్య సహకారం కారణంగా, అమెరికా ఇటీవల భారతదేశంపై భారీ సుంకాలను విధించింది. ఈ యుద్ధంలో శాంతి నెలకొంటే, భారతదేశంపై విధించిన ఈ సుంకాలు కూడా ముగియవచ్చు. భారతదేశం రష్యాకు పెద్ద భాగస్వామి, కాబట్టి సమావేశం తర్వాత యూరోపియన్ నాయకులు తీసుకున్న నిర్ణయం రష్యాతో పాటు భారతదేశంపై కూడా ప్రభావం చూపుతుంది.



## కేంద్రమంత్రులతో మోదీ ప్రత్యేక భేటీ

### అమెరికా సుంకాలపై ప్రత్యేక చర్చ



న్యూఢిల్లీ : రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తున్నారనే కారణంతో ఇటీవల భారత్పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 50శాతం సుంకాలు విధించారు. పాత 25శాతం సుంకాలు ఇప్పటికే అమల్లోకి వచ్చాయి. అదనపు 25% టారిఫ్లు ఈ నెల 27 నుంచి అమల్లోకి రానున్నాయి. సుంకాల విషయంపై ఇరుదేశాల మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతున్న నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ అత్యవసరంగా సోమవారం సాయంత్రం 6.30 గంటలకు దిల్లీలోని తన నివాసంలో కేంద్రమంత్రులతో భేటీ అయ్యారు. మోదీ నేతృత్వంలో నిర్వహిస్తున్న ఈ ఆర్థిక సలహా మండలి సమావేశానికి ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ సహా ఏడుగురు కేంద్ర మంత్రులు హాజరయినట్లు సమాచారం.సమావేశంలో దేశంలోని ఆర్థిక వ్యవస్థ ప్రస్తుత స్థితిని అంచనా వేసి..దాని ఆధారంగా తదుపరి నిర్ణయం తీసుకుంటారని ప్రభుత్వ వర్గాలు పేర్కొన్నాయి. చైనా విదేశాంగ మంత్రి వాంగ్ యి రెండు రోజుల పర్యటనలో భాగంగా భారత్కు చేరుకున్న నేపథ్యంలో ఈ సమావేశం ప్రాధాన్యం సంతరించుకుంది.మెరికాతో వాణిజ్య సంబంధాలలో అనిశ్చితి, బీజింగ్, మాస్కోలతో వాణిజ్య సంబంధాలను పెంచుకోవడానికి ప్రయత్నిస్తున్న క్రమంలో కేంద్రం తీసుకునే నిర్ణయంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.



# రష్యా చమురు అమెరికాకు కంటగింపు

- భారత్ క్లియరింగ్ హౌస్‌గా మారిందంటూ ఆగ్రహం
- భారత్ అమెరికాకు వ్యూహాత్మక భాగస్వామిలా వ్యవహరించాలి
- రష్యా నుంచి చమురు కొనడం ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు ఇచ్చినట్టే...
- భారత్‌పై అక్కసు వెళ్లగక్కిన ట్రంప్ సలహాదారుడు

న్యూఢిల్లీ : అమెరికా చేస్తున్న తాటాకు చప్పుళ్లకు భయపడకుండా రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయడం ట్రంప్ కార్యవర్గానికి కంటగింపుగా మారింది. తాజాగా శ్వేతసౌధంలోని ఆయన కీలక సలహాదారు పీటర్ నవారో మరోసారి అక్కసు వెళ్లగక్కారు. అమెరికాకు ఓ వ్యూహాత్మక భాగస్వామిలా భారత్ వ్యవహరించాలన్నారు. ఫైనాన్షియల్ టైమ్స్కు రాసిన ఓ కాలమ్లో కీలక వ్యాఖ్యలు చేశారు. చైనా, రష్యాతో సన్నిహిత సంబంధాల కోసం భారత్ చూస్తోందన్నారు. ఇప్పుడు ఆ రెండు దేశాల సంబంధాల విషయంలో సౌకర్యవంతంగా ఉందన్నారు."భారత్ను అమెరికా ఓ వ్యూహాత్మక భాగస్వామిగా చూడాలి అంటే.. న్యూదిల్లీ కూడా ఆ విధంగానే వ్యవహరించాలి. రష్యా చమురుకు న్యూదిల్లీ గ్లోబల్ క్లియరింగ్ హౌస్లా పనిచేస్తోంది. ఆంక్షల పరిధిలోని చమురును విలువైన గూడ్స్ కింద మార్చి ఎగుమతులు చేస్తోంది. మాస్కోకు అవసరమైన డాలర్లను సమకూరుస్తోంది" అని ఆ వ్యాసంలో పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోలు చేస్తే.. అది ఉక్రెయిన్ యుద్ధానికి నిధులు సమకూర్చినట్లు అవుతుందన్నారు. చైనా , రష్యాతో న్యూదిల్లీ సంబంధాల నేపథ్యంలో అత్యాధునిక సైనిక టెక్నాలజీని విక్రయించడం రిస్కో కూడుకొన్న పని అని పేర్కొన్నారు.భారత్-అమెరికా మధ్య 25-29 మధ్య జరగాల్సిన వాణిజ్య చర్చలు రద్దైన తర్వాత పీటర్ నవారో వ్యాఖ్యలు వెలువడటం గమనార్హం. ఈ నేపథ్యంలో భారత్పై ట్రంప్ విధించిన అదనపు టారిఫ్లు ఆగస్టు 27 నుంచి అమల్లోకి రానున్నాయి. దీంతో మొత్తం భారత వస్తువులపై అమెరికా సుంకాలు 50శాతానికి చేరనున్నాయి. ఈ చర్యలను భారత్ దురదృష్టకరమైనవిగా అభివర్ణించింది. తమ సంప్రదాయ విక్రేతలు ఐరోపా వైపు మళ్లడంతో.. రష్యా చమురు కొనుగోలు చేయాల్సి వస్తోందని వివరణ ఇచ్చింది. తమను నిందిస్తున్న దేశాలు కూడా రష్యాతో వ్యాపారంలో ఉన్నాయని.. అది కూడా తమ వలే జాతీయ అవసరాల కోసం చేసి కాదని విదేశాంగ శాఖ దుయ్యబట్టింది.రష్యాతో చమురు కొనుగోలుపై అమెరికా ద్వంద్వ వైఖరి అవలంభిస్తోంది. భారత్పై అదనపు సుంకాలు విధించిన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చైనా విషయంలో మాత్రం మెతక వైఖరిని ప్రదర్శిస్తున్నారు. బీజింగ్పై సుంకాల విషయంలో వెనక్కి తగ్గడంపై తాజాగా యూఎస్ విదేశాంగశాఖ మంత్రి మార్కో రూబియో మాట్లాడుతూ.. చైనాపై ద్వితీయ ఆంక్షలు విధిస్తే ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగే అవకాశం ఉందని వ్యాఖ్యానించారు. అందుకే ఈ విషయంలో చైనాపై మాత్రం వెనక్కి తగ్గాల్సి వచ్చిందని సమర్థించుకున్నారు.

## టోల్ ఎందుకు కట్టాలి?

### గంటల తరబడి ట్రాఫిక్ జామ్‌లో వాహనాలు ఇరుక్కుపోతున్నవారి నుంచి టోల్ రూ.150 వసూళ్లా

### ఎన్ హెచ్ ఏఐని ప్రశ్నించిన సుప్రీంకోర్టు



న్యూఢిల్లీః కేరళలోని త్రిస్సూర్లో 65 కిలోమీటర్ల హైవేను కవర్ చేయడానికి 12 గంటల సమయం తీసుకుంటే వాహనదారుడు రూ.150 టోల్ చెల్లించాలని ఎందుకు అడగాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్హెచ్ఏఐ)ని సుప్రీంకోర్టు ప్రశ్నించింది. త్రిస్సూర్లోని పాలియెక్కర టోల్ ప్లాజా వద్ద టోల్ వసూళ్లను నిలిపివేస్తూ కేరళ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సవాలు చేస్తూ నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా, కన్సెషనర్ గురువాయూర్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ దాఖలు చేసిన పిటిషన్లపై తీర్పును రిజర్వ్ చేస్తూ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్, న్యాయమూర్తులు కె.వినోద్ చంద్రన్, ఎన్వీ అంజరియాలతో కూడిన ధర్మాసనం ఈ వ్యాఖ్యలు చేసింది.కాస్త దూరానికి వెళ్లడానికి 12 గంటల సమయం పడుతుంటే రూ.150 ఎందుకు చెల్లించాలి? అని సుప్రీం కోర్టు అడిగింది. గంట సమయం పట్టే దారికి.. మరో 11 గంటల సమయం పడుతుందని వ్యాఖ్యలు చేసింది. టోల్ ఎందుకు చెల్లించాల్సి ఉంటుందని ఈ సందర్భంగా సీజేఐ అన్నారు. వారాంతంలో ఈ మార్గంలో దాదాపు 12 గంటల పాటు ట్రాఫిక్ స్తంభించిన విషయాన్ని విచారణ సందర్భంగా ధర్మాసనం ముంగుకు వచ్చింది.544వ నెంబరు జాతీయ రహదారి ఎడప్పాడి-మన్నూతి మార్గంలో రోడ్డు అధ్వానంగా ఉండటం, కొనసాగుతున్న పనుల వల్ల తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తడంతో ఆగస్టు 6న టోల్ నిలిపివేయాలని హైకోర్టు ఆదేశించింది. ఎన్హెచ్ఏఐ తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా, రాయితీదారు తరఫున సీనియర్ న్యాయవాది శ్యామ్ దివాన్ వాదనలు వినిపించారు.ఎడప్పాడి, మన్నూత్తి మధ్య చాలా చోట్ల పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయి. దీనివల్ల భారీ ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుంది. ముఖ్యంగా వారాంతాల్లో, ఈ జాతీయ రహదారిపై ఒక గంటలో ప్రయాణించాల్సిన దూరాన్ని కవర్ చేయడానికి 12 గంటల వరకు పడుతుంది. దీని కారణంగా టోల్ ఫీజులు వసూలు చేయకూడదని డిమాండ్ చేస్తూ కేరళ హైకోర్టులో కేసు దాఖలైంది.ఈ కేసులో కేరళ హైకోర్టు టోల్ వసూలుపై స్టే విధించింది. దీనిపై ఎన్హెచ్ఏఐ సుప్రీంకోర్టులో అప్పీల్ చేసింది. దీనిపై ధర్మాసనం విచారణ చేసింది. 'మేం అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటాం. ఈ విషయంలో మేం ఆర్డర్ను రిజర్వ్ చేస్తున్నాం.' అని న్యాయమూర్తులు అన్నారు.

# 2040కల్లా జాబిల్లిపై త్రివర్ణ పతాకం

- భారత్ సొంతంగా అంతరిక్ష యాత్ర చేపట్టే అవకాశం
- 2026లో మానవరహిత అంతరిక్ష యాత్రకు నిర్ణయం
- 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్
- కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్

న్యూఢిల్లీ : 2040లో భారత్ సొంతంగా చేపట్టే అంతరిక్ష యాత్రలో భారత వ్యోమగామి చంద్రుడిపై అడుగుపెట్టి త్రివర్ణ పతకాన్ని ఎగరవేసి వికసిత్ భారత్ ఖ్యాతిని చాటుతారని కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ అన్నారు. ఇందులో భాగంగా 2026లో మానవరహిత అంతరిక్ష యాత్ర చేపట్టడానికి భారత్ చర్యలు తీసుకుంటుందని.. 'వ్యోమ్మిత్ర' అనే రోబోతో ఆ యాత్రను చేపట్టబోతున్నామని వెల్లడించారు. ఆ తర్వాత 2027లో భారత్ నేతృత్వంలో తొలి మానవ అంతరిక్ష యాత్ర నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. 2035కల్లా మనకూ సొంత అంతరిక్ష స్టేషన్ ఉంటుందన్నారు. 2040లో భారత వ్యోమగామి చంద్రునిపై సగర్వంగా భారత జెండా ఎగరేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. 2014లో ప్రధానిగా పదవీ బాధ్యతలు స్వీకరించిన అనంతరం మోదీ అంతరిక్ష సంస్కరణలను చేపట్టారన్నారు.

**శుక్లాపై చర్చ..ప్రతిపక్షాల వాకౌట్ :** లోక్సభలో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ భారత వ్యోమగామి శుక్లా గురించి ప్రసంగిస్తున్న సమయంలో ప్రతిపక్షాలు బిహార్ ఓటరు జాబితాలో సవరణలను వ్యతిరేకిస్తూ..నినాదాలు చేశారు. శుక్లాపై ప్రసంగం పూర్తి కాకముందే సభ నుంచి వాకౌట్ చేయడం గమనార్హం. ప్రతిపక్షాల తీరును ఎన్డీఏ నేతలు తీవ్రంగా విమర్శించారు. దేశం అభివృద్ధి చెందడం, ముందుకు వెళ్లడం ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే ఈ విధంగా ప్రవర్తిస్తారని..ఇది ఏమాత్రం అమోదయోగ్యం కాదని కేంద్రమంత్రి రాజ్నాథ్ సింగ్ విమర్శించారు. కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ మాత్రం సోషల్ మీడియా వేదికగా శుక్లా ఘనతను ప్రశంసించారు. ఆయన అంతరిక్ష యాత్ర దేశానికి గర్వ కారణమని కొనియాడారు. అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రంలో(ఐఎస్ఎస్) ఆయన.. మానవాళికి ప్రయోజనం కలిగించే అనేక ప్రయోగాలను నిర్వహించారన్నారు.తక్కువ అరిచి.. ఎక్కువగా ప్రశ్నలు అడిగితేనే ప్రజలకు ప్రయోజనం: స్పీకర్ సమావేశం మధ్యలో విపక్ష ఎంపీలు నినాదాలు చేయడంపై స్పీకర్ ఓం బిర్లా ఆగ్రహం వ్యక్తం చేశారు. సభల్లో ప్రతిపక్ష నేతలు అర్థవంతమైన ప్రశ్నలు అడిగితే ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది కానీ ఇలా కాదని చురకలు అంటించారు. సభను మధ్యలో నిలిపివేసేలా నిరసనలు చేపట్టడం సరైన చర్య కాదన్నారు.



## లోక్‌సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ సమావేశం



ఏపీ స్టేట్ బ్యూరో, కరస్పాండెంట్ :ఢిల్లీలో లోక్ సభ సబార్డినేట్ లెజిస్లేషన్ కమిటీ చైర్మన్ వల్లభనేని బాలశౌరి అధ్యక్షతన సోమవారం కేంద్ర పర్యావరణం, అటవీవాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెక్రటరీ తన్మయ్ కుమార్, , సురేష్ కుమార్ అవస్తి, అడిషనల్ సెక్రటరీలు నరేష్ పాల్ గాంగవర్, వీర్ విక్రమ్ యాదవ్, ఆనంద్ మెహన్, జాయింట్ సెక్రటరీలు సమ్మెట ప్రసాద్, రజిత అగర్వాల్, వేద ప్రకాష్ మిశ్రా, నీలేష్ కుమార్ షా, సత్యజిత్ మిశ్రా , అడిషనల్ డైరెక్టర్ మిస్ రుచిక ఋషి తదితరులు పాల్గొన్నా



# ఏకగ్రీవం చేద్దాం

- సీపీ రాధాకృష్ణన్‌కు మద్దతివ్వండి'
- ఖర్గేతో రాజ్‌నాద్ ఫోన్
- ఇండియా కూటమి అభ్యర్థిని నిలపే అవకాశం
- ఇప్పటికే ఇండియా నేతలు వరుస భేటీలు

న్యూఢిల్లీ : ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ను ప్రకటించిన ఎన్డీఏ ఆ ఎన్నికను ఏకగ్రీవం చేయాలని భావిస్తోంది. ఎన్డీఏ కూటమి ఆ దిశగా ప్రయత్నాలు మ్మెదలుపెట్టింది. ఈ మేరకు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు కేంద్ర రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ ఫోన్ చేసినట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ఎన్డీఏ ఉపరాష్ట్రపతి అభ్యర్థికి మద్దతివ్వాలని ఖర్గేను రాజ్నాథ్ కోరినట్లు సమాచారం.రెండు సార్లు కోయంబత్తూరు నుంచి లోక్సభ ఎంపీగా విధులు నిర్వర్తించిన సీపీ రాధాకృష్ణన్ను ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని ఇప్పటికే విపక్షాలను నడ్డా కోరారు. మరోవైపు ఎన్డీఏ తరఫున ఉపరాష్ట్రపతి ఎన్నికను రక్షణ మంత్రి రాజ్నాథ్సింగ్ పర్యవేక్షిస్తారని తెలిసింది. పోలింగ్ ఏజెంట్గా పార్లమెంటరీ వ్యవహారాలశాఖ మంత్రి కిరణ్ రిజిజు వ్యవహరిస్తారని సమాచారం. సీపీ రాధాకృష్ణన్ తమిళనాడకు చెందిన వ్యక్తి కావడం వల్ల ఆ రాష్ట్రంలోని అధికార డీఎంకే నుంచి మద్దతు లభిస్తుందని బీజేపీ భావిస్తోంది. ఈ క్రమంలోనే విపక్షాలు ఎలాంటి వైఖరిని అనుసరిస్తాయన్నది ఆసక్తికరంగా మారింది.

**ఉమ్మడి అభ్యర్థిపై ఇండియా నేతలు భేటీ :** మరోవైపు అధికార ఎన్డీఏ తన అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ను ఎంపిక చేయండతో విపక్ష ఇండియా కూటమి నేతలు కూడా తమ అభ్యర్థిని బరిలోకి దించే అంశంపై చర్చించే అవకాశం ఉంది. సోమవారం ఉదయం 10 గంటలకు రాజ్యసభ విపక్ష నేత మల్లికార్జున ఖర్గే కార్యాలయంలో కూటమి పార్లమెంటరీ పక్ష నేతలు సమావేశం కానున్నారని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఇక రాజకీయేతర నేపథ్యం నుంచి వచ్చిన అభ్యర్థిని ఉమ్మడిగా బరిలోకి దించుతామని ఇండియా కూటమి నేతలు ఇప్పటికే ప్రకటించారు.

**స్వాగతించిన ఎన్డీఏ నేతలు :** ఇదిలా ఉండగా, ఉపరాష్ట్ర ఎన్నికల్లో ఎన్డీఏ అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ను ఎంపిక చేయడాన్ని కూటమి నేతలు స్వాగతించారు. సుదీర్ఘ ప్రజా జీవితంలో రాధాకృష్ణన్ అంకితభావం, వినయంతో ప్రత్యేకంగా నిలిచారని ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. వివిధ హోదాల్లో బాధ్యతలు నిర్వర్తిస్తున్నప్పుడు నిరంతరం సమాజసేవ, అణగారిన వర్గాలకు సాధికారత కల్పించడంపైనే దృష్టిసారించారని తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్టు చేశారు. రాధాకృష్ణన్కు ఎంపీగా, వివిధ రాష్ట్రాలకు గవర్నర్గా పనిచేసిన అనుభవం ఉందని ప్రధాని తెలిపారు.

ఎంపీగా ఉన్నప్పుడు పార్లమెంటులో ప్రజా సమస్యలను బలంగా వినిపించేవారని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ అనుభవం ఎగువసభ గౌరవాన్ని పెంచడంతో పాటు, కొత్త మైలు రైళ్లు చేరుకోవడానికి దోహదం చేస్తుందని విశ్వసిస్తున్నానని కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఎక్స్లో పోస్టు చేశారు.

# ప్రశ్నిస్తే ఎదురుదాడి..

- ఎన్నికల సంఘంపై విపక్షాలు మండిపాటు
- సీఈసీ జ్ఞానేష్ కుమార్ సమాధానం ఇవ్వడంలో విఫలం
- బాధ్యతల నుంచి పారిపోతున్నారని విమర్శలు
- ఓటు హక్కు అనేది పౌరులకు రాజ్యాంగం ఇచ్చిన హక్కు
- దానిని కాలరాస్తే హించబోమనిహెచ్చరించిన కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్

న్యూఢిల్లీ: ఓటు చోరీ ఆరోపణలు, బీహార్ ఎస్ ఐ ఆర్ ) వివాదానికి సంబంధించి ఎన్నికల కమిషన్పై విపక్ష 'ఇండియా' కూటమి విరుచుకుపడింది. ఎన్నికల కమిషన్ పనితీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తింది. తామడిగిన ప్రశ్నలకు జవాబులు చెప్పడానికి బదులు ఎదురుదాడికి దిగుతోందని విమర్శించింది. బీజేపీ ప్రతినిధిగా సీఈసీ మాట్లాడుతున్నారని, ఎస్ఐఆర్ జాబితా, అవకతవకలపై తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో ఈసీ విఫలమైందని నేతలు ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ, సమాజ్వాదీ పార్టీ, డీఎంకే, టీఎంసీ, ఇతర పార్టీల నేతలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రాజకీయ పార్టీలు లేవనెత్తిన కీలక ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేష్ కుమార్ సమాధానం ఇవ్వడంలో విఫలమయ్యారని, ఆయన తన బాధ్యతల నుంచి పారిపోతున్నారని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ విమర్శించారు. ఓటు హక్కు అనేది పౌరులకు రాజ్యాంగం ప్రసాదించిన ప్రధానమైన హక్కు అని, ప్రజాస్వామ్యం దానిపైనే ఆధారపడి ఉంటుందని అన్నారు. దానికి పరిరక్షించేందుకు ఉద్దేశించినదే ఈసీ అని చెప్పారు. విపక్షాలు అడిగిన నిర్దిష్టమైన ప్రశ్నలకు ఈసీఐ సమాధానం ఇచ్చే బదులు రాజకీయ పార్టీలను ప్రశించడం, దాడి చేయడం చేశారని అన్నారు. ఎన్నికలకు మరో మూడు నెలలు మాత్రమే వ్యవధి ఉన్న తరుణంలో రాజకీయ పార్టీలతో సంప్రదించకుండా ఇంత హడావిడిగా ఎస్ఐఆర్ ఎందుకు చేపట్టారనేది ఆయన చెప్పి ఉండే బాగుండేదన్నారు. ఎస్ఐఆర్ ప్రకటనలో ఎందుకు దూకుడుగా వ్యవహరించారని ప్రశ్నించారు.ప్రజాస్వామ్య సిద్ధాంతాలను పరిరక్షించడమే ఈసీ ఉద్దేశం కావాలని, తమ చర్చలను కప్పిపుచ్చుకోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తిని నీరుగార్చడమే అవుతుందని ఆర్జేడీ నేత మనోజ్ ఝా అన్నారు.

టీఎంసీ ఎంపీ మహువా మెయిత్రా మాట్లాడుతూ, డూప్లికేట్ ఓటర్ కార్డుల అంశాన్ని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ గతంలో లేవనెత్తారని, దానికి ఇంతవరకూ పరిష్కరించనే లేదని అన్నారు. మోసపూరిత ఓటర్ల జాబితాల విషయంలో గత ఎన్నికల అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మోసపూరిత ఓటర్ల జాబితాతోనే లోక్సభ ఎన్నికలు నిర్వహించడమే నిజమైతే ఎలక్షన్ కమిషన్ను ప్రాసిక్యూట్ చేయాలని, లోక్సభను రద్దు చేయాలని అన్నారు. సమాజ్వాదీ పార్టీ నేత రామ్గోపాల్ యాదవ్ మాట్లాడుతూ, రాహుల్ గాంధీ ఫిర్యాదు చేసినందుకు అఫిడవిట్ సమర్పించాలని ఈసీ అడుగుతోందని, 2022లో ఓటర్ల జాబితా నుంచి 18,000 మంది ఓటర్లను తొలగించారనే ఫిర్యాదుతో తమ పార్టీ అఫిడవిట్లు సమర్పించిందని, బీజేపీ ప్రతినిధిగా సీఈసీ మాట్లాడుతున్నారని, ఎస్ఐఆర్ జాబితా, అవకతవకలపై తమ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడంలో ఈసీ విఫలమైందని నేతలు ఆరోపించారు. కాంగ్రెస్, ఆర్జేడీ, సీపీఐ, సమాజ్వాదీ పార్టీ, డీఎంకే, టీఎంసీ, ఇతర పార్టీల నేతలు మీడియా సమావేశంలో పాల్గొన్నారు. రాజకీయ పార్టీలు లేవనెత్తిన కీలక ప్రశ్నలకు సీఈసీ జ్ఞానేష్ కుమార్ సమాధానం ఇవ్వడంలో విఫలమయ్యారని, ఆయన తన బాధ్యతల నుంచి పారిపోతున్నారని కాంగ్రెస్ నేత గౌరవ్ గొగోయ్ విమర్శించారు. దానిపై ఇంతవరకూ ఎలాంటి చర్య తీసుకోలేదని అన్నారు. బిహార్లో హడావిడిగా చేపట్టిన ఓటర్ల జాబితా సవరణపై పార్లమెంటులో చర్చకు అధికార పార్టీ ఎందుకు అనుమతించడం లేదని డీఎంకే ఎంపీ తిరుచ్చి శివ ప్రశ్నించారు. సమస్య పరిష్కారానికి అన్ని చట్టపరమైన మార్గాలను అశ్రయిస్తామని చెప్పారు.



## ప్రధాని మోడీతో ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ భేటీ



న్యూఢిల్లీ : మహారాష్ట్ర గవర్నర్, ఎన్డీయే ఉపరాష్ట్రపతి అభ్యర్థి సి.పి.రాధాకృష్ణన్ ప్రధాని మోదీని కలిశారు. సోమవారం మధ్యాహ్నం దిల్లీ చేరుకున్న రాధాకృష్ణన్ ఆ వెంటనే ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. అంతకుముందు దిల్లీ విమానాశ్రయంలో ఆయనకు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, కిరణ్ రిజిజు, ప్రహ్లాద్ జోషి, భూపేంద్రయాదవ్ సహా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ థావడే స్వాగతం పలికారు. ఎన్డీయే తరఫున ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా దక్షిణాదికి చెందిన మహారాష్ట్ర గవర్నర్ చంద్రపురం పొన్నుస్వామి రాధాకృష్ణన్ను, ఆదివారం సాయంత్రం బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఎంపిక చేసింది.ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎన్నికైనందుకు రాధాకృష్ణన్కు, మోదీ శుభాకాంక్షలు తెలిపారు. సుదీర్ఘకాలంగా ప్రజాసేవ, వివిధ రంగాల్లో ఆయనకున్న అనుభవం దేశాన్ని సుసంపన్నం చేస్తుందని ఆయన్ని అభినందించారు. ఎల్లప్పుడూ అదే అంకితభావంతో దేశానికి ఆయన సేవలు కొనసాగించాలని కోరారు. ఈ మేరకు ఎక్స్లో పోస్ట్ చేశారు.ఉపాధ్యక్షుడు జగదీప్ ధన?డ్ అకస్మాత్తుగా రాజీనామా చేసిన తరుణంలో ఎన్డీఏ తదుపరి అభ్యర్థిగా సీపీ రాధాకృష్ణన్ను ప్రకటించారు. ఈమేరకు బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా ఆదివారం ప్రకటించారు. బీజేపీ పార్లమెంటరీ బోర్డు ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రధానమంత్రి మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్షాతో సహా సీనియర్ నాయకులు పాల్గొని ఈ నిర్ణయం తీసుకున్నారు. కాగా ఉపరాష్ట్రపతి ఎన్నికలు సెప్టెంబర్ 9న జరగనున్నాయి. రాజ్యాంగం ప్రకారం ఉప రాష్ట్రపతి పదవీకాలం ఐదు సంవత్సరాలు. పార్లమెంటు ఉభయ సభల ఎంపీలతో కూడిన ఎలక్టోరల్ కాలేజీ ద్వారా ఉపాధ్యక్షుడిని ఎన్నుకుంటారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 64, 68 నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహిస్తారు.

## కేబీసీ, సోనీతో భీమ్ పేమెంట్స్ యాప్ భాగస్వామ్యంలో ప్రత్యేక గోల్డెన్ వీక్




వరంగల్:నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఎన్పీసీఐ భీమ్ సర్వీసెస్ లిమిటెడ్ (ఎన్బీఎస్-ఎల్ ) రూపొందించిన భారత దేశపు స్వదేశీ పేమెంట్స్ యాప్ భీమ్ యాప్, దేశవ్యాప్తంగా సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ చెల్లింపుల వ్యాప్తిని మరింత విస్తరించడానికి, అత్యంత ప్రసిద్ధ గేమ్షో 'కౌన్ బనేగా కరోడ్పతి' (కే బీ సీ) ద్వారా సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ఎన్.బి.ఎస్.ఎల్ ప్రతినిధి లలితా నటరాజ్ తెలిపారు. భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారుల కోసం మాత్రమే, సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ తొలిసారిగా ప్రత్యేక వారపతిప్ కేబీసీ ని అందిస్తోందన్నారు.ఈ సహకారం, భారతదేశవ్యాప్తంగా ఉన్న భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారులకు అమితాబ్ బచ్చన్తో కలిసి గేమ్ ఆడే స్వర్ణావకాశాన్ని అందించడానికి రూపొందించబడిందన్నారు. 'గోల్డెన్ వీక్' రిజిస్ట్రేషన్ 2025 సెప్టెంబర్ 1 నుంచి అక్టోబర్ 10 వరకు, ప్రత్యేకంగా భీమ్ పేమెంట్స్ యాప్లో మాత్రమే అందుబాటులో ఉంటుందన్నారు. షార్ట్ లిస్ట్ అయిన తర్వాత 10 మంది అభ్యర్థులు తర్వాత కేబీసీ సెట్కు వస్తారని, గోల్డెన్ వీక్ విత్ భీమ్ లో ఫాస్ట్ ఫింగర్ ఫస్ట్ ఆడతారు, అమితాబ్ బచ్చన్తో ఈ ప్రక్రియ ద్వారా 10 మంది పోటీదారులను ఎంపిక చేస్తారని, వారికి కేబీసీ సెట్లోకి వచ్చి అమితాబ్ బచ్చన్తో గేమ్ ఆడే గోల్డెన్ ఎంట్రీ లభిస్తుందన్నారు. ఈ 10 మంది పోటీదారులతో ఐదు ఎపిసోడ్ల ప్రత్యేక గేమ్ షో వారాన్ని నిర్వహించి, సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్లో ప్రసారం చేస్తారని చెప్పారు.భీమ్ (బీహెచ్ఐఎం) పేమెంట్స్ యాప్ డౌన్లోడ్/అప్డేట్ చేసి, యాప్లోని ప్రత్యేక 'కే బి సి గోల్డెన్ వీక్ విత్ భీమ్' సెక్షన్ ద్వారా రిజిస్టర్ చేసుకోవాలని తెలిపారు. తమ రిజిస్ట్రేషన్ను విజయవంతంగా సమర్పించడానికి, ప్రేక్షకులు సులభమైన ప్రశ్నలకు సమాధానం ఇవ్వాలని, దేశవ్యాప్తంగా సురక్షితమైన, నమ్మదగిన డిజిటల్ చెల్లింపుల వ్యాప్తిని మరింత విస్తరించడానికి, అత్యంత ప్రసిద్ధ గేమ్షో 'కౌన్ బనేగా కరోడ్పతి' (కే బీ సీ) ద్వారా సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్తో భాగస్వామ్యం చేసుకున్నట్టు ఎన్.బి.ఎస్.ఎల్ ప్రతినిధి లలితా నటరాజ్ తెలిపారు. భీమ్ పేమెంట్స్ యాప్ వినియోగదారుల కోసం మాత్రమే, సోనీ ఎంటర్టైన్మెంట్ టెలివిజన్ తొలిసారిగా ప్రత్యేక వారపతిప్ కేబీసీ ని అందిస్తోందన్నారు.ఈ సహకారం,తమ ప్రాథమిక వివరాలను భర్తీ చేసి సమర్పించాలన్నారు. అన్ని విజయవంతమైన ఎంట్రీలు కేబీ సీ యొక్క సాధారణ స్క్రీనింగ్ ప్రక్రియ జరుగుతాయన్నారు. షార్ట్ లిస్ట్ అయిన తర్వాత 10 మంది అభ్యర్థులు తర్వాత కేబీసీ సెట్కు వస్తారని, గోల్డెన్ వీక్ విత్ భీమ్ లో ఫాస్ట్ ఫింగర్ ఫస్ట్ ఆడతారు, అమితాబ్ బచ్చన్తో గేమ్ ఆడేందుకు కేబీసీ హాట్ సీట్కు చేరుకునే అవకాశం పొందుతారని చెప్పారు



పుస్తకం గొప్పతనం అందులో ఉండే విషయం మీద ఆధారపడదు. అది మనకు అందించే ఆలోచన మీద ఆధారపడి ఉంటుంది.
- పతంజలి



ఎగిరే గాలిపటం విద్యార్థి అయితే, ఆధారమైన దారం గురువు.
- కవి తిలక్



ఇది ఛాలా క్లిష్టమైన సమస్య అనే సాకు వద్దు. క్లిష్టమైనది కాకపోతే అది సమస్య ఎందుకవుతుంది.
- పండిట్ జవహర్ లాల్ నెహ్రూ

# యూరియా సరఫరాపై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి

● రైతుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం లక్షా 13 వేల కోట్ల వ్యయం ● రైతులు ప్రస్తుత అవసరాల మేరకు మాత్రమే యూరియా కొనుగోలు చేయాలి ● పరిశ్రమలకు యూరియా డైవర్ట్ కాకుండా పటిష్ట చర్యలు
● యూరియా, ఎరువుల లభ్యత పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు

మెదక్ మేజర్ న్యూస్ ప్రతినిధి.....వానాకాలం పంట సాగుకు అవసరమైన యూరియా రైతులకు చేరేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.సోమవారం మంత్రి తుమ్మల నాగేశ్వర రావు హైదరాబాద్ సచివాలయం నుంచి ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి కే.రామ కృష్ణ రావు, వ్యవసాయ కార్యదర్శి రఘునందన్ రావు లతో కలిసి యూరియా, ఎరువుల లభ్యత పై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో మెదక్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని వీసీ హాల్ నుండి ఎస్పీ డి.వి శ్రీనివాసరావు డిఆర్ఓ భుజంగరావు, జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, తో కలిసి జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పాల్గొన్నారు.ఈ వీసీ లో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ మే చివరి వారంలో వర్షాలు ప్రారంభం కావడం, జూలై, ఆగస్టు నెలలో మంచి వర్షాలు కురువడం వల్ల రాష్ట్రంలో వరి, పత్తి, మిర్చి, పప్పు దినుసులు వంటి అనేక రకాల పంటలు రైతులు ఒకేసారి సాగు చేయడం, మన రాష్ట్రానికి కేటాయించిన యూరియా స్టాక్ సరఫరాలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యం వంటి వివిధ కారణాల వల్ల కొంత యూరియా సమస్య ఉందని అన్నారు.చైనా, జర్మనీ, ఇరాన్, యుమాన్ వంటి పలు దేశాల నుంచి రావాల్సిన యూరియా సరఫరా కావడం లేదని అన్నారు. ఏప్రిల్ నెల నుంచి కేటాయింపుల మేరకు రాష్ట్రానికి యూరియా సరఫరా కాలేదని, మొత్తం మూడు లక్షల మెట్రిక్ టన్నుల తక్కువ సరఫరా జరిగిందని మంత్రి తెలిపారు.మన దగ్గర గతంలో ఉన్న 2 లక్షల మెట్రిక్ టన్నుల స్టాక్ తో రైతులకు ఇప్పటి వరకు కొంత మేర సరఫరా చేసామని అన్నారు. రుణ మాఫీ, రైతు భరోసా, సన్న వడ్లకు బోనస్, ఉచిత కరెంట్ , రైతు బీమా, ధాన్యం కొనుగోలు వంటి అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వం ఇప్పటివరకు లక్షా 13 వేల కోట్లు ఖర్చు చేసిందని, యూరియా కోసం రైతులు గంటల సమయం లైన్ లో నిలబడటం వల్ల కొంత అసంతృప్తి చెందుతున్నారని మంత్రి తెలిపారు.రాబోయే 45 రోజుల పాటు యూరియా సరఫరా పై కలెక్టర్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. మండల స్థాయిలో స్టాక్ వివరాలు మానిటరింగ్ చేయాలని, ఎక్కడ అవసరం ఉంటే అక్కడికి యూరియా తరలించాలని అన్నారు.ప్రస్తుతం ప్రైవేటు డీలర్ల వద్ద 35 వేల మెట్రిక్ టన్నులయూరియా స్టాక్ అందుబాటులో ఉందని, అది సక్రమంగా విక్రయం జరగాలని అన్నారు. ప్రస్తుతం ఉన్న స్టాక్ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, పరిశ్రమలకు యూరియా




డైవర్ట్ కావడానికి వీలు లేదని, రైతులు అధికంగా స్టాక్ పెట్టుకోవద్దని, అవసరం మేరకే కొనుగోలు చేసేలా అవగాహన కల్పించాలని అన్నారుయూరియా సరఫరా పై పత్రికలో వ్యతిరేక వార్తలు రాకుండా ముందస్తుగా పరిస్థితుల గురించి పాత్రికేయులకు వివరించాలని అన్నారు. యూరియా సరఫరా చేసేందుకు చేపట్టిన చర్యలు రైతులకు మీడియా ద్వారా తెలిసేలా చూడాలని అన్నారు.సీఎస్ కే.రామకృష్ణారావు మాట్లాడుతూ, రాష్ట్రంలో ఒక వైపు విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ యూరియా కొరత కొంత ఇబ్బందులకు గురి చేస్తుందని అన్నారు. జియో పొలిటికల్ కారణాల వల్ల దేశానికి యూరియా సరఫరా సరఫరా దెబ్బతిందని, రామగుండం ఆర్.ఎఫ్.సి.ఎల్ ప్లాంట్ లో సాంకేతిక కారణాలవల్ల ఉత్పత్తి పలుమార్లు నిలిచిపోవడం నువ్వంటే కారణాల వల్ల మన దగ్గర కొంత యూరియా కోరత ఉందని అన్నారు.కేంద్ర ప్రభుత్వం నుంచి మనకు వచ్చే ఎరువుల సరఫరాలో 3 లక్షల మెట్రిక్ టన్నుల కోత ఉన్నప్పటికీ, గత సంవత్సరంతో పోలిస్తే నేటికి లక్ష మెట్రిక్ టన్నుల ఎరువులు అదనంగా రైతులకు సరఫరా చేశామని అన్నారు.రాష్ట్రం నుంచి ముఖ్యమంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు జరుపుతూ వీలైనంత అధికంగా యూరియా తీసుకొని వచ్చేందుకు కృషి చేస్తున్నారని అన్నారు. రైతులకు వ్యవసాయం కోసం కేటాయించిన పారిశ్రామిక అవసరాల కోసం అక్రమంగా తరలిస్తున్నట్లు కేంద్ర ప్రభుత్వం కొంత సమాచారం అందించిందని అన్నారు.



యూరియా, ఇతర ఎరువుల లభ్యత వివరాలను కలెక్టర్ ప్రతిరోజు పర్యవేక్షించాలని అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, మార్క్ ఫెడ్, ప్రైవేట్ కంపెనీల వద్ద మండల స్థాయి వరకు స్టాక్ ఎంత ఉందో రెగ్యులర్ మానిటరింగ్ చేయాలని అన్నారు.మండలాల వారీగా సాగు ఎంత అవుతుంది, ఎరువుల లభ్యత బేరీజు వేసుకొని అందుబాటులో ఉన్న ఎరువుల స్టాక్ సమర్థవంతంగా , శాస్త్రీయంగా కేటాయింపు చేయాలని సూచించారు. ప్రతిరోజు జిల్లాలకు ఎరువుల రేక్ స్టాక్ ఎంత వరకు రాబోతున్నాయి వంటి అంశాలను కలెక్టర్ కు ముందస్తుగా తెలియజేస్తామని అన్నారు.జిల్లాలో ఎరువులు, యూరియా లభ్యత, సరఫరా పై రైతులకు స్పష్టమైన సమాచారం అందించాలని అన్నారు. జిల్లాలో యూరియా కోసం అనవసరంగా రైతులు లైన్ లో నిలబడకుండా ఎప్పుడు సరఫరా చేస్తామనే అంశం స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. ఆదిలాబాద్, సూర్యాపేట, నిజామాబాద్, నారాయణ పేట వంటి సరిహద్దు జిల్లాలో ఇతర రాష్ట్రాల రైతులకు యూరియా అమ్మకుండా చూడాలని, మన స్టాక్ బ్లాక్ మార్కెట్ కాకుండా బోర్డర్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని అన్నారు.జూన్, జూలై నెలల్లో అధికంగా యూరియా కొనుగోలు చేసిన బయ్యర్స్, రెగ్యులర్ గా కొనుగోలు చేసే బయ్యర్స్ వివరాలను ట్రాక్ చేయాలని, వీరు ఎక్కడైనా యూరియా డైవర్ట్ చేస్తున్నారా పరిశీలించాలని అన్నారు. జిల్లాలలో అవకాశం ఉన్న చోట ప్రత్యామ్నాయంగా డ్రోన్ ద్వారా నానో యూరియా, డిఏపి కాంప్లెక్స్ ప్రోత్సహించాలని సి.ఎస్ తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ రాజ్ వ్యవసాయ అధికారులతో సమీక్షించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న యూరియా వ్యవసాయం కోసం మాత్రమే వినియోగించేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని, వ్యవసాయ అధికారులతో పాటు జిల్లాలో ఇతర ముఖ్యమైన అధికారులతో టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేసి ప్రైవేట్ ఎరువుల డీలర్ల షాపు లను ఆకస్మిక తనిఖీ చేయాలని అన్నారు.ఈ వీసీ లో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## భారతీయ సినిమా నిర్మాణ కేంద్రం హైదరాబాద్

● ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి
● జాతీయ ఫిల్మ్ అవార్డ్సు గ్రహీతలకు సన్మానం...



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : భారతీయ సినిమా నిర్మాణానికి కేంద్రంగా హైదరాబాద్ ను నిలపాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అన్నారు.. సినిమా రంగం ప్రోత్సాహకానికి అవసరమైన చేయూతనందిస్తాంమని ఆయన తెలిపారు. 71వ జాతీయ ఫిల్మ్ అవార్డ్సుల్లో వివిధ విభాగాల్లో ఎంపికైన సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం సాయంత్రం మర్యాదపూర్వకంగా కలిశారు. సినిమా పరిశ్రమ ఎదుర్కొంటున్న సవాళ్లను సినీ ప్రముఖులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి అవార్డు గ్రహీతలైన భగవంత్ కేసరి సినిమా డైరెక్టర్ అనిల్ రావిపూడి, హను మాన్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, హను మాన్ సినిమాకు విజువల్ ఎఫెక్ట్ కు సంబంధించి వెంకట్, శ్రీనివాస్, టీమ్ సభ్యులు, ఫైట్ మాస్టర్స్ నందు, పృథ్వీ, బేబి సినిమా డైరెక్టర్ సాయి రాజేశ్, సింగర్ రోహిత్ లను సన్మానించారు. కార్యక్రమంలో హను మాన్ సినిమా నిర్మాతలు చైతన్య రెడ్డి, నిరంజన్ రెడ్డి, బేబి సినిమా నిర్మాత ఎస్కేఎన్, భగవంత్ కేసరి నిర్మాత గారపాటి సాహు తదితరులు పాల్గొన్నారు.

# అసిఫాబాద్ జిల్లాలో ఎటు చూసినా నీళ్లే



అసిఫాబాద్ : భారీ వర్షాలు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాను అతలాకుతలం చేస్తున్నాయి. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా వాంకిడిలో వాగు ఉప్పొంగడంతో రాకపోకలు కూడా సాధ్యం కావడం లేదు. వాంకిడి మండల భారీ వర్షాల కారణంగా వాగులు పొంగిపొర్లుతున్నాయి. సోమవారం పిప్పర్ గొంది వాగు ఉధృతంగా ప్రవహించడంతో, విద్యార్థులు, గ్రామస్థులు తాడు సహాయంతో వాగును దాటారు. ప్రమాదకర పరిస్థితులు, తమ అవసరాల నిమిత్తం ఈ అవసరం వస్తోందని స్థానికులు చెబుతున్నారు. హుడికిలి వంతెనపైకి వరద నీరు రావడంతో తెలంగాణ - మహారాష్ట్ర

● తెలంగాణ - మహారాష్ట్ర మధ్య నిలిచిన రాకపోకలు ● పొంగిపొర్లుతున్న వాగులు ● తాళ్ల సాయంతో వాగులు దాటుతున్న ప్రజలు

మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. ల్లా సిర్పూర్ హుడికిలి గ్రామ సమీపంలో పెన్ గంగా నది ఉధృతంగా ప్రవహిస్తోంది. వరద నీరు వంతెనపైకి చేరడంతో, సోమవారం సిర్పూర్ తహశీల్దార్ రహీముద్దీన్ అన్ని రకాల రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేయాలని కోరారు. ప్రజలు ప్రయాణం చేయకుండా కంచెలు వేసి సిబ్బందిని నియమించారు. నీటిలో మునిగిన వంతెనలను ఎవరూ దాటరాదని, ప్రమాదకర ప్రయత్నాలు చేయవద్దని అధికారులు సూచించారు.

తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని సిర్పూర్ టి మండలంలో హూదిలి, వెంకట్రావుపేట పొడ్స బ్రిడ్జి వద్ద నీటి ప్రవాహం పెరిగింది. భారీ వర్షాల కారణంగా నది ఉప్పొంగి బ్రిడ్జిని తాకుతూ ప్రవహిస్తోంది. దీంతో స్థానిక తహసీల్దార్, డీఎస్పీఓ, ఎంపీడీఓలు అప్రమత్తంగా ఉండాలన్నారు. రవాణాకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ పర్యవేక్షణను అధికారులు కొనసాగిస్తున్నారు. దీంతో అధికారుల ఆదేశంతో గ్రామాల్లో డబ్బు చాటింపు కార్యక్రమం జరిగింది. వాగులు వరదలు ఉప్పొంగి ప్రవహించే ప్రాంతాల వైపు ఎవరు వెళ్లకూడదని, వాగులు ప్రవహించే వంతెనలు దాటే ప్రయత్నం చేయవద్దని సూచిస్తున్నారు.

ఆసిఫాబాద్, కాగజ్నగర్ పట్టణ కేంద్రాల్లోని రోడ్లన్నీ ఇంకా నీటిలోనే ఉన్నాయి. ప్రాణహిత నది ఉధృతంగా ప్రవహిస్తూండడంతో వాగులన్నీ ఉప్పొంగుతున్నాయి. బెజ్జూర్, సుస్మీర్ వాగు ...కారణంగా గిరిజన గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. తలాయి-భీమారం వద్ద బ్యాక్ వాటర్ రావడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు. చింతలమానేపల్లి దిందా- కేతిని, బాబాసాగర్-నాయకపుగూడ వాగులకు వరద కారణంగా రాకపోకలు నిలిచిపోయాయి.

దహెగాం మండలం ఐనం వద్ద లెవల్ వంతెన పైకి వరద రావడంతో దహెగాం-కాగజ్నగర్ మధ్య వాహనాలు ఆగిపోయాయి. కుమ్రం భీం ప్రాజెక్టులోకి భారీగా వరద వస్తోంది. ప్రాజెక్టు పూర్తి సామర్థ్యం 10 టీఎంసీలు అయినా కట్టబలహీనంగా ఉండటంతో అధికారులు 5 టీసీల నీరు నిల్వ ఉంటే మిగిలిన మొత్తం దిగువకు వదిలేస్తున్నారు. ప్రాజెక్టులోకి వరద వస్తున్నందున లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరిస్తున్నారు.

## ఏడుపాయల వనదుర్గ ఆలయం జలదిగ్బంధం...

● ఆరో రోజు కూడా నీటిలోనే ఏడుపాయల వనదుర్గ ఆలయం
● సింగూరు ప్రాజెక్టు నుంచి నీటి విడుదలతో ఉప్పొంగిన మంజీరా నది ● అమ్మవారి పాదాలను తాకుతూ ప్రవహిస్తున్న వరద



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : ప్రముఖ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గ ఆలయం ఆరో రోజు కూడా జలదిగ్బంధంలోనే కొనసాగుతోంది. సింగూరు ప్రాజెక్టు నుంచి భారీగా నీటిని దిగువకు విడుదల చేయడంతో మంజీరా నది ఉగ్రరూపం దాల్చింది. దీంతో ఏడుపాయల ఆలయ ప్రాంగణం మొత్తం వరద నీటితో నిండిపోయింది. ఆలయం వద్ద ఉన్న వనదుర్గ ఆనకట్టపై నుంచి వరద నీరు ఉధృతంగా ప్రవహిస్తోంది. ఈ వరద ప్రవాహం నేరుగా ఆలయ గర్భగుడిలోకి ప్రవేశించి, అమ్మవారి పాదాలను తాకుతూ రాజగోపురం ముందు నుంచి పారుతోంది. దీంతో ఆలయంలోకి భక్తులను అనుమతించడం సాధ్యం కాని పరిస్థితి నెలకొంది. గత ఆరు రోజులుగా ఇదే పరిస్థితి కొనసాగుతుండటంతో అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల దర్శనం కోసం అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని రాజగోపురం వద్ద ఏర్పాటు చేసి, అక్కడే పూజలు నిర్వహిస్తున్నారు.

భక్తులు రాజగోపురం నుంచే అమ్మవారిని దర్శించుకుంటున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టారు. వరద ప్రవాహం ఎక్కువగా ఉన్న గర్భగుడి వైపు, వనదుర్గ ఆనకట్ట వైపు భక్తులు వెళ్లకుండా పహారా కాస్తున్నారు. మంజీరా నదికి వరద తగ్గే వరకు ఇదే పరిస్థితి కొనసాగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు.

## 21న ఉస్మానియా యూనివర్సిటీకి రేవంత్ రెడ్డి

● 20 ఏళ్లలో తొలి సీఎంగా అరుదైన రికార్డ్
● యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆహ్వానం



హైదరాబాద్ : ఆగస్టు 21న ఓయూలో జరిగే కార్యక్రమానికి రేవంత్ రెడ్డి హాజరు

హైదరాబాద్: ఉస్మానియా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం, ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి. కాశీంలు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆయన నివాసంలో కలిశారు. ఆగస్ట్ 21న ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించబడుతున్న ప్రత్యేక ముఖ్యఅతిథిగా హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయనను ఆహ్వానించారు.

రూ.80 కోట్ల వ్యయంతో రెండు కొత్త హాస్టళ్లు

ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి రెండు కొత్త హాస్టళ్లను ప్రారంభించనున్నారు. రూ.80 కోట్ల వ్యయంతో నిర్మితమైన ఈ హాస్టళ్లు 1200 మంది విద్యార్థులకు వసతి కల్పించగలవు. అలాగే, గిరిజన సంక్షేమ శాఖ సహకారంతో 300 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తే మరో రెండు హాస్టళ్ల నిర్మాణం శంకుస్థాపన కూడా జరుగనుంది. ప్రస్తుతం ఓయూలో 25 హాస్టళ్లలో సుమారు 7,223 మంది విద్యార్థులు సాధించారు. కొత్తగా ప్రారంభించనున్న హాస్టళ్లు అదనపు వసతిని అందిస్తున్నాయి. అదనంగా, దాదాపు రూ.10 కోట్ల వ్యయంతో డిజిటల్ లైబ్రరీ, రీడింగ్ రూమ్ నిర్మాణం కూడా సీఎం భూమిపూజ చేయనున్నారు.

20 ఏళ్ల తర్వాత ఓయూలో తొలి సీఎంగా

అదే రోజు ఓయూలోని టాగూర్ ఆడిటోరియంలో 1000 మందికి పైగా ప్రొఫెసర్లు, విద్యార్థుల సమక్షంలో తెలంగాణ విద్యా రావాల్సిన మార్పులు - ప్రభుత్వ ప్రణాళిక అనే అంశంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగించనున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొననున్నారు. 20 ఏళ్ల తర్వాత ఓయూలో ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించనున్న తొలి సీఎం రేవంత్ రెడ్డి కావడం విశేషం. ఈ సందర్భంగా సీఎం రీసెర్చ్ ఫెలోషిప్ మరియు విదేశీ విద్యార్థుల పర్యటనలకు ఆర్థిక సహాయ పథకాలు కూడా ప్రారంభిస్తున్నట్లు వీసీ ప్రొఫెసర్ కుమార్ మొలుగరం తెలియజేశారు.

# విష జ్వరాలతో విద్యార్థులు

● గురుకులంలోనే ఉంచి అరకొర వైద్యం ● వైద్యం అందక విద్యార్థుల ఆవేదన
● రేవంత్ ప్రభుత్వంపై మాజీ మంత్రి హరీష్‌రావు ఆగ్రహం



సంగారెడ్డి : గురుకులాల్లో విష జ్వరాలు ప్రబలుతుంటే పరిష్కరించే ఆలోచన లేదు, జ్వరం వచ్చిన పిల్లలకు నాణ్యమైన వైద్యం అందించాలన్న సోయి కూడా రేవంత్ ప్రభుత్వానికి ఎందుకు ఉండటం లేదని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్రావు ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తు బంగారుమయం చేస్తానంటూ స్పీచులు దంచే రేవంత్ రెడ్డికి.. సంగారెడ్డి జిల్లా సింగూరు గురుకుల పాఠశాల విద్యార్థుల అవస్థలు కనిపించడం లేదా? అని నిలదీశారు మాజీ మంత్రి హరీశ్రావు.

40 మందికి పైగా విద్యార్థులు విష జ్వరాలతో ఇబ్బంది పడుతుంటే ఆస్పత్రికి తరలించి వైద్యం అందించకుండా రేవంత్ ప్రభుత్వం ఎందుకు చోద్యం చూస్తోందని మండిపడ్డారు. విద్యార్థులను గురుకులంలోనే ఉంచి అరకొర వైద్యం అందించాల్సిన దుస్థితి ఎందుకు వచ్చింది? అని ప్రశ్నించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఇతర విద్యార్థులకు విష జ్వరాలు సోకే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కళ్లు తెరిచి వెంటనే విద్యార్థులను ఆస్పత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గురుకులాల్లో విష జ్వరాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు మాజీ మంత్రి హరీశ్రావు.

కాంట్రాక్టర్లు ధర్నా ..

రేవంతడ్డి రెండేళ్ల పాలనలో పెండింగ్ బిల్లుల కోసం రెండు సార్లు సచివాలయంలో కాంట్రాక్టర్లు ధర్నా చేసే స్థితి రావడం దేశంలో ఇదే మొదటిసారి కావచ్చని మాజీ మంత్రి హరీశ్రావు విమర్శించారు. మొన్న కమీషన్లు ఇవ్వకపోతే బిల్లులు క్లియర్ చేయడం లేదని కాంట్రాక్టర్లు సచివాలయంలోని ఆర్థిక మంత్రి కార్యాలయాన్ని ముట్టడించారని గుర్తుచేశారు. నేడు అదే సచివాలయం సెకండ్ ఫ్లోర్ ఫైనాన్స్ డిపార్ట్మెంట్ ఎదుట కాంట్రాక్టర్ల మెరుపు ధర్నా చేశారని చెప్పుకొచ్చారు. కాంట్రాక్టర్లకు బిల్లులు ఇవ్వడంలో సీనియారిటీ పాటించకుండా, కమీషన్లు దండుకుంటున్నారనడానికి ఇంతకంటే నిదర్శనం ఏం ఉంటుందని ప్రశ్నించారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వమా? లేక స్కాంగ్రెస్ ప్రభుత్వమా? అని ఎద్దేవా చేశారు. ఒక మిషన్ లేదు, విజన్ లేదు, కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉన్నది ఒక్కటే.. టార్గెట్ కమీషన్! అని సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తీరు ఇలాగే కొనసాగితే ప్రజలంతా ఏకమై ఎక్కడిక్కడ నిలదీస్తారు... తస్మాత్ జాగ్రత్త అని హరీశ్రావు హెచ్చరించారు.

## రామంతాపూర్ ఘటన మృతుల కుటుంబాలను పరామర్శించిన మంత్రి దుద్దిళ్ల

తెలంగాణ బ్యూరోప్రతినిధి: రామంతాపూర్లోని గోఖలేనగర్లో శ్రీకృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా నిర్వహించిన ఊరేగింపు రథానికి విద్యుత్ తీగలు తగిలి ఆరుగురు మృతి చెందిన సంగతి తెలిసిందే. మృతుల కుటుంబాలను సోమవారం మంత్రి శ్రీధర్ బాబు పరామర్శించారు. రూ.5 లక్షల నష్టపరిహారం ప్రకటించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా ఆదివారం రాత్ర ఊరేగింపు చేపట్టారు. రథాన్ని లాగుతున్న వాహనం మరమ్మతుకు గురికావడంతో దాన్ని పక్కన నిలిపివేసిన యువకులు.. రథాన్ని చేతులతో లాగుతూ ముందుకు తీసుకెళ్లారు. ఈ క్రమంలో రథానికి విద్యుత్ తీగలు తగిలాయి. దీంతో రథాన్ని లాగుతున్న తొమ్మిది మందికి షాక్ కొట్టడంతో వారంతా ఒక్కసారిగా విసిరేసినట్లు దూరంగా పడిపోయారు.

ఈ క్రమంలో ఐదుగురు అక్కడికక్కడే మృతి చెందగా.. మరొకరు చికిత్స పొందుతూ ప్రాణాలు కోల్పోయారు.

# కాళేశ్వరంలో నీళ్లు లేకున్నా.. గోదావరి బేసిన్ ప్రాజెక్టుల్లో జలకళ



హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లు లేకున్నా.. మేడిగడ్డ ఆనకట్ట కుంగినా, అన్నారం, సుందిళ్లలో నీటిని ఆపకున్నా వర్షాలతో గోదావరి బేసిన్లోని ప్రాజెక్టులన్నీ జలకళ సంతరించుకున్నాయని తెలంగాణ ప్రభుత్వం పేర్కొంది. ఎస్సారెస్పీ, ఎల్లంపల్లి ప్రాజెక్టులు నిండటంతో ఉత్తర తెలంగాణలో వరద కాల్వలతోపాటు మిడ్ మానేరు, ఎల్ఎండీలో క్రమంగా నీటి నిల్వలు పెరుగుతున్నాయని తెలిపింది.మహారాష్ట్ర, ఎగువన గోదావరి పరివాహకంలో కురిసిన వర్షాలతో ఎస్సారెస్పీకి మూడు రోజులుగా ఇన్ ఫ్లో కొనసాగుతోంది. సోమవారం మధ్యాహ్నం లక్షా 25వేల క్యూసెక్కులకు పైగా ఇన్ ఫ్లో ఉండగా.. ఔట్ ఫ్లో 76,867 క్యూసెక్కులకు పైగా ఉంది. కాకతీయ కాల్వకు 5,000 క్యూసెక్కులు, ఎస్సారెస్పీ నుంచి 18 వేల క్యూసెక్కుల నీటిని ఇందిరమ్మ వరద కాల్వ ద్వారా మిడ్ మానేరుకు వదులుతున్నారు. శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టులో నీటి నిల్వ 18.92 టీఎంసీలకు చేరుకొంది. ప్రాజెక్టు గరిష్ఠ నీటి నిల్వ సామర్థ్యం 20.175 టీఎంసీలు. ఎల్లంపల్లి గరిష్ట నీటిమట్టం 148 మీటర్లు కాగా.. ప్రస్తుతం 147.55 మీటర్ల వద్ద నీటిమట్టం ఉంది. ఎస్సారెస్పీ పరివాహకంలో కురిసిన వర్షాలతో 48,293 క్యూసెక్కుల ఇన్ ఫ్లో ఉంది. ప్రాజెక్టు నుంచి హైదరాబాద్ తాగునీటితో పాటు ఎన్టీపీసీకి నీటిని విడుదల చేస్తున్నారు. నంది పంప్ హౌస్కు 6,300 క్యూసెక్కుల నీటిని వదులుతున్నారు. ఆగస్ట్ 13 నుంచి అయిదు రోజులుగా ఎల్లంపల్లి నుంచి మిడ్ మానేరుకు 4.12 టీఎంసీల నీటిని వదిలారు. మిడ్ మానేరు జలాశయంలో 10.81 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ప్రస్తుత నీటి మట్టం 309.63 మీటర్లు ఉండగా.. అది 311.14 మీటర్లకు చేరితే నీటినిల్వ 13.13 టీఎంసీలకు చేరుతుంది. అప్పుడు ఒక పంప్ ఆన్ చేయటం వీలవుతుందని ప్రభుత్వం తెలిపింది. ప్రస్తుతం ఉన్న ఇన్ ఫ్లో ప్రకారం ఆగస్ట్ 20వ తేదీ నుంచి పంపింగ్ ప్రారంభించే అవకాశాలున్నాయని నీటిపారుదలశాఖ ఇంజినీర్లు తెలిపారు. మిడ్ మానేరు నుంచి నాలుగు పంపులు రన్ చేయాలంటే నీటినిల్వ 25.77 టీఎంసీలకు చేరాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## కేటీఆర్ బంధువుకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు

టీసీఏ కార్యదర్శి గురువారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధి: హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్సీఏ) అక్రమాల వ్యవహారంలో మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత కీలక పాత్ర పోషించారని తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) కార్యదర్శి గురువారెడ్డి అన్నారు. హెచ్సీఏ అవకతవకల్లో క్విడ్ప్రోకో జరిగిందని ఆరోపించారు. సీఐడీ దర్యాప్తులో చాలా విషయాలు వెలుగులోకి వస్తున్నాయన్నారు. హైదరాబాద్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్ని రాష్ట్రాల అసోసియేషన్లు నిబంధనలు పాటించాలని బీసీసీఐ చెప్పింది. కోర్టుల్లో కేసులు వేస్తూ హెచ్సీఏ అవకతవకలకు పాల్పడింది. కమిటీల్లో మంత్రులు ఉండొద్దని చెప్పినా బీసీసీఐ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ సబ్ కమిటీలో కేటీఆర్ కొనసాగారు. కేటీఆర్ బంధువు రాజ్ పాకాలకు బీసీసీఐ టికెట్ల కాంట్రాక్ట్ ఇచ్చారు. ఆడిట్ రిపోర్టులోనూ అవకతవకలకు పాల్పడ్డారు. పదేళ్ల నుంచి ఒకే ఆడిట్ రిపోర్టును ప్రతిసారీ కాపీ పేస్ట్ చేసి పాస్ చేస్తున్నారు. ఏటా క్లబ్బుల అభివృద్ధికి రూ. 6.10కోట్లు ఇస్తున్నారు. టీమ్లు లేని క్లబ్బులకు కూడా డబ్బులు ఇచ్చారు. హెచ్సీఏ పరిపాలనా వ్యవహారాలకు కూడా నెలకు రూ. 12కోట్లు కేటాయించారు. నెలకు అంత ఎలా ఖర్చు చేస్తున్నారు? అని గురువారెడ్డి ప్రశ్నించారు.

## శ్రీరాంసాగర్ ప్రాజెక్టు 35 గేట్లు ఎత్తివేత

### గోదావరిలోకి భారీగా వరద విడుదల

నిజామాబాద్ : నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు లోకి భారీగా వరద నీరు వచ్చి చేరుతుండటంతో అధికారులు ప్రాజెక్టు గేట్లను ఎత్తివేశారు. ఎగువ ప్రాంతాలలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రాజెక్టులోకి వరద ఉధృతి కొనసాగుతోంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా. నీటిమట్టం 1089.3 అడుగులకు చేరింది. ప్రస్తుతం ప్రాజెక్టులో 74.425 టీఎంసీల నీటి నిల్వ ఉంది.ప్రాజెక్టులోకి 1,25,400 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుండగా, దిగువ ప్రాంతాలకు వరద ముప్పు లేకుండా జాగ్రత్తగా వ్యవహరిస్తున్నారు.

దీనిలో భాగంగా, అధికారులు 35 వరద గేట్లను ఎత్తివేసి 1,25,000 క్యూసెక్కుల నీటిని గోదావరి నదిలోకి విడుదల చేశారు. ప్రాజెక్టు నుంచి మొత్తం 1,51,867 క్యూసెక్కుల అవుట్ఫ్లో కొనసాగుతోంది.ప్రాజెక్టు నుంచి భారీగా నీటి విడుదల జరుగుతున్న నేపథ్యంలో, గోదావరి నదీ తీర ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు.

# కేంద్రం యూరియా ఇవ్వడం లేదు..

● పార్లమెంటులో కాంగ్రెస్ ఏంపీల వాయిదా తీర్మానం ● ఇంకా 6.60లక్షల మెట్రిక్ టన్నులు సరఫరా చేయాల్సి ఉందన్న చామల



ఢిల్లీ: తెలంగాణ రాష్ట్రంలో యూరియా కొరతపై పార్లమెంటులో తెలంగాణ కాంగ్రెస్ ఏంపీలు వాయిదా తీర్మానం ఇచ్చారు. వాయిదా తీర్మాన ప్రతిపాదనను లోకసభ సెక్రటరీ జనరల్కు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి పంపారు. ఈ ఏడాది ఖరీఫ్ సీజన్కు తెలంగాణ రాష్ట్రానికి 9.80 లక్షల మెట్రిక్ టన్నులు యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు. కానీ ఇప్పటి వరకు కేవలం 4.50 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా మాత్రమే సరఫరా చేసిందని చెప్పారు. ఆగస్టు 13వ తేదీ వరకు ఇంకా 6.60 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా రాష్ట్రానికి సరఫరా చేయాల్సి ఉందని చామల పేర్కొన్నారు. ఇందువల్ల రాష్ట్రంలో 2.10 లక్షల మెట్రిక్ టన్నులు యూరియా కొరత ఏర్పడినట్లు ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్రంలో పంటలకు అవసరమైన యూరియా దొరకక రైతుల్లో ఆందోళనకర పరిస్థితులు నెలకొన్నట్లు ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. యూరియా కొరత ఏర్పడి రాష్ట్రంలో తీవ్ర గందరగోళ పరిస్థితులకు దారితీసినట్లు వెల్లడించారు.



# దేశ ఉపరాష్ట్రపతి ఎన్డీఏ అభ్యర్థిగా

# సి.పి. రాధాకృష్ణన్

## రాష్ట్రీయ స్వయం సంఘ్‌తో విడదీయరాని అనుబంధం

## అంటరానితనం నిర్మూలనపై 93 రోజుల రథయాత్ర

## ప్రధాని మోడీతో పాటు కూటమి పక్షాలతో చర్చించి ఖరారు

## సెప్టెంబర్ 9న ఉప రాష్ట్రపతి ఎన్నిక ఏకగ్రీవం లాంఛనమే

**తమిళనాడుకు చెందిన సీనియర్ రాజకీయ నాయకుడు, 67 ఏళ్ల వయసున్న ఓబీసీ వర్గానికి చెందిన సీపీ రాధాకృష్ణన్ ను ఉపరాష్ట్ర పతి అభ్యర్థిగా ఎంపికయ్యారు. . సుదీర్ఘకాలం పాటు భారతీయ జనతా పార్టీలో పని చేసిన రాధాకృష్ణన్.. సంఘ్ పరివార్తో కూడా బలమైన అనుబంధాన్ని ఏర్పరుచుకున్నారు. ఆయన గతంలోనే రెండుసార్లు లోక్సభ సభ్యుడిగా కోయంబత్తూర్ నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు. అలాగే 2004 నుంచి 2007 వరకు తమిళనాడు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కూడా బాధ్యతలు నిర్వర్తించారు. రాజకీయ అనుభవం, నిబద్ధత, నిస్వార్థ సేవను దృష్టిలో ఉంచుకుని బీజేపీ అధిష్టానం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన మహారాష్ట్ర గవర్నర్ గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. అంతకుముందు దాదాపు ఒకటిన్నర సంవత్సరాలు జార్కండ్ గవర్నర్ గా పనిచేశారు. తెలంగాణ గవర్నర్ గా పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ గా భారత రాష్ట్రపతి నియమితులయ్యారు. సీపీ రాధాకృష్ణన్ గురించి ఓ సారి పరికిస్తే....**

రాధాకృష్ణన్ అభ్యర్థిత్వాన్ని బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్లమెంటరీ బోర్డు సమావేశం అనంతరం ప్రకటించారు. ఈ సందర్భంగా నడ్డా మాట్లాడుతూ.. రాధాకృష్ణన్ ఒక నిస్వార్థ, నిజాయితీపరుడైన నాయకుడని అన్నారు. ఆయన రాజ్యాంగ పదవికి పూర్తి అర్హుడని పేర్కొన్నారు. రాధాకృష్ణన్ను ఏకగ్రీవంగా ఉపరాష్ట్రపతిగా ఎన్నుకోవాలని కూడా ఆయన అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. రాధాకృష్ణన్ రాజకీయ జీవితం, పాలనా అనుభవం, పార్టీకి చేసిన సేవలను పరిగణనలోకి తీసుకుని ఈ నిర్ణయం తీసుకున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. చూడాలి మరి ఏం జరగబోతుంది అనేది.

### శివారాధకుడు

సీనియర్ జర్నలిస్ట్ ఉమేశ్ చతుర్వేది ప్రకారం, సీపీ రాధాకృష్ణన్ శివారాధకుడు. ఆయన పూర్తిగా శాఖాహారి. ప్రతీరోజు పూజ కోసం చాలా సమయం కేటాయిస్తారు. ఆయన మామయ్య కోయంబత్తూరుకు చెందిన కాంగ్రెస్ ఎంపీ. అయినప్పటికీ రాధాకృష్ణన్ చిన్నతనం నుంచే ఆర్ఎస్ఎస్, జనసంఘ్లు పట్ల ఆకర్షితులయ్యారు. వారితో అనుబంధం కొనసాగించారు. ఆయన ఓబీసీ వర్గానికి చెందినవారు. ఆయనకు హిందీ పెద్దగా రాదు. ఆయన తండ్రి ఎల్ఐసీలో పనిచేసేవారు.సీపీ రాధాకృష్ణన్కు మామిడి పండ్లు అంటే చాలా ఇష్టం. ఎవరైనా ఆయన ఇంటికి వస్తే, భోజనం పెట్టకుండా పంపించరు. ఆయనకు స్పిన్నింగ్ మిల్లు ఉంది. ఈ ఫ్యాక్టరీని మాంచెస్టర్లో టెక్స్టైల్ ఇంజినీరింగ్ చదివిన ఆయన కుమారుడు నిర్వహిస్తున్నారు.



### క్రీడాకారునిగా

అత్యుత్సాహపూరిత క్రీడాకారుడు, శ్రీ రాధాకృష్ణన్ టేబుల్ టెన్నిస్లో కళాశాల ఛాంపియన్ మరియు లాంగ్ డిస్టెన్స్ రన్నర్. ఆయనకు క్రికెట్ మరియు వాలీబాల్ కూడా నచ్చాయి.

### నాలుగు దశాబ్దాలకు పైగా అనుభవం

అక్టోబర్ 20, 1957న తమిళనాడులోని తిరుప్పూర్లో జన్మించిన శ్రీ రాధాకృష్ణన్ వ్యాపార పరిపాలనలో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆర్ఎస్ఎస్ స్వయంసేవక్గా ప్రారంభమైన ఆయన 1974లో భారతీయ జనసంఘ్ రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యుడయ్యారు. 1996లో, శ్రీ రాధాకృష్ణన్ తమిళనాడులో బిజెపి కార్యదర్శిగా నియమితులయ్యారు. 1998లో కోయంబత్తూరు నుంచి ఆయన తొలిసారి లోక్సభకు ఎన్నికయ్యారు. 1999లో ఆయన తిరిగి లోక్సభకు ఎన్నికయ్యారు.ఎంపీగా ఉన్న కాలంలో, ఆయన టెక్స్టైల్స్ కోసం పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ ఛైర్మన్గా పనిచేశారు. ఆయన పబ్లిక్ సెక్టార్ అండర్టేకింగ్స్ కోసం పార్లమెంటరీ కమిటీ (పిఎస్యులు) మరియు ఫైనాన్స్ కోసం కన్సల్టేటివ్ కమిటీలో కూడా సభ్యుడు. స్టాక్ ఎక్స్ఛేంజ్ స్కామ్పై దర్యాప్తు చేస్తున్న పార్లమెంటరీ ప్రత్యేక కమిటీలో ఆయన సభ్యుడు.
2004లో, శ్రీ రాధాకృష్ణన్ పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో భాగంగా ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీని ఉద్దేశించి ప్రసంగించారు. తైవాన్కు వెళ్లిన మొదటి పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో కూడా ఆయన సభ్యుడు.
2004 మరియు 2007 మధ్య, శ్రీ రాధాకృష్ణన్ తమిళనాడులో బిజెపి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేశారు. పాత్రలో, ఆయన 93 రోజుల పాటు కొనసాగిన 19,000 కి.మీ. 'రథయాత్ర'ను చేపట్టారు. భారతదేశంలోని అన్ని నదుల అనుసంధానం, ఉగ్రవాదాన్ని నిర్మూలించడం, ఏకరీతి పౌర నియమావళిని అమలు చేయడం, అంటరానితనాన్ని తొలగించడం మరియు మాదకద్రవ్యాల ముప్పును ఎదుర్కోవడం వంటి డిమాండ్లను హైలైట్ చేయడానికి ఈ యాత్ర నిర్వహించబడింది. వివిధ కారణాల కోసం ఆయన మరో రెండు పాదయాత్రలకు నాయకత్వం వహించారు.
2016లో, శ్రీ రాధాకృష్ణన్ కొచ్చిలోని కాయిర్ బోర్డు ఛైర్మన్గా నియమితులయ్యారు, ఆ పదవిలో ఆయన నాలుగు సంవత్సరాలు కొనసాగారు. ఆయన నాయకత్వంలో, భారతదేశం నుండి కాయిర్ ఎగుమతులు రూ. 2532 కోట్లకు చేరుకున్నాయి. 2020 నుండి 2022 వరకు, ఆయన కేరళకు బిజెపికి అఖిల భారత ఇన్చార్జ్గా ఉన్నారు.
ఫిబ్రవరి 18, 2023న, శ్రీ రాధాకృష్ణన్ జార ండ్ గవర్నర్గా నియమితులయ్యారు. తన మొదటి నాలుగు నెలల్లోనే, ఆయన జార ండ్లోని 24 జిల్లాలకు పర్యటించి, పౌరులు మరియు జిల్లా అధికారులతో సంభాషించారు.

### పలుదేశాలలో పర్యటన

విస్తృతంగా ప్రయాణించిన శ్రీ రాధాకృష్ణన్, అమెరికా, యుకె, ఫ్రాన్స్, జర్మనీ, ఇటలీ, స్పెయిన్, పోర్చుగల్, నార్వే, డెన్మార్క్, స్వీడన్, ఫిన్లాండ్, బెల్జియం, హాలండ్, టర్కీ, చైనా, మలేషియా, సింగపూర్, తైవాన్, థాయిలాండ్, ఈజిప్ట్, యుఎఇ, బంగ్లాదేశ్, ఇండోనేషియా మరియు జపాన్ దేశాలను సందర్శించారు.



## రాజకీయాల్లో కీలక మలుపు..



సీ.పీ రాధాకృష్ణన్ కు బీజేపీ తో ఎంతో కలిసి పని చేస్తున్న. బీజేపీ దివంగతనేత అద్వానీతో కలిసి పని చేసిన సందర్భం ఉంది 1998 ఏడాదిలో కేంద్రంలో బీజేపీ పట్టు బలోపేతం చేసుకుంటున్న సమయంలోఅనూహ్యంగా సిపి రాధాకృష్ణన్కు కోయంబత్తూర్ సీటు టికెట్ ఇచ్చారు. ఈయన ఎన్నికల ప్రచారానికి అప్పటి నేత అద్వానీ రావాల్సిన తరుణమది. అప్పటికే బీజేపీకి , ముస్లిమ్ లకు మధ్య గొడవలు బాగా జరుగుతున్న సమయంలో ఆ ప్రభావం సీసీ రాధాకృష్ణన్, అద్వానీ ర్యాలీపై కూడా చూపించింది. 1997 ఫిబ్రవర్ 14 మధ్యాహ్నం కొయంబత్తూరులో ర్యాలీ వేదిక కు వస్తున్న వారిపూ 12కు పైగా బాంబు పేలుళ్లు జరిగాయి. . రద్దీగా ఉండే మార్కెట్లు, బస్ స్టేషన్లు మరియు ప్రధాన రహదారులను లక్ష్యంగా వేసిన బాంబులతో 58 మంది చనిపోగా, 200 కు పైగా గాయపడ్డారు . అయితే అద్వానీ, సీపీ రాధాకృష్ణ అదృష్టం బావనుండి...ఆ రోజు వారి కారు కాస్త ఆలస్యంగా బయలుదేరడంతో ప్రాణాలతో తప్పించుకున్నారు. . వీటి వెనుక అల్ ఉమ్మా అనే ఛాందసవాద సంస్థ హస్తం ఉందని తేలింది. ఈ బాంబు పేలుళ్ల వెనుక ఎస్ ఏ బద్రుద్దీన్ అతని సంస్థ అల్ ఉమ్మా పై చర్యలలో భాగంగా వారి స్థావరాలపై , దర్యాప్తు సంస్థలు దాడులు చేసుకుని, ఆర్ డిఎక్స్ బాంబులు, జెలటిన్ స్టిక్స్ స్వాధీనం చేసుకోగా . ఈ కేసులో 2007లో 18 మంది దోషులకు జీవిత ఖైదు విధించారు.ఈ బాంబు పేలుళ్లు సీపీ రాధాకృష్ణ కు బాగా కలిసి వచ్చాయి. సానుభూతితో ఎన్నికల్లో అఖండ విజయం సాధించారు. హిందూ ఓటర్లు ఆయనను భారీ మెజారిటీతో గెలిపించారు. దీంతో బీజేపీ దక్షిణ భారత్ లోకి రావడం మొదలైంది. మరోవైపు కోయంబత్తూరు పేలుడు కేవలం ఉగ్రవాద దాడి మాత్రమే కాదు, ఆ యుగ రాజకీయాల్లో ఒక కీలక మలుపు. ఆ రోజు జరిగిన పేలుళ్లలో అద్వానీ చిక్కుకుని ఉంటే.. బహుశా భారత రాజకీయాల దిశ మారి ఉండేది.

### అందరికీ కృతజ్ఞతలు

: భారత రాజకీయాల్లో కీలకమైన ఉపరాష్ట్రపతి ఎన్నికలకు సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలోనే అధికార భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ (ఎన్డీఏ).. మహారాష్ట్ర గవర్నర్ సీపీ రాధాకృష్ణన్ను ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా ఎంపిక చేసి అందరినీ ఆశ్చర్య పరిచింది. తనను ఈ ప్రతిష్టాత్మక పదవికి ఎంపిక చేసినందుకు ఆయన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, భారతీయ జనతా పార్టీ అధిష్టానానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్ణయంపై ఆయన ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. దేశ సేవ చేసేందుకు తనకు అరుదైన అవకాశం లభించిందని ఉద్వేగభరిత పోస్ట్ చేశారు. తనకు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డాకు, అలాగే పార్టీ పార్లమెంటరీ బోర్డు సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. దేశం కోసం తన చివరి శ్వాస వరకు నిస్వార్థంగా, కష్టపడి పని చేస్తానని సీపీ రాధాకృష్ణన్ తన సందేశంలో పేర్కొన్నారు. ఆయన చేసిన ఈ వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా రాజకీయ వర్గాల్లో, ప్రజల్లో చర్చకు దారితీశాయి. కచ్చితంగా ఆయనే కాబోయే ఉపరాష్ట్రపతి అంటూ అంతా అభిప్రాయ పడుతున్నాడు.

## ఏకగ్రీవం కావాలని కోరుకుంటున్నాం...



తదుపరి ఉపరాష్ట్రపతిని ఏకగ్రీవంగా ఎన్నుకోవాలని కోరుకుంటున్నాం, దీని కోసం మేం ప్రతిపక్ష నాయకులను సంప్రదించామని బిజెపి అధ్యక్షుడు జెపి నడ్డా పేర్కొన్నారు. అనారోగ్య కారణాలతో జగదీప్ ధంఖర్ జూలై 21న ఉపరాష్ట్రపతి పదవికి రాజీనామా చేశారు, ఆ తర్వాత ఉపరాష్ట్రపతి పదవికి ఎన్డీఏ అభ్యర్థి ఎవరు అనే దానిపై పలువురి పేర్లు ప్రచారం జరిగాయి. త్వరలో మహారాష్ట్రకు కొత్త గవర్నర్ రావచ్చు. రాష్ట్ర గవర్నర్ సి.పి. రాధాకృష్ణన్‌ను ఎన్డీఏ తరపున ఉ పరాష్ట్రపతి పదవికి అభ్యర్థిగా ఎంపిక చేయగా.. త్వరలో రాష్ట్ర గవర్నర్ పదవిని మరొక సీనియర్ నాయకుడికి అప్పగించనున్నారు. ప్రధాని మోదీ రాధాకృష్ణ పేరును ఆమోదించినట్లు సమాచారం.

## 'తమిళనాడు మోదీ'



సీపీ రాధాకృష్ణన్ను తమిళనాడు మోదీ అని పిలుస్తారు. ఆయనను దక్షిణ భారతదేశంలో బీజేపీకి మూల స్తంభం అని మరికొందరు అంటారు. 16 ఏళ్ల వయస్సులోనే ఆయన ఆర్ఎస్ఎస్, జనసంఘ్లో చేరారు. స్వయంగా తమిళనాడు బీజేపీ జెండా ఎగురవేశారు. అందుకే ఆయనను తమిళనాడు మోదీ అని పిలుస్తుంటారు.అప్పట్లో తమిళనాడులో ద్రవిడ పార్టీలు, కాంగ్రెస్ హవా ఉండేది. అయితే 1998 లోక్సభ ఎన్నికల్లో సీపీ రాధాకృష్ణన్ డీఎంకే అభ్యర్థి కేఆర్ సుబ్బియన్పై దాదాపు 1.5 లక్షల తేడాతో గెలిచారు. ఆ ఎన్నికల్లో రాధాకృష్ణన్కు 4.49 లక్షల ఓట్లు, డీఎంకే అభ్యర్థికి 3.04 లక్షల ఓట్లు రాగా, కాంగ్రెస్ అభ్యర్థి ఆర్ కృష్ణన్కు కేవలం 40,739 ఓట్లు మాత్రమే వచ్చాయి. ఇది దక్షిణ భారతదేశంలో బీజేపీకి అతిపెద్ద విజయం.వాజ్పేయి ప్రభుత్వం మైనారిటీ లేక కూలిపోవడంతో 1999లో మళ్లీ ఎన్నికలు జరిగాయి. ఈసారి రాధాకృష్ణన్కు ఏకంగా 49.21 శాతం ఓట్లు వచ్చాయి. ఆ ఎన్నికల్లో తన ప్రత్యర్థి సీపీఐ నాయకుడు ఆర్ నల్లకన్నుపై 55 వేలకు పైగా ఓట్లతో రాధాకృష్ణన్ గెలుపొందారు. అయితే 2004 ఎన్నికల్లో ఆయన సీపీఐకు చెందిన కె. సుబ్బరాయన్ చేతిలో 60 వేల ఓట్ల తేడాతో ఓడిపోయారు. ఇకపై 2014లో మోదీ వేవ్ మధ్య బీజేపీ మళ్లీ సీపీ రాధాకృష్ణన్ను బరిలోకి దింపింది. అప్పుడు ఏడీఎంకే అభ్యర్థి పి.నాగరాజన్తో ప్రత్యక్ష పోటీ ఏర్పడింది. ఆ ఎన్నికల్లో రాధాకృష్ణన్కు 33 శాతం ఓట్లు రాగా, నాగరాజన్ 36 శాతం ఓట్లు సాధించి విజయం పొందారు.




# మూడు ఫార్మాట్లకు కెప్టెన్‌గా గిల్ ?



టీమిండియా త్వరలో ఆసియాకప్ టి20 సిరీస్ ఆడనుంది. మంగళవారం నాడు జట్టును బీసీసీఐ సెలక్షన్ కమిటీ ప్రకటించే అవకాశం ఉంది. టెస్ట్ జట్టు కెప్టెన్ శుభ్మన్ గిల్ను ఎంపిక చేస్తారా, లేదా అనే చర్చ జరుగుతోంది. ఇదిలావుంచితే నాయకత్వంపై కూడా డిస్కషన్ నడుస్తోంది. టి20 టీమ్ కెప్టెన్గా సూర్యకుమార్ యాదవ్ ఉన్నాడు కదా, ఇంక డిస్కషన్ ఏముంది అంటారా? దీని గురించి కాదు. మూడు ఫార్మాట్లకు ఒకరే కెప్టెన్గా ఉండాలనే చర్చ తాజాగా తెరపైకి వచ్చింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి టెస్టులకు గుడ్ బై చెప్పినప్పుడు జట్టు పగ్గాలు ఎవరికి ఇవ్వాలనే దానిపై పెద్ద కసరత్తే జరిగింది. బుమ్రా కెప్టెన్సీ నిరాకరించడంతో కేఎల్ రాహుల్ టెస్ట్ టీమ్ సారథి అవుతాడని చాలా మంది అనుకున్నారు. అనూహ్యంగా సెలక్షన్ కమిటీ శుభ్మన్ గిల్వైపు మొగ్గు చూపింది. దీర్ఘకాల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని యువ నాయకత్వానికే బీసీసీఐ ఓటు వేసింది. కెప్టెన్ హోదాలో ఇంగ్లీషు గడ్డపై లాంగ్ ఫార్మాట్ ఆడిన గిల్.. అంచనాలకు మించి ఆడడంతో అతడిపై భ్రమలు తొలగిపోయాయి. అందరి కంటే ఎక్కువ పరుగులు సాధించడంతో పాటు సిరీస్ను సమం చేయడంతో గిల్ నాయకత్వ పటిమపై భారత్ క్రికెట్ అభిమానులకు నమ్మకం కుదిరింది.

**రోహిత్ తర్వాత అతడికే :** ఇక ఇప్పుడు మూడు ఫార్మాట్లకు ఒక్కరే కెప్టెన్ ఉంటే బాగుంటుందన్న చర్చ మొదలైంది. ప్రస్తుతం వన్డే జట్టుకు రోహిత్ శర్మ, టీ20 టీమ్కు సూర్యకుమార్ యాదవ్, టెస్ట్ జట్టు కెప్టెన్గా గిల్ ఉన్నారు. రోహిత్కు వయసు మీద పడుతుడడంతో అతడు ఎంతకాలం కెప్టెన్గా కొనసాగుతాడన్న ప్రశ్న ఉత్పన్నమవుతోంది. 2027లో సౌతాఫ్రికాలో జరిగే వన్డే వరల్డ్ కప్ నాటికి హిట్మాన్కు 40 ఏళ్లు నిండుతాయి. అప్పటి వరకు జట్టులో ప్లేయర్గా మాత్రమే కొనసాగుతాడని కొంతమంది నమ్ముతున్నారు. దీంతో గిల్కు వన్డే జట్టు పగ్గాలు అప్పగించే చాన్స్ ఉందని విశ్లేషకులు గట్టిగా నమ్ముతున్నారు. వన్డేల్లో గిల్కు మంచి ట్రాక్ రికార్డు ఉంది కాబట్టి రోహిత్ తర్వాత కెప్టెన్సీ చాన్స్ అతడికేనని విశ్లేషిస్తున్నారు. స్పై డిప్యూటీగా గిల్టి20 జట్టు కెప్టెన్ సూర్యకుమార్ స్పోర్ట్స్ హెర్నియా ఆపరేషన్ నుంచి కోలుకుని ఆసియా కప్ దేందుకు రెడీ అవుతున్నాడు. అతడికి డిప్యూటీగా అక్షర్ పటేల్ వ్యవహరిస్తున్నాడు. జట్టు సుదీర్ఘ ప్రయోజనాలను లెక్కలోకి తీసుకుని అక్షర్ను టి20 టీమ్ వైస్ కెప్టెన్సీ నుంచి తప్పిస్తారని ప్రచారం జరుగుతోంది. గిల్ను సూర్యకుమార్కు డిప్యూటీగా నియమించి మూడు ఫార్మాట్ల నాయకత్వ బాధ్యతలు మోసేలా తీర్చిదిద్దాలని బీసీసీఐ భావిస్తున్నట్టు సమాచారం. వచ్చే ఏడాది టి20 వరల్డ్కప్ నాటికి మూడు ఫార్మాట్లకు కెప్టెన్గా గిల్ను నియమించేలా కసరత్తు జరుగుతోందని టైమ్స్ ఆఫ్ ఇండియా తన కథనంలో పేర్కొంది.

**మూడిటికి ఒక్కరే బెస్ట్ :** గత ఫలితాలు చూసుకుంటే మూడు ఫార్మాట్లకు కెప్టెన్ ఒక్కరే ఉన్నప్పుడు టీమిండియా మంచి ఫలితాలు సాధించింది. ఎంఎస్ ధోని పొట్టి ఫార్మాట్ కెప్టెన్గా ఉన్నప్పుడు 2007లో మన జట్టు టి20 ప్రపంచకప్ విజేతగా నిలిచింది. 2011లో అతడిని మూడు ఫార్మాట్ల కెప్టెన్సీ అప్పగించడంతో.. అదే ఏడాది టీమిండియా వన్డే వరల్డ్కప్ గెలిచింది. ధోని నాయకత్వంలోనే 2013లో ఇంగ్లీషు గడ్డపై చాంపియన్స్ ట్రోఫీ సొంతం చేసుకుంది. మూడు ఫార్మాట్లలోనూ రోహిత్ శర్మ కెప్టెన్గా ఉన్నప్పుడే 2024లో రెండోసారి టి20 ప్రపంచకప్ విజేత కాగలిగింది. 2015- 17 మధ్య కాలంలో టీమిండియాకు ఇద్దరు నాయకత్వం వహించారు. పొట్టి ఫార్మాట్కు ధోని, టెస్టులకు కోహ్లి సారథులుగా ఉన్నారు.

**సేమ్ సిట్యుయేషన్:** ధోని నుంచి కోహ్లికి వన్డే కెప్టెన్సీ బదలాయింపు సులువుగానే జరిగిందని టైమ్స్ ఆఫ్ ఇండియాతో నేషనల్ సెలెక్టర్ దేవాంగ్ గాంధీ చెప్పారు. 'అప్పటికే టెస్టు కెప్టెన్గా కోహ్లి దూసుకుపోతున్నాడు. వన్డేల్లోనూ బాగా ఆడుతున్నాడు. అదే సమయంలో ధోని.. రిటైర్మెంట్కు ముందు కొద్ది రోజులు ఎటువంటి బాధ్యతలు లేకుండా క్రికెట్ ఆడాలని భావించాడు. దీంతో ఎటువంటి ఆటంకాలు లేకుండా ధోని నుంచి కోహ్లికి నాయకత్వ బాధ్యతల బదలాయింపు జరిగింది. ఇప్పుడు గిల్కు కూడా అలాంటి పరిస్థితి ఉంద'ని దేవాంగ్ గాంధీ అభిప్రాయపడ్డారు. సుదీర్ఘకాలం భారత క్రికెట్ను గిల్ ఏలుతాడని టీమిండియా మాజీ హెడ్కోచ్ రవిశాస్త్రి (%=ఖుజఱ వాష్టుర్‌తీఱ%) చేసిన వ్యాఖ్యలు ఇక్కడ ప్రస్తావనార్హం.

**వర్క్లోడ్ తట్టుకోగలరా?**

ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, సౌతాఫ్రికా, ఇంగ్లండ్ జట్లకు ఇద్దరేసి కెప్టెన్లు ఉన్నారు. మూడు ఫార్మాట్లకు ఒకరే కెప్టెన్గా ఉంటే వర్క్లోడ్ తట్టుకోగలరా అనే ప్రశ్న ఎదురవుతోంది. అయితే బౌలర్లతో పోలిస్తే బ్యాటర్లపై కెప్టెన్సీ భారం తక్కువగా ఉంటుందని భారత్ స్ట్రెంత్ అండ్ కండీషనింగ్ మాజీ కోచ్ రాంజీ శ్రీనివాసన్ అభిప్రాయపడ్డారు. ఇంకా చాలా కాలం పాటు క్రికెట్ ఆడే సత్తా గిల్కు ఉంది కాబట్టి అతడికిది సానుకూల అంశం అవుతుందని పేర్కొన్నారు. ప్రస్తుతానికి గిల్ను సూర్యకుమార్ డిప్యూటీ నియమిస్తే అతడికి అనుభవం పెరుగుతుందని, గిల్ను పరీక్షించడానికి వచ్చే టి20 ప్రపంచకప్ వరకు తగినంత సమయం కూడా ఉంటుందని అంటున్నారు. చూద్దాం మరి ఏమవుతుందో!

# ఆసియా కప్‌లో శ్రేయస్‌కి చోటు



టీమిండియా మిడిలార్డర్ బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ గురించి భారత మాజీ క్రికెటర్ ఆకాశ్ చోప్రా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. జట్టులో అతడి కంటే మొనగాడు మరొకరు లేరని.. ఆసియా కప్-2025 టోర్నమెంట్లో శ్రేయస్ను తప్పక ఆడించాలని మేనేజ్మెంట్కు సూచించాడు. కాగా సెప్టెంబరు 9- 28 మధ్య ఆసియా కప్ టీ20 టోర్నీ జరుగనుంది.

ఈ క్రమంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి మంగళవారం జట్టును ప్రకటించే అవకాశం ఉంది. అయితే, ఈ జట్టులో శ్రేయస్ అయ్యర్కు చోటు దక్కకపోవచ్చనే కథనాలు వెలువడుతున్నాయి. ఈ నేపథ్యంలో కామెంటేటర్ ఆకాశ్ చోప్రా తన అభిప్రాయాలను సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.

**టీమిండియాలో అతడికంటే మొనగాడెవడు?**

"శ్రేయస్ అయ్యర్ గురించి కచ్చితంగా చర్చ జరగాలి. ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో మధ్య ఓవర్లలో శ్రేయస్ అయ్యర్ కంటే గొప్పగా ఆడిన మొనగాడు లేడు. ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెడతాడు. కావాలనుకున్నపుడు బౌండరీలు బాదుతాడు.

అంతేకాదు.. మరో ఎండ్లో ఉన్న బ్యాటర్గా ఒత్తిడి పడకుండా తానే అంతా చూసుకుంటాడు. ఇక ఈ ఏడాది ఐపీఎల్లోనూ శ్రేయస్ అదరగొట్టాడు. ఎన్నో అంచనాలు, ఒత్తిళ్ల నడుమ.. తన కెరీర్లోనే అత్యుత్తమ ఐపీఎల్ ఆడాడు.

**వాళ్లంతా అలాగే వచ్చారు కదా!**

భారత టీ20 జట్టును ఐపీఎల్ ప్రదర్శనల ద్వారానే ఎంపిక చేస్తున్నారు కదా! వరుణ్ చక్రవర్తి, రింకూ సింగ్, హర్షిత్ రాణా, అభిషేక్ శర్మ, సంజూ శాంసన్.. ఇలా అందరూ అలా జట్టులోకి వచ్చిన వాళ్లే. కాబట్టి శ్రేయస్ అయ్యర్ కూడా ఆసియా కప్ టీ20 టోర్నీలో ఆడేందుకు అర్హుడు అవుతాడు.

ఇక ప్లేయింగ్ ఎలెవన్ నుంచి తిలక్ వర్మను తప్పించినట్లయితే.. శ్రేయస్ అయ్యర్ మూడు లేదంటే నాలుగో స్థానంలో సరిగ్గా ఫిట్ అవుతాడు. ఒకవేళ శ్రేయస్ను ఐదో స్థానంలో ఆడిస్తే.. టీ20 క్రికెట్లో అది లోయర్ ఆర్డర్ లాంటిదే" అని ఆకాశ్ చోప్రా పేర్కొన్నాడు.

**ఐపీఎల్లో ధనాధన్.. ఫటాఫట్**

కాగా ఐపీఎల్-2024లో కోల్కతా నైట్ రైడర్స్ కెప్టెన్గా జట్టుకు టైటిల్ అందించిన శ్రేయస్ అయ్యర్ను.. మెగా వేలానికి ముందు ఆ ఫ్రాంఛైజీ వదులుకుంది. ఈ క్రమంలో ఈ ముంబై బ్యాటర్ వేలంలోకి రాగా.. పంజాబ్ కింగ్స్ రికార్డు స్థాయిలో రూ. 26.75 కోట్లకు అయ్యర్ను కొనుగోలు చేసి సారథిగా నియమించింది.

ఇక ఈ సీజన్ ఆరంభం నుంచే దూకుడుగా ఆడిన శ్రేయస్ అయ్యర్ ఇటు బ్యాటర్గా.. అటు కెప్టెన్గా అద్భుత ప్రదర్శన కనబరిచాడు. 17 మ్యాచ్లలో కలిపి 604 పరుగులు చేసిన ఈ కుడిచేతి వాటం బ్యాటర్.. పంజాబ్ను ఫైనల్కు చేర్చాడు. అయితే, టైటిల్ పోరులో ఆర్సీబీ చేతిలో ఆరు పరుగుల తేడాతో ఓడటంతో శ్రేయస్, పంజాబ్కు భంగపాటు తప్పలేదు.

# స్పీడ్ డెమన్స్ ఢిల్లీ విజయం

- ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2025లో
- ప్రకటించిన ఇండియన్ రేసింగ్ స్టార్ సాయి సంజయ్.
- ఫార్ములా 4 లో, రేస్ 1 ను గెలుచుకున్న వాసిలిస్ అపోస్టోలిడిస్
- రేస్ 2 లో విజయం సాధించిన ఇషాన్ మాదేష్

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ అద్భుతమైన మరియు థ్రిల్లింగ్ అనుభవాన్ని అందించింది. కారి మోటార్ స్పీడ్వేలో మరో యాక్షన్తో నిండిన రోజును అందరికి తెలిసేలా చేసింది. మొదటిరోజు, రౌల్ హైమాన్ ఐఆర్ ఎల్ డ్రైవర్ ఏ రేస్లో ఆధిపత్యం చెలాయించి, ఈ ఫెస్టివల్ కు ఒక ఊపుని తీసుకువచ్చాడు. ఇంక రెండో రోజు, కోయంబత్తూరులో జరిగిన ఐఆర్ ఎల్ డ్రైవర్ బి రేస్లో స్పీడ్ డెమన్స్ ఢిల్లీకి చెందిన సాయి సంజయ్ అద్భుతమైన విజయాన్ని సాధించడాన్ని అభిమానులు తమ కళ్లారా చూశారు. ఈ ఫెస్టివల్ ప్రారంభం నుంచే, స్టార్టర్లు అయినటువంటి అక్షయ్ బోహ్రా మరియు నీల్ జాని మొదటి మలుపు వరకు ఆధిక్యం కోసం పోరాడుతుండటం మనం చూశాం. ఇందులో బోహ్రా అగ్రస్థానంలో నిలిచాడు. నీల్ జాని టాప్ 3 కంటే దిగువకు పడిపోయాడు. బోహ్రా మిగతా ప్యాక్ నుండి తనను తాను వేరు చేసుకోవడానికి బాగానే కనిపిస్తున్నప్పటికీ, అకస్మాత్తుగా వేగం కోల్పోయి సాయి సంజయ్ మరియు టాప్ 5 కంటే వెనుకబడిపోయాడు. సాయి తర్వాత గోవా ఏసెస్ డ్రైవర్ ఫాబియెన్ వోల్వెండ్ ఆధిక్యంలో నిలిచాడు. ఈ రేసులో అతిపెద్ద హైలైట్లలో ఒకటి 3వ స్థానం కోసం జరిగిన పోరాటం. ఆకాష్ గౌడ, తిజిల్ రావు మరియు నీల్ జానీ కంటే ముందుండడంతో, ఇంకా ఒక ల్యాప్ మాత్రమే మిగిలి ఉంది. చెన్నై టర్బో రైడర్స్కు చెందిన రావు గౌడపై విజయం సాధించి 3వ స్థానాన్ని కైవసం చేసుకున్నాడు. అయితే, మరికొన్ని కార్నర్లు మిగిలి ఉండగా, రావు గౌడ మరియు జానీలను అధిగమించడానికి ప్రయత్నించాడు. కానీ యుద్ధం అక్కడితో ముగియలేదు. చివరి రెండు కార్నర్లలో, కిచ్చాస్ కింగ్స్ బెంగళూరుకు చెందిన నీల్ జానీ, ఆకాష్ గౌడ నుండి చివరి పోడియం స్థానాన్ని పొందేందుకు తీరని మరియు విజయవంతమైన ఎత్తుగడను వేయగలిగాడు. రేసు ప్రారంభంలో, జానీ 3వ స్థానంలో నిలిచి ఉండటం అంతగా ఇష్టం లేదు. కానీ ల్యాప్ 1లో పవర్ ఫెయిల్యూర్ తర్వాత, అతనిపి3 ముగింపు స్విస్ డ్రైవర్ నుండి అద్భుతమైన పునరాగమనం లభించింది. ఈ నాటకీయ సంఘటనలన్నిటితో, సాయి సంజయ్ కారి మోటార్ స్పీడ్వేలో రౌండ్ 1లోని రేస్ 2లో విజయం సాధించాడు. సాయి సంజయ్: "ఈ వారం మొత్తం మేం ఫుల్ పేస్ లో ఉంటామని అనుకుంటున్నాను. శుక్రవారం మేము వేగంగా ఉన్నాము, కానీ దురదృష్టవశాత్తు అర్హత సాధించడంలో నేను కొంచెం తప్పు చేశాను తద్వారాపి3 లో నిలిచాము. కానీ మాకు వేగం ఉందని నాకు తెలుసు, చాలా బాగుంది. జట్టు కారుతో అద్భుతమైన పని చేసింది. జట్టు ఇప్పుడు చెన్నైకి వెళ్లే తదుపరి రౌండ్పై దృష్టి పెట్టింది " అన్నారు.

రౌండ్ 1 - ఇండియన్ రేసింగ్ లీగ్ (గ్రూప్ బి) తాత్కాలిక ఫలితాలు
విజేత: సాయి సంజయ్ (స్పీడ్ డెమన్స్ ఢిల్లీ) - 26:51.373
రన్నరప్: ఫాబియెన్ వోల్వెండ్ (గోవా ఏసెస్) - 26:59.120
%2వ రన్నరప్: నీల్ జాని (కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు)- 27:10.506

ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్షిప్

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ యొక్క 2వ రోజు ఈ ఏడాది మొదటిసారిగా ఎఫ్ ఐ ఏ సర్టిఫైడ్ ఫార్ములా 4 కార్లు తడి ట్రాక్పై పోటీ పడ్డాయి. ఆదివారం ఛాంపియన్షిప్ కోసం మొత్తం 2 రేసులు ఉన్నాయి రేస్ 1లో హైదరాబాద్ బ్లాక్ బర్డ్స్కు ప్రాతినిధ్యం వహిస్తున్న గ్రీస్కు చెందిన వాసిలిస్ అపోస్టోలిడిస్ తన పోల్ పొజిషన్ ప్రారంభాన్ని రేస్ విజయంగా మార్చుకున్నాడు. వియాన్ బోషాఫ్ సవాలుతో కూడిన రేసు 1ని కలిగి ఉన్నాడు. అతను బలమైన క్వాలిఫైయింగ్ సెషన్ను కలిగి ఉన్నాడు, అది అతన్ని రేసులో పి3ని ప్రారంభించేలా చేసింది, కానీ దానిని సద్వినియోగం చేసుకోలేకపోయాడు. అతను రేసులో 5వ స్థానంలో నిలిచాడు. చెన్నై టర్బో రైడర్స్కు చెందిన షేన్ చందారియా రేసు చివరిలో 3వ స్థానంలో నిలిచిన ఇషాన్ మాదేష్తో కలిసి గట్టి పోరాటం తర్వాత 2వ స్థానంలో నిలిచాడు. వాసిలిస్ అపోస్టోలిడిస్ మాట్లాడుతూ"రేసు చాలా బాగుంది. అయితే వర్షం పడడంతో నేను చాలా ఒత్తిడికి గురయ్యాను. ఇది కఠినమైన రేసు. ఇదంతా చాలా తడిగా ఉంది. చివరికి అది ఎండిపోతోంది అందుకే నేను కోరుకున్న దానికంటే వేగంగా ఉన్నాను." అన్నారు. రేసు 2లో కోల్కతా రాయల్ టైగర్స్కు చెందిన ఇషాన్ మాదేష్కు మెరుగైన ఫలితాన్ని తెచ్చిపెట్టింది, అతను పి4 నుండి పి1 వరకు ప్రారంభంలోనే మెగా లాంచ్ను పొందాడు. రేసులో మిగిలిన భాగంలో అతను ఆధిక్యాన్ని కొనసాగించగలిగినప్పటికీ, అతని వెనుక ఉన్న డ్రైవర్లు అతనికి తప్పులు చేయడానికి ఎటువంటి అవకాశం ఇవ్వలేదు. అతను ఫ్రెంచ్ డ్రైవర్ సాచెల్ రోట్జ్ కంటే కేవలం 1 సెకను ముందు పూర్తి చేశాడు. గ్రిడ్లో పి5 నుండి పోరాడిన తర్వాత వాసిలిస్ అపోస్టోలిడిస్ రేస్ 2లో 3వ స్థానంలో నిలిచాడు.

రౌండ్ 1 - ఫార్ములా 4 ఇండియన్ ఛాంపియన్షిప్ తాత్కాలిక ఫలితాలు
రేస్ 1 విజేత: వాసిలిస్ అపోస్టోలిడిస్ (బ్యాక్ బర్డ్స్ హైదరాబాద్) - 26:20.630
రేస్ 2 విజేత: ఇషాన్ మాదేష్ (కోల్కతా రాయల్ టైగర్స్) - 26:35.769

జెకె టైర్ ఎఫ్ఎంఎస్ సీ ఐ నేషనల్ రేసింగ్ ఛాంపియన్షిప్ - ఫైనల్ షోడౌన్స్

కరి మోటార్ స్పీడ్వేలో మొదటి రోజు ఎల్ జి బి ఎఫ్ 4 విభాగంలో ధ్రువ్ గోస్వామి ఆధిపత్యం చెలాయించాడు. అయితే, స్క్రూటినీరింగ్ సమయంలో సాంకేతిక ఉల్లంఘన గురించి తెలుసుకున్న తర్వాత అతని విజయం తీసివేయబడింది, రేస్ 1 మరియు రేస్ 2 రెండింటిలోనూ దిల్జిత్ను విజేతగా ప్రమోట్ చేసింది.

రేస్ 3లో, ధ్రువ్ గోస్వామి మరోసారి వేగాన్ని నియంత్రించడానికి ముందుకొచ్చాడు. వెనక్కి తిరిగి చూడలేదు. అతని వెనుక, శరణ్ విక్రమ్ త్మార్స్ మరియు రఘుల్ రంగసామి ఉత్కంఠభరితమైన పోటీలో వీల్-టు-వీల్తో పోరాడారు, చివరికి వరుసగా పి2 మరియు పి 3 లైన్లను దాటారు. స్క్రూటినీరింగ్ కోసం ఎదురుచూస్తున్న రేస్ 3 కోసం ఇవి తాత్కాలిక ఫలితాలు.

రౌండ్ 1 - జెకె టైర్ ఎఫ్ ఎం ఎస్ సి ఐ నేషనల్ రేసింగ్ ఛాంపియన్షిప్ రేస్ 3 తాత్కాలిక ఫలితాలు
విజేత: ధ్రువ్ గోస్వామి - 26:34.071
రన్నరప్: శరణ్ విక్రమ్ త్మార్స్ - 26:37.166




2వ రన్నరప్: రఘుల్ రంగసామి - 26:37.430

**రాబోయే రోజుల్లో..**

కోయంబత్తూరులో జరిగిన రౌండ్ 1 పూర్తయిన తర్వాత, ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ ఇప్పుడు చెన్నైలోని మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్కు మారింది. రెండు రోజుల ఉల్లాసకరమైన రేసింగ్ తర్వాత, గోవా ఏసెస్ ఐఆర్ఎల్ జట్టు మరియు డ్రైవర్లకు విభిన్న రకాల సవాళ్లను అందిస్తుంది. ఇది కారి మోటార్ స్పీడ్వే వద్ద ఉన్న 2.1 కి.మీ. కంటే 3.7 కి.మీ. టార్మాక్తో చాలా పొడవైన సర్క్యూట్. మద్రాస్ ఇంటర్నేషనల్ సర్క్యూట్లో ఐఆర్ ఎల్ ల్యాప్ రికార్డు 1:30.681 వద్ద సెట్ చేయబడింది, ఇది 2022లో 2వ ఐఆర్ ఎల్ సమయంలో సాధించబడింది. వచ్చే వారాంతంలో ఈసారి ఎవరైనా ఓడించగలరా అని చూడటం ఆసక్తికరంగా ఉంటుంది.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ను జియోహాట్స్టార్ మరియు స్టార్ స్పోర్ట్స్ సెలెక్ట్ 2లో ప్రత్యక్ష ప్రసారంలో చూడండి. రాబోయే రేసుల యొక్క టిక్కెట్లు జొమాటో డిస్ట్రిక్ట్ యాప్లో ప్రత్యేకంగా అందుబాటులో ఉన్నాయి.

ఇండియన్ రేసింగ్ ఫెస్టివల్ 2025జెకె టైర్స్, ఇంధన భాగస్వామి - నయారా ఎనర్జీ, పెర్ఫార్మెన్స్ బై మొబిల్ 1 మరియు హైడ్రేటెడ్ బై బిస్లెరి ద్వారా అందించబడుతుంది.

రౌండ్ 1 -కరి మోటార్ స్పీడ్ వే, కోయంబత్తూర్ 16/8/2025 (ప్రొవిజనల్ రిజల్ట్స్)
విన్నర్ రన్నర్ అప్ రెండో రన్నర్ అప్
ఐఆర్ఎల్ రేస్ 1 (డ్రైవర్ ఏ) రౌయాల్ హైమాన్ (గోవా ఏసెస్) కైల్ కుమరన్ (కిచ్చాస్ కింగ్స్ బెంగళూరు) అఖిల్ అలీభాయ్ (చెన్నై టర్బో రైడర్స్)
ఎల్.జి.బి.ఎఫ్ 4 రేస్ 1 దిల్జిత్ టీఎస్ బాలప్రశాత్ ఏ ఆదిత్య పట్నాయక్
ఎల్.జి.బి.ఎఫ్4 రేస్ 2 దిల్జిత్ టీఎస్ శరణ్ విక్రమ్ రఘుల్ రంగసామి

రౌండ్ 1 - కరి మోటార్ స్పీడ్ వే, కోయంబత్తూర్ 17/8/2025 (ప్రొవిజనల్ రిజల్ట్స్)
విన్నర్ రన్నరప్ రెండో రన్నరప్
ఐఆర్ఎల్ రేస్ 2 (డ్రైవర్ బి) సాయి సంజయ్ (స్పీడ్ డెమన్స్ ఢిల్లీ) ఫాబియెన్ వోల్వెండ్ (గోవా ఏసెస్) నీల్ జానీ (కిచ్చా కింగ్స్ బెంగళూరు)
ఎల్ జి బి ఎఫ్ 4 రేస్ 3 ధ్రువ్ గోస్వామి సరన్ విక్రమ్ తమర్స్ రఘుల్ రంగసామి
ఫార్ములా 4 రేస్ 1 వాసిలిస్ అపోస్టోలిడిస్ షేన్ చందారియా ఇషాన్ మాదేష్
ఫార్ములా 4 రేస్ 2 ఇషాన్ మాదేష్ సాచెల్ రోట్జ్ వాసిలిస్ అపోస్టోలిడిస్.

# ఫిట్ అయితే విజయాలు



న్యూఢిల్లీ: బ్యాడ్మింటన్ పురుషుల డబుల్స్లో సంచలన జోడీగా ఘన విజయాలు అందుకున్న సాత్విక్ సాయిరాజ్%-%చిరాగ్ శెట్టి గత కొంత కాలంగా అంచనాలకు అనుగుణంగా రాణించలేకపోతున్నారు. వరల్డ్ చాంపియన్షిప్లో కాంస్యం, థామస్ కప్లో స్వర్ణంతో పాటు ఆసియా క్రీడలు, కామన్వెల్త్ క్రీడల్లో పతకాలు గెలుచుకొని రెండేళ్ల క్రితమే వరల్డ్ నంబర్వన్ జంటగా నిలిచారు. అయితే గాయాలు తదితర కారణాలతో వెనుకబడిన వీరికి 2025లో కూడా కలిసి రాలేదు. ఏడాది కాలంగా సాత్విక్%-%చిరాగ్ ఒక్క టైటిల్ కూడా గెలవలేదు. అయితే ప్రదర్శన మరీ పేలవంగా ఏమీ లేదు కానీ ట్రోఫీలు మాత్రం సాధించలేకపోతున్నారు. పారిస్ ఒలింపిక్స్లో క్వార్టర్ ఫైనల్లో వెనుదిరిగిన తర్వాత వరుసగా మూడు టోర్నీల్లో వారు సెమీఫైనల్ చేరారు. ఇటీవల కూడా సింగపూర్, చైనా ఓపెన్ టోర్నీల్లో కూడా సెమీఫైనల్ వరకు రాగలిగారు. తాము విఫలమవుతున్న విషయాన్ని వీరు కూడా అంగీకరించారు. 'పారిస్ ఒలింపిక్స్ తర్వాత పరిస్థితి కొంత ఇబ్బందికరంగా మారింది. నేను గాయపడ్డాను. ట్రైనర్ను మార్చాల్సి వచ్చింది. అంత మళ్లీ కొత్తగా మొదలు పెట్టినట్లు అనిపించింది. గాయాలు, వ్యక్తిగత సమస్యలతో లయ కోల్పోయాం. మొత్తంగా చూస్తే మెరుగ్గానే ఆడినా ఇంకా ఫలితాలు రావాల్సింది. అయితే త్వరలోనే అది జరుగుతుందని నమ్ముతున్నాం. వరుసగా టోర్నీలు ఆడితే అది సాధ్యమవుతుంది' అని సాత్విక్ వ్యాఖ్యానించాడు. ఆల్ ఇంగ్లండ్ టోర్నీ తర్వాత చిరాగ్కు గాయం కావడంతో రెండు నెలలు ఆటకు దూరం కావాల్సి వచ్చింది. ఆ తర్వాత జరిగిన సింగపూర్ టోర్నీలో ఊహించిదానికంటే మెరుగైన ప్రదర్శనే చేసారు.

'సింగపూర్ టోర్నీలో మేం ఒక గేమ్ గెలవడం కూడా గగనంగా అనిపించింది. తొలి రౌండ్ దాటలేం అనుకున్న స్థితిలో కూడా సెమీస్ చేరగలిగాం' అని చిరాగ్ గుర్తు చేశాడు. అయితే తాము పూర్తి స్థాయిలో ఫిట్గా లేమని మాత్రం సాత్విక్%-% చిరాగ్ వెల్లడించారు. 'గత ఏడాది కాలంలో మేం పూర్తి ఫిట్గా ఉండి ఆడిన మ్యాచ్లు లేవు. ఏదో చిన్న చిన్న సమస్యలతోనే ఆడుతూ పోయాం. గాయాలు మా ఆటలో జోరును నిలువరిస్తున్నాయి.

మేం 100 శాతం ఫిట్గా మారాల్సిన అవసరం ఉంది. అప్పుడే వరుస విజయాలు దక్కుతాయి' అని ఈ భారత ద్వయం పేర్కొంది. ఈ నెల 25 నుంచి పారిస్లో వరల్డ్ చాంపియన్షిప్ జరగనున్న నేపథ్యంలో వీరిపై గెలుపు అంచనాలు ఉన్నాయి. తమ ఫిట్నెస్ మెరుగవుతోందని, పూర్తి స్థాయిలో కోలుకొని మళ్లీ సత్తా చాటుతామన్న డబుల్స్ జంట వరల్డ్ చాంపియన్షిప్లో అత్యుత్తమ ప్రదర్శన ఇవ్వగలమని విశ్వాసం వ్యక్తం చేసింది.

# సిన్సినాటి ఓపెన్ ఫైనల్‌కి ఇగా స్వియాటెక్, పావోలిని



ఆదివారం జరిగిన సిన్సినాటి ఓపెన్లో ఇగా స్వియాటెక్ తొలిసారి ఫైనల్కు చేరుకుంది, ఎలెనా రైబాకినాను 7-5, 6-3 తేడాతో ఓడించి జాస్మిన్ పావోలినితో టైటిల్ పోరును బుక్ చేసుకుంది. ఆరుసార్లు గ్రాండ్స్లామ్ ఛాంపియన్గా నిలిచిన ఈమె సోమవారం సాయంత్రం ప్రత్యర్థిపై ఫైనల్లో ఓడిపోయే అవకాశం లేకుండానే సాధించింది. పావోలిని తన చెడు ఫామ్ను 6-3, 6-7 (2/7), 6-3 తేడాతో రష్యన్ వెరోనికా కుడెర్మెటోవాపై విజయం సాధించి తన చెడు ఫామ్ను "మరచిపోగలిగాడు". 2024లో రెండుసార్లు గ్రాండ్ స్లామ్ ఫైనలిస్ట్ అయిన 29 ఏళ్ల ఆమె తన కెరీర్లో నాల్గవ టైటిల్ కోసం పోటీ పడనుంది. స్వియాటెక్ తన 13వ ఫైనల్లో 1000 స్థాయిలో పోటీ పడనుంది. ప్రస్తుత వింబుల్డన్ ఛాంపియన్ స్వియాటెక్, ప్రారంభ సెట్లో తొలి బ్రేక్ను కోలుకుని, 2022 ఆల్ ఇంగ్లాండ్ విజేత రైబాకినాను ఓడించింది ౹ ఆమె క్వార్టర్ ఫైనల్స్లో ప్రపంచ నంబర్ వన్ మరియు డిఫెండింగ్ ఛాంపియన్ అరినా సబలెంకాను ఓడించింది. ప్రస్తుతం మూడవ స్థానంలో ఉన్న పోలాండ్కు చెందిన మాజీ ప్రపంచ నంబర్ వన్, ప్రీ-యుఎస్ ఓపెన్ ఈవెంట్లో సెమీ-ఫైనల్ దశలో రెండుసార్లు ఆగిపోయింది, కానీ ఆమె మూడవ అవకాశంలో ఆమె టైటిల్ అవకాశాన్ని బుక్ చేసుకుంది. ఇది గొప్ప మ్యాచ్, మరియు ప్రారంభంలో, మేము చాలా వేగంగా ఆడినందున నేను వేగాన్ని కొనసాగించగలనని నేను ఆశ్చర్యపోయాను" అని స్వియాటెక్ అన్నారు. ఎలెనా తప్పులు చేయడం ప్రారంభించినప్పుడు నేను అక్కడ ఉండాలనుకున్నాను. మ్యాచ్ అంతటా ఇంత మంచి స్థాయిలో ఆడటం అసాధ్యం. స్వియాటెక్ తొలి సెట్లో 3-5 తేడాతో వెనుకబడి ఉన్నప్పటికీ కోలుకుంది, చివరి నాలుగు గేమ్లను క్లీన్ స్వీప్ చేసింది. ఆమె రెండవ సెట్లో 4-1 ఆధిక్యానికి దూసుకెళ్లింది, రైబాకినా సర్వీస్ బ్రేక్ చుట్టూ లవ్ సర్వీస్ గేమ్లను శాండ్విచ్ చేసింది. కానీ కజకిస్తాన్కు చెందిన రైబాకినా దాని కోసం తన కృషి చేసింది, ఆరవ గేమ్లో మూడు బ్రేక్ పాయింట్లను తప్పించుకుంది మరియు ఎనిమిదవ గేమ్లో జత మ్యాచ్ పాయింట్లను కాపాడుకుంది, తరువాత స్వియాటెక్ దానిని ముగించింది."నేను తీవ్రత మరియు నాణ్యతతో ఆడుతున్నాను" అని స్వియాటెక్ అన్నాడు. "నేను ప్రస్తుతం నా ఆట గురించి బాగా భావిస్తున్నాను మరియు దేనినీ మార్చను. ఇటాలియన్ జట్టు కేవలం ఒక సెట్ను మాత్రమే గెలుచుకోవడంతో స్వియాటెక్ వారి మునుపటి ఐదు మ్యాచ్లలో పావోలినిని ఓడించింది. కానీ క్వార్టర్ ఫైనల్స్లో ప్రపంచ నంబర్ టూ కోకో గౌఫ్ను ఓడించిన క్రీడాకారిణిపై కఠినమైన ఫైనల్కు తాను సిద్ధంగా ఉన్నానని స్వియాటెక్ చెప్పింది."అక్కడ ఉన్న ఎవరైనా బాగా ఆడుతూ ఉంటారు" అని ఆమె చెప్పింది.

**'పోరాడుతూ ఉండండి'**

గత నెలలో అమండా అనిసిమోవాపై 6-0, 6-0 వింబుల్డన్ ఫైనల్ విజయానికి ముందు, స్వియాటెక్ జూన్ 2024లో రోలాండ్ గారోస్లో తన చివరి మునుపటి టైటిల్తో ట్రోఫీ కరువులో ఉంది. సోమవారం జరిగే మరో విజయం ఆగస్టు 24న ప్రారంభమయ్యే సాయంత్రం ప్రత్యర్థిపై ఫైనల్లో ఓడిపోయే అవకాశం లేకుండానే సాధించింది. పావోలిని తన చెడు ఫామ్ను 6-3, 6-7 (2/7), 6-3 తేడాతో రష్యన్ వెరోనికా కుడెర్మెటోవాపై విజయం సాధించి తన చెడు ఫామ్ను "మరచిపోగలిగాడు". యుఎస్ ఓపెన్లోకి బలమైన స్ప్రింగ్బోర్డ్ అవుతుంది. పయోలిని వరుస సెట్ల విజయం వైపు చూస్తున్నట్లు అనిపించింది కానీ రెండవ సెట్లో 5-4తో తన మ్యాచ్ను సర్వ్ చేయడంలో విఫలమైంది మరియు ఆ లోపం తనను భయపెట్టిందని అంగీకరించింది."మర్చిపోవడం, పోరాటంలోకి తిరిగి రావడం మరియు వర్తమానంలో ఉండటం కీలకం" అని రెండున్నర గంటల్లో విజయాన్ని ముగించిన తర్వాత పయోలిని చెప్పింది."నేను రెండవ సెట్లో పోరాడుతున్నాను మరియు అంతా బాగానే ఉంది. కానీ నేను భయపడ్డాను మరియు నేను టైబ్రేకర్ను కోల్పోతానని అనుకున్నాను."నేను మూడవ సెట్లో ఏమి జరిగిందో ఆలోచించకుండా ఉండటానికి ప్రయత్నిస్తూ కోర్టుకు తిరిగి వచ్చాను. మీరు ముందుకు సాగాలి."

# సింక్‌ఫీల్డ్ కప్‌లో గుకేశ్ రెడీ



సెయింట్ లూయిస్ (అమెరికా): ప్రపంచ చాంపియన్, భారత గ్రాండ్మాస్టర్ దొమ్మరాజు గుకేశ్ తిరిగి క్లాసికల్ చెస్ పోటీల్లో తలపడేందుకు సిద్ధమయ్యాడు. గ్రాండ్ చెస్ టూర్లో భాగంగా ఐదో టోర్నీ అయిన సింక్ఫీల్డ్ కప్లో భారత్ తరపున గుకేశ్తోపాటు ప్రజ్ఞానంద విజయమే లక్ష్యంగా బరిలోకి దిగుతున్నారు. పదిమంది మేటి గ్రాండ్మాస్టర్ల మధ్య తొమ్మిది రౌండ్లపాటు ఈ టోర్నీ జరుగుతుంది. సోమవారం నుంచి ఇక్కడ జరిగే ఈ టోర్నీలో అమెరికా గ్రాండ్మాస్టర్లు ఫాబియానో కరువానా,లాగ్రెవ్, అలీరెజా ఫిరూజా... పోలాండ్ స్టార్ జాన్ క్రిస్టోఫ్ డూడా... ఉజ్బెకిస్తాన్ గ్రాండ్మాస్టర్ నొదిర్బెక్ అబ్దుసత్తోరోవ్ కూడా పాల్గొంటున్నారు. అయితే ప్రపంచ నంబర్వన్, మాజీ ప్రపంచ చాంపియన్ మాగ్నస్ కార్ల్సన్ ఆడకపోవడమే టోర్నీకి ప్రధాన లోటు అని చెప్పొచ్చు. ఈ నార్వే గ్రాండ్మాస్టర్ క్లాసికల్ చెస్ను ఆస్వాదించలేకపోతున్నానని ఇదివరకే ఎన్నోసార్లు స్పష్టం చేశాడు. అయితే చెస్ దిగ్గజం కార్ల్సన్ లేకపోయినప్పటికీ భారత ఆటగాళ్లకు ప్రధానంగా అమెరికా ఆటగాళ్లు ఆరోనియన్, కరువానా, అలీరెజా నుంచి గట్టిపోటీ తప్పదు. సెయింట్ లూయిస్లోనే జరిగిన గ్రాండ్ చెస్ టూర్ ర్యాపిడ్, బ్లిట్జ్ టోర్నీలో గుకేశ్ ఆశించినంతగా రాణించలేకపోయాడు. అయితే తనకు పట్టున్న క్లాసికల్ ఫార్మాట్లో సత్తా చాటుకోవడానికి గుకేశ్ రెడీగా ఉన్నాడు. ఈ టోర్నీ మొత్తం ప్రైజ్మనీ 3,50,000 డాలర్లు (రూ. 3 కోట్ల 6 లక్షలు). విజేతకు 1,00,000 డాలర్లు (రూ.87 లక్షల 51 వేలు) అందజేస్తారు. రన్నరప్గా నిలిచిన ప్లేయర్కు 65 వేల డాలర్లు (రూ. 56 లక్షల 88 వేలు), మూడో స్థానం పొందిన ప్లేయర్కు 48 వేల డాలర్లు (రూ. 42 లక్షలు) లభిస్తాయి.

# మహేష్ కోసమే ఈ సెట్టింగ్



సూపర్ స్టార్ మహేష్ రాజమౌళి కాంబోలో తెరకెక్కుతున్న సినిమా నెక్స్ట్ ఫారిన్ షెడ్యూల్ అన్నారు కానీ లేటెస్ట్ గా జక్కన్న ప్లాన్ ఛేంజ్ చేసినట్టు తెలుస్తుంది. ఈ సినిమాను నెక్స్ట్ షెడ్యూల్ ఇక్కడే మన రామోజి ఫిల్మ్ సిటీలోనే ప్లాన్ చేస్తున్నారట. సినిమాలో మహేష్ లుక్ అదిరిపోతుందని అంటున్నారు. ఐతే ఆర్.ఎఫ్.సీ లో ఈ సినిమా కోసం భారీ సెట్ ని రెడీ చేస్తున్నారట రాజమౌళి. రాజమౌళి కాబట్టి అలాంటి డౌట్లు అక్కర్లేదు.. ఐతే ఈమధ్య కాలంలో ఇలా సెట్ వేసి సీజీ చేసిన సీన్స్ తెర మీద తేలిపోతున్నాయని తెలుగు ఆడియన్స్ లబోదిబో అని మొత్తుకుంటున్నారు. కానీ అక్కడ ఉంది రాజమౌళి కాబట్టి అలాంటి డౌట్లు అక్కర్లేదని అనిపిస్తుంది. ఈ సినిమా కోసం రాజమౌళి వేసే సెట్టు.. మహేష్ కోసం చేసే సెట్టింగ్ అంతా కూడా సినిమాను నెక్స్ట్ లెవెల్ కి తీసుకెళ్లడమే అనేలా ఉంటుందట. %ూశ్రీంశీ =ఝు% – కన్నడ భామ ఖాతాలో మరో క్రేజీ ప్రాజెక్టు జక్కన్న సినిమా అంటే ఆ విషయం అందరికీ తెలుసు. బాహుబలి సినిమా కోసం కూడా భారీ సెట్ లు కట్టించాడు. కథకు తగినట్టుగానే సెట్ ప్రాపర్టీస్ వేస్తుంటాడు. బలమైన కథకు అంతే బలమైన ఎమోషన్ ని క్యారీ చేస్తుంటాడు రాజమౌళి. ఆ సీన్ కి ఈ సెట్స్ మరింత గ్రాండియర్ తెస్తాయి. అందుకే బాహుబలి లాంటి సినిమా రాజమౌళి తీయగలిగాడు. ఆడియన్స్ ని ఎక్కడ ఎమోషనల్ చేయాలి.. ఏ సీన్ కి వాళ్లకి గూస్ బంప్స్ ఇవ్వాలన్నది స్పెషల్ గా రాసుకుంటాడు. మహేష్ లాంటి స్టార్ తో రాజమౌళి.. అందుకే ఆయన్ను మాస్టర్ క్లాస్ డైరెక్టర్ గా చెబుతుంటారు. %ూవీదీ%29 కాంబో చాలా క్రేజీ అనిపిస్తుంది. మహేష్ లాంటి స్టార్ తో రాజమౌళి మొదటిసారి చేస్తున్నాడు. ఈ కాంబో సినిమా అంటేనే సినీ జనాలకు మైండ్ బ్లాక్ అయ్యేలా చేస్తుంది. ఇక ఈ సినిమాలో ప్రియాంక చోప్రా, పృధ్విరాజ్ సుకుమారన్ భాగం అవుతున్నారు. తప్పకుండా ఈ మూవీతో రాజమౌళి ఇంటర్నేషనల్ లెవెల్ లో సంచలనాలు సృష్టించే స్కోప్ ఉందనిపిస్తుంది. ఎస్.ఎస్.ఎం.బి 29 సినిమా రెండు భాగాలుగా వస్తుందని తెలుస్తుంది. గ్లోబల్ ట్రాట్టెన్ కాన్సెప్ట్ తో మహేష్ ని యూనివర్సల్ స్టార్ గా రాజమౌళి చూపించబోతున్నాడు. సినిమా అనుకున్నటుగా షూటింగ్ జరిగితే 2027 లో ఒక పార్ట్ రిలీజ్ అవుతుందని టాక్. ఆగష్టు 9 సూపర్ స్టార్ మహేష్ బర్త్ డే రోజు కూడా రాజమౌళి ఎలాంటి అప్డేట్ ఇవ్వలేదు. నవంబర్ లో ఈ సినిమా ప్రమోషన్స్ మొదలు పెడతామని రాజమౌళి స్వయంగా చెప్పాడు. అందుకే సూపర్ స్టార్ ఫ్యాన్స్ అంతా కూడా నవంబర్ కోసం ఎదురుచూస్తున్నారు.

# 'హే భగవాన్!'

## హిలేరియస్ టైటిల్ టీజర్ లాంచ్



సుహాస్ యూనిక్ స్క్రిప్ట్లతో అలరిస్తున్నాడు. ప్రస్తుతం నూతన దర్శకుడు గోపి అచ్చర దర్శకత్వంలో కొత్త ప్రాజెక్ట్లో నటిస్తున్నారు. ఈ కంప్లీట్ ఎంటర్టైనర్ను త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్పై బి. నరేంద్ర రెడ్డి నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 2. రైటర్ పద్మభూషణ్ ఫేం షణ్ముక ప్రశాంత్ ఈ కథను రాశారు. సుహాస్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఈ చిత్రం టైటిల్ టీజర్ను లాంచ్ చేసి ఫన్ ని డబుల్ చేశారు. ఈ చిత్రానికి హే భగవాన్! అనే టైటిల్ పెట్టారు. ఈ టీజర్ సస్పెన్స్, కామెడీ తో అదిరిపోయింది. ఒక టీమ్ వీడియో బయటికి వస్తే ఫ్యామిలీ సీక్రెట్ బిజినెస్ బయటపడిపోతుందని నరేష్ పిఎ హెచ్చరించే సన్నివేశంతో టైటిల్ టీజర్ ప్రారంభమవుతుంది. సుహాస్ స్టైలిష్ ఎంట్రీ ఆకట్టుకుంది. సుహాస్, శివానీ నగరం మధ్య సీక్రెట్ ఫ్యామిలీ బిజినెస్ పై జరిగే ఓ ఆర్గ్యుమెంట్ హిలేరియస్గా వుంది. డైరెక్టర్ గోపీ అచ్చర టీజర్ని స్మార్ట్గా కట్ చేశారు. మిస్టరీ బయటపెట్టకుండా, సిట్యుయేషన్స్, క్యారెక్టర్స్తోనే లాఫ్స్ జనరేట్ చేశారు. సుహాస్ స్లీక్ లుక్లో కామెడీ టైమింగ్తో అదరగొట్టాడు. హీరోయిన్గా శివాని నాగరం గ్లామరస్గా కనిపించింది. సుహాస్ ఫాదర్గా నటించిన సీనియర్ నరేశ్ తన నేచురల్ కామెడీతో ఆకట్టుకున్నాడు. సుదర్శన్ కూడా తన కామెడీతో ఎంటర్టైన్మెంట్ డబుల్ చేశాడు. మాహి రెడ్డి పండుగుల సినిమాటోగ్రఫీ సినిమాకి కలర్, ఎనర్జీ ఇచ్చింది. వివేక్ సాగర్ బ్యాక్గ్రౌండ్ స్కోర్ తో ఎంటర్టైన్మెంట్ను రెట్టింపు చేశాడు. ఎడిటింగ్ విప్లవ్ నైషదం, ఆర్ట్ డైరెక్షన్ ఏ.రామ్ కుమార్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్గా రమణా రెడ్డి. మొత్తానికి ఎంగేజింగ్ టీజర్ 'హే భగవాన్!' ఫుల్ ఎంటర్టైన్మెంట్ ప్యాకేజీ అవుతుందనే హైప్ క్రియేట్ చేసింది. హీరో సుహాస్ మాట్లాడుతూ..హే భగవాన్ షూటింగు మంచి ఫ్లోలో స్టార్ట్ అయింది. ఈ సినిమాలో సుదర్శన్ నా ఫ్రెండ్ క్యారెక్టర్ చేశాడు. మా ఇద్దరి కాంబినేషన్ చాలా అద్భుతంగా వచ్చింది. తనకి ఈ సినిమాతో చాలా మంచి పేరు వస్తుందని నమ్మకం ఉంది. శివానితో వర్క్ చేయడం రెండోసారి. సినిమాలో మరింత మంచి పేరు వస్తుంది. ప్రొడ్యూసర్ నరేంద్రగారికి థాంక్యూ .కథ చెప్పిన వెంటనే పట్టాలెక్కించారు. ఆయన ప్రొడక్షన్లో మరో సినిమా చేస్తున్నాను. త్వరలోనే అది అనౌన్స్ అవుతుంది. ఈ సినిమాకి సపోర్ట్గా నిలిచిన వంశీ గారికి థాంక్యూ .ఆయన చెప్పినట్టు కచ్చితంగా ఈ సినిమా చాలా పెద్ద బ్లాక్ బస్టర్ అవుతుంది. ప్రశాంత్ ఈ సినిమాకి అద్భుతమైన కథ ఇచ్చాడు.

# 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ' మ్యూజికల్ లవ్ స్టోరీ

యంగ్ హీరో నరేష్ అగస్త్య, దర్శకుడు విపిన్ దర్శకత్వంలో, సునేత్ర ఎంటర్టైన్మెంట్ ప్రైవేట్ లిమిటెడ్ బ్యానర్ పై ఉమా దేవి కోట నిర్మించిన మ్యూజికల్ రొమాంటిక్ డ్రామా 'మేఘాలు చెప్పిన ప్రేమ కథ'లో ప్రేక్షకులను అలరించడానికి సిద్ధంగా ఉన్నారు. చిత్రంలో రబియా ఖతూన్ కథానాయిక. ఇప్పటికే రిలీజ్ అయిన రెండు టీజర్లు, సాంగ్స్ సినిమాపై అంచనాలను పెంచాయి. ఈ చిత్రం ఆగస్ట్ 22న గ్రాండ్ గా విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్మాత ఉమా దేవి కోట, డైరెక్టర్ విపిన్ విలేకరులు సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.



**మేఘాలు చెప్పిన ప్రేమ కథ.. మంచి తెలుగు టైటిల్ పెట్టారు. ముందుగా అభినందనలు**

థాంక్యూ. సినిమా అంతా చాలా చక్కని తెలుగు ఉంటుంది. మాటల ఉచ్చరణలో కూడా అచ్చమైన తెలుగుని ఆడియన్స్ వింటారు. ఈ క్రెడిట్ మా డైరెక్టర్ కి దక్కుతుంది. మా డైరెక్టర్ తెలుగు ప్రియుడు, కవి.

**ఈ ప్రేమ కథలో కొత్తదనం ఏమిటి?**

ఒక మనిషి మరో మనిషి చూసినప్పుడు ఎలా ఇన్స్పైర్ అవుతారు.. ప్రేమ ఎలా పుడుతుంది అనేది ఈ కథలో మీరు చూస్తారు. ప్రేమ ఇన్స్పైర్ తో పాటు కొన్నిసార్లు ఇన్ఫ్లుయెన్స్ కూడా చేస్తుంది. ఆ ఆ కోణం కూడా ఈ కథలో ఉంటుంది.

**రాధికగారి క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**

ఇందులో రాధిక హీరో గ్రాండ్ మదర్గా కనిపిస్తారు. ఆవిడ చాలా మంచి సింగర్. కానీ కొన్ని కారణాల వల్ల పాడడం మానేసి మామూలు ఫ్యామిలీ లైఫ్ గడుపుతారు. అలా గడిపినప్పుడు ఆవిడ ఎంత ఫీలై ఉంటారు? ఎంత బరువు మోసి ఉంటారు? అనే అనేది ఆ క్యారెక్టర్ లో చాలా అద్భుతంగా చూపించడం జరిగింది. రాధిక గారు స్క్రీన్ ప్రజెన్స్ చాలా అద్భుతంగా ఉంటుంది ఒక డివైన్ ఫీలింగ్ వస్తుంది. హీరో క్యారెక్టర్ ని ఇన్స్పైర్ చేసే క్యారెక్టర్ అది. ఈ సినిమా రోలింగ్ వరకు కూడా చూడాలని కోరుకుంటున్నాను. రోలింగ్ టైటిల్ వచ్చే సీన్ అందరికీ నచ్చుతుంది.

**ఇది మ్యూజికల్ స్టోరీనా?**

ఇందులో హీరోది మ్యూజికల్ గా ప్రూవ్ చేసుకోవాలనుకునే క్యారెక్టర్. ఈ సినిమా కోసం ట్రావెన్ కోర్ ప్రిన్స్ ని నటింప చేయడం జరిగింది. ఆయన శాస్త్రీయ సంగీతం కోసం చేసిన సేవ మనం ఊహించలేము. అలాంటి ఒక క్యారెక్టర్ ని పరిచయం చేయడం చాలా ఆనందాన్ని ఇచ్చింది.

**జస్టిన్ ప్రభాకర్ మ్యూజిక్ గురించి?**

జస్టిన్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చాడు. ఈ సినిమాలో విజువల్స్ మ్యూజిక్ ఆడియన్స్ కి ఒక గ్రేట్ థియేట్రికల్ ఎక్స్పీరియన్స్ ఇవ్వబోతున్నాయి. తెలుగులో చాలా రోజుల తర్వాత మంచి మ్యూజికల్ లవ్ స్టోరీ వచ్చిందని ఆడియన్స్ ఫీల్ అవుతారు.

# 'సుందరకాండ'లో స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను

హీరో నారా రోహిత్ మైల్ స్టోన్ 20వ మూవీ 'సుందరకాండ'. నూతన దర్శకుడు వెంకటేష్ నిమ్మలపూడి దర్శకత్వం వహిస్తున్నారు. సందీప్ పిక్చర్ ప్యాలెస్ బ్యానర్పై సంతోష్ చిన్నపొల్ల, గౌతమ్ రెడ్డి, రాకేష్ మహంకాళి నిర్మిస్తు న్నారు. వృతి వాఘాని, శ్రీ దేవి విజయ్ కుమార్ హీరోయిన్స్ గా నటిస్తున్నారు. టీజర్, పాటలు, ట్రైలర్ స్ట్రాంగ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఈ సినిమా ఆగస్టు 27న విడుదల కానుంది. ఈ సందర్భంగా హీరోయిన్ శ్రీ దేవి విజయ్ కుమార్ విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.

**రీఎంట్రీలో కూడా హీరోయిన్గా వస్తున్నారు ..ఎలా ఫీలవుతున్నారు?**

చాలా హ్యాపీగా ఉంది. ఏ యాక్టర్ కైన మంచి క్యారెక్టర్ చేయాలని ఉంటుంది. ఏదైనా క్యారెక్టర్ స్ట్రాంగ్ గా ఉండాలి. ఇందులో చాలా మీనింగ్ ఫుల్ క్యారెక్టర్ చేస్తున్నాను.

అన్ని చోట్ల నుంచి చాలా మంచి అప్రిషియేషన్స్ వస్తున్నాయి. ఇది చాలా ఆనందాన్ని ఇచ్చింది. చాలా కొత్త పాయింట్ తో వస్తున్న ప్రాజెక్టు. ఒక ఆడియన్ గా ఈ సినిమా నాకు చాలా నచ్చింది. అవుట్ ఫుట్ చాలా అద్భుతంగా వచ్చింది. చాలా ఫ్రెష్ కంటెంట్. అందరూ థియేటర్ కి వెళ్లి చాలా ఎంజాయ్ చేయొచ్చు.

**మీరు సినిమాలకి బ్రేక్ ఇవ్వడానికి కారణం ఏమిటి?**

నేను హీరోయిన్గా చేస్తున్న రోజుల్లోనే పెళ్లి చేసుకున్నాను. పెళ్లి ఇంట్లో ముందుగానే ప్లాన్ చేశారు. తర్వాత అమ్మాయి పుట్టింది. అలా సినిమాలకి ఒక బ్రేక్ వచ్చింది. ఆ తర్వాత టీవీలో కొన్ని ప్రోగ్రామ్స్ చేశాను. ఇన్ని సంవత్సరాల గ్యాప్ తర్వాత స్క్రీన్ మీద చూసుకోవడం చాలా ఎక్సైటింగ్ గా ఉంది.

లాస్ట్ ఇయర్ ఈశ్వర్ సినిమా రీ రిలీజ్ అయింది. అది కూడా చాలా మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చింది.

ఇప్పుడు మా అమ్మాయి పెద్దదయింది. మరిన్ని సినిమాలు చేయడానికి అవకాశం దొరికింది.

**సుందరకాండలో మీ క్యారెక్టర్ చెప్పినప్పుడు ఎలా అనిపించింది?**

డైరెక్టర్ గారు ఈ కథ చెప్పగానే షాక్ అయ్యాను. చాలా కొత్త స్క్రిప్ట్. కొంచెం సమయం కావాలని అడిగాను.





కానీ డైరెక్టర్ అంత టైం ఇవ్వలేదు. ఆయన చాలా కాన్ఫిడెంట్గా ఉన్నారు. చెప్పినట్టే అద్భుతంగా తీశారు. సినిమా చాలా బాగా వచ్చింది. మంచి ఎంటర్టైనర్ ఇది.

నా క్యారెక్టర్ లో చాలా డిఫరెంట్ ఎమోషన్స్ ఉన్నాయి. చాలా స్ట్రాంగ్ క్యారెక్టర్ చేశాను. ఇందులో ఫిమేల్ క్యారెక్టర్స్ అన్నీ చాలా స్ట్రాంగ్ గా ఉంటాయి. ఇందులో ఈ స్కూల్ డ్రెస్ వేసుకునే అవకాశం వచ్చింది. అది చాలా మెమొరబుల్ ఎక్స్పీరియన్స్. చాలా ఫోటోలు తీసి దాచుకున్నాను. ఇది ఒక మెమొరబుల్ క్యారెక్టర్. ఇప్పటివరకు నేను ఇలాంటి క్యారెక్టర్ చేయలేదు.

# నిఖిల్ కార్తీక్ దర్శకత్వంలో నిధి అగర్వాల్



ఇటీవల పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో కలిసి హై-బడ్జెట్ ఇస్పెక్టికల్ హరి హర వీర మల్లులో నటించిన నటి నిధి అగర్వాల్, ప్రస్తుతం రెబల్ స్టార్ ప్రభాస్ మోస్ట్ ఎవైటెడ్ మూవీ రాజా సాబ్లో కీలక పాత్రలో కనిపించనున్నారు. వరుస ఎక్సయిటింగ్ ప్రాజెక్టులతో తన అభిమానులను అలరుస్తున్న నిధి అగర్వాల్ ఇప్పుడు ఓ గ్రిప్పింగ్ హారర్ థ్రిల్లర్ కి సైన్ చేశారు. నిధి అగర్వాల్ లీడ్ రోల్ లో చేస్తున్న ఈ సినిమాని తన పుట్టినరోజు సందర్భంగా అధికారికంగా అనౌన్స్ చేశారు. ఈ చిత్రాన్ని జ్యోతి క్రియేషన్స్ బ్యానర్ కింద శ్రీ పుప్పాల అప్పల రాజు (ఎ.ఆర్.) నిర్మిస్తున్నారు, ఇది వారి ప్రొడక్షన్ నంబర్ 1. ఈ ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్తో దర్శకుడిగా నిఖిల్ కార్తీక్.ఎన్ అరంగేట్రం చేస్తున్నారు.

నిధి స్పెషల్ డేను సెలబ్రేట్ చేస్తూ మేకర్స్ ఓ స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు. ఆ పోస్టర్ ద్వారా నిధికి విషెస్ చెప్తూ, రాబోయే సినిమా హారర్ థ్రిల్ ని ముందుగానే టోన్ సెట్ చేశారు. ఈ సినిమా భారీ స్థాయిలో తెరకెక్కనుంది. టాప్ టెక్నికల్ స్టాండర్డ్స్, హై ప్రొడక్షన్ వాల్యూస్ తో ఆడియన్స్ కి విజువల్లీ స్ట్రాంగ్, ఎమోషనల్ గా ఇంటెన్స్ ఎక్స్పీరియెన్స్ ఇవ్వబోతోంది ప్రొడ్యూసర్ పుప్పాల అప్పల రాజు మాట్లాడుతూ.. నిధి అగర్వాల్ తన క్యారెక్టర్ కి అద్భుతమైన చార్మ్ తీసుకోస్తున్నారు. ఈ సినిమా ఆమె కెరీర్ లో ఓ మైలురాయి అవుతుంది. మా ప్రొడక్షన్ హౌస్ లో ఆమె జాయిన్ అవ్వడం మాకు ఆనందం కలిగిస్తోంది. ఆమె బిగ్ స్క్రీన్ పై చూపించబోయే మేజిక్ కోసం మేమంతా ఎదురుచూస్తున్నాం. ఈ సినిమాకు సంబంధించిన మరిన్ని అప్డేట్స్ త్వరలో రాబోతున్నాయి. టైటిల్ దసరా సందర్భం గా రివీల్ చేస్తారు.

# 'పరదా' నా కెరీర్ లో బెస్ట్ ఫిల్మ్

## - హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్

సినిమా బండి ఫేమ్ డైరెక్టర్ ప్రవీణ్ కాండ్రేగుల 'పరదా' అనే మరో ఎక్సయిటింగ్ ప్రాజెక్ట్ తో వస్తున్నారు. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ మేకర్స్ రాజ్, డికె మద్దతు ఇస్తున్నారు. అనుపమ పరమేశ్వరన్ కథానాయికగా, దర్శన రాజేంద్రన్తో పాటు, సంగీత ఇతర కీలక పాత్రల్లో నటిస్తున్నారు. రాగ్ మయూర్ ముఖ్యమైన పాత్ర పోషించారు. ఆనంద మీడియా బ్యానర్పై శ్రీనివాసులు పివి, శ్రీధర్ మక్కువతో కలిసి విజయ్ డొంకడ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్ ట్రైలర్ పాటలు మంచి బజ్ క్రియేట్ చేశాయి. 'పరదా' ఆగస్ట్ 22న థియేటర్స్లో రిలీజ్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ గ్రాండ్ గా ప్రీరిలీజ్ ఈవెంట్




నిర్వహించారు. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ మాట్లాడుతూ..డైరెక్టర్ ప్రవీణ్ చాలా ప్యాషన్ తో ఈ సినిమా తీశారు. ఆయన ఎప్పుడూ సినిమా గురించే ఆలోచిస్తారు. నిర్మాతలు విజయ్ శ్రీధర్ గారు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఈ సినిమాని బలంగా నమ్మి ఎక్కడ రాజీ పడకుండా చాలా అద్భుతంగా నిర్మించారు. చిరంజీవి గారి బర్త్డే ఆగస్టు 22 నఈ సినిమా థియేటర్స్ లో రిలీజ్ అవుతుంది. దర్శనకి తెలుగు ఇండస్ట్రీకి వెల్కమ్ చెప్తున్నాను. దర్శన ఈ సినిమా కోసం చాలా హార్డ్ వర్క్ చేసింది. ఒక తెలుగు అమ్మాయిలాగే డైలాగ్స్ అన్నీ నేర్చుకుంది. సంగీత ఈ సినిమాకి మరో బిగ్ పిల్లర్. అందరూ రిలేట్ చేసుకునే క్యారెక్టర్ చేశారు. ఈ సినిమాలో పనిచేసిన నటీనటులకు టెక్నీషియన్స్కి అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. నా కెరీర్ లోనే బెస్ట్ ఫిలిం పరదా. ఆగస్టు 22 మీరు కూడా అదే చెప్తారని నమ్మకం నాకుంది. మీరు సినిమా చూడండి. నచ్చితే ఫ్రెండ్స్ కి సజెస్ట్ చేయండి. రివ్యూస్ చూసే థియేటర్స్ కి వెళ్ళండి. మీకు తప్పకుండా సినిమా నచ్చుతుంది. అందరికీ థాంక్యు. దర్శన రాజేంద్రన్ మాట్లాడుతూ..పరదా చాలా స్పెషల్ ఫిలిం. ఆగస్టు 22న తప్పకుండా ఈ సినిమా చూడండి. ఒక మ్యాజిక్ని ఎక్స్పీరియన్స్ చేస్తారు. అనుపమ స్క్రీన్ పై గ్రేట్ మ్యాజిక్ చేస్తుంది. ఈ సినిమాల్లో పనిచేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమా చూడండి. చాలా ఎంజాయ్ చేస్తారు. మీకు చాలా గ్రేట్ ఎక్స్పీరియన్స్ ఇస్తుంది.

# అక్టోబర్ 10న 'శశివదనే'

రక్షిత్ అట్లూరి, కోమలి ప్రసాద్ జంటగా గౌరీ నాయుడు సమర్పణలో ఏజీ ఫిల్మ్ కంపెనీ, ఎస్వీఎస్ స్టూడియోస్ బ్యానర్ల మీద అహితేజ బెల్లంకొండ, అభిలాష్ రెడ్డి గోదాల నిర్మించిన చిత్రం 'శశివదనే'. ఈ మూవీకి సాయి మోహన్ ఉబ్బన దర్శకత్వం వహించారు. ఇప్పటి వరకు రిలీజ్ చేసిన గ్లింప్స్, టీజర్ ఆడియెన్స్ను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. ఫీల్ గుడ్ వింటేజ్ విలేజ్ లవ్ స్టోరీగా తెరకెక్కించిన 'శశివదనే' చిత్రానికి సంబంధించిన రిలీజ్ డేట్ను మేకర్లు ప్రకటించారు. 'శశివదనే' చిత్రాన్ని దసరా సీజన్లో అక్టోబర్ 10న భారీ ఎత్తున విడుదల చేయబోతోన్నట్టుగా నిర్మాతలు ప్రకటించారు. ఈ మూవీకి శ్రీ సాయి కుమార్ దారా అందించిన విజువల్స్, శరవణ వాసుదేవన్ ఇచ్చిన సంగీతం ప్రధాన ఆకర్షణ కానున్నాయి. ఓ అందమైన ప్రేమ కథా చిత్రానికి విజువల్స్, మ్యూజిక్ ఎంత ప్రాముఖ్యం అన్నది ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. 'శశివదనే' మూవీని మేకర్స్ ఓ దృశ్యకావ్యంగా మలిచారు. ఈ సినిమాకు అనుదీప్ దేవ్ అందించిన నేపథ్య సంగీతం

# 'రావు బహదూర్ ' నాట్ ఈవెన్ ఎ టీజర్



సూపర్ స్టార్ మహేష్ బాబు, నమ్రతా శిరోద్కర్ జిఎంబి ఎంటర్టైన్మెంట్ ఫిల్మ్ మేకర్ వెంకటేష్ మహా కొత్త చిత్రం రావుబహదూర్ను గర్వంగా ప్రజెంట్ చేస్తోం ది. ఇందులో వెర్సటైల్ హీరో సత్య దేవ్ ప్రధాన పాత్రలో నటించారు. కేరా ఫ్ కంచరపాలెం, ఉమా మహేశ్వర ఉగ్ర రూపస్య చిత్రాలతో విమర్శకుల ప్రశంసలు పొందిన వెంకటేష్ మహా ఇప్పుడు తెలుగు సినిమా బౌండరీలు దాటే ఒక ఎక్సయిటింగ్ సైకాలజిక్ డ్రామాలోకి అడుగుపెడుతున్నారు. పరిశ్రమలోని అత్యంత విజయవంతమైన రెండు బ్యానర్లు ఎంఎస్ మూవీస్, శ్రీచక్రాస్ ఎంటర్టైన్మెంట్స్తో కలిసి నిర్మిస్తున్న రావుబహదూర్ ఇప్పటికే సంచలనాలు సృష్టిస్తోంది. టైటిల్ ఫస్ట్–లుక్ పోస్టర్ ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. ఈరోజు దర్శక ధీరుడు ఎస్.ఎస్. రాజమౌళి 'నాట్ ఈవెన్ ఎ టీజర్' లాంచ్ చేశారు. జమీందారీ నేపథ్యంలో ఈ కథ సాగుతుంది. ఓ పాత కోటలో ఒంటరిగా జీవిస్తున్న హీరోని పరిచయం చేస్తారు.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044